RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత్ శక్తి®

తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN
Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal



సంపుటి: 19 సంచిక:216 హైదరాబాద్, శనివారం, 1 మార్చి 2025 పేజీలు: 12 వెల: 1.00

## భారతీయ ఐక్యతకు మహాకుంభ్ నిదర్శనం: ప్రధానమంత్రి మోడీ

ఢిల్లీ,భారతీయ ఐక్యతకు మహాకుంభ్ నిదర్శనం మోడీ

కుంభమేళా ముగిసిన అనంతరం ప్రధాని మోడీ దీనిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం



సవాల్‌తో కూడుకున్నదని, ఏర్పాట్లలో లోపాలుంటే క్షమించాలని కోరారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. గత 45 రోజులుగా ప్రతి రోజు దేశంలోని నలుమూలల నుంచి లక్షలాది మంది త్రివేణి సంగమం వద్దకు తరలిరావడం చూస్తున్నాను సంగంలో స్నానం చేయాలనే భావోద్వేగాలు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి.

## హైదరాబాద్-బెంగళూరు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్ గా ప్రకటించాలి.సీఎం రేవంత్



హైదరాబాద్

హైదరాబాద్ గచ్చిబౌలీలో విజ్ఞాన్ వైభవ్ -2025 కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఈ దేశ రక్షణ బాధ్యత యువతీ యువకులపై ఉంది. తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నగరం కొన్ని దశాబ్దాలుగా దేశ రక్షణలో అత్యంత కీలక పాత్ర పోషిస్తోంది. బీడీఎల్, డీఆర్ డీఓ, మిదాని, హెచ్ఏఎల్ వంటి దేశ రక్షణ కోసం రాకెట్లు, మిస్సైల్స్ తయారు చేస్తున్నాయి. ఇందుకు సంబంధించి హైదరాబాద్ నగరం, హైదరాబాద్ చుట్టూ పరిశ్రమలు ఉన్నాయి. దేశాన్ని రక్షించడంలో మన హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రం అత్యంత క్రియాశీలక పాత్ర పోషిస్తోంది. లక్షలాది మంది విద్యార్థిని విద్యార్థులకు దేశభక్తి , దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యతపై వారిలో స్ఫూర్తిని, అవగాహన కల్పించడానికి ఈ ప్రత్యేకమైన ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేసుకున్నామని అన్నారు.

తెలంగాణ రాష్ట్రం నుండి ప్రతి ఏటా లక్షకు పైగా ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు, ముఖ్యంగా కంప్యూటర్ సైన్స్ చదివి, అమెరికాకు వెళుతున్నారు. వారిలో దేశభక్తితో, దేశ రక్షణ ప్రాధాన్యతనలు వివరించడానికి ఈ వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిస్తున్నాం. తెలంగాణ నుంచి కేవలం ఐటీ ప్రొఫెషనల్స్ మాత్రమే అమెరికాకు వెళ్లకుండా, దేశ రక్షణ రంగానికి అవసరమైన సమర్థవంతమైన ఇంజినీర్లు అందించేందుకు ప్రయత్నిస్తున్నాం. దేశ రక్షణ కోసం అవసరమైన ఇంజినీర్లను తయారుచేయడం మరింత ముఖ్యం. స్వాతంత్ర్యానికి ముందు కూడా, తర్వాత కూడా హైదరాబాద్లో బీడీఎల్, హెచ్ఎఎల్, మిదాని, డీఆర్డీఓ వంటి అనేక సంస్థలు దేశ రక్షణ కోసం ఉత్పత్తి రంగంలో విశేషంగా పని చేస్తున్నాయి. దేశ రక్షణ రంగానికి హైదరాబాద్, బెంగళూరు ముఖ్య కేంద్రాలుగా ఉన్నాయని అన్నారు.

గతంలో మీతో చర్చించినట్టుగా హైదరాబాద్-బెంగళూరు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్ గా ప్రకటించాలి. తద్వారా భారీగా పెట్టుబడులు వస్తాయి. రాకెట్ తయారీ సహా ఆకాశ మార్గం (స్కై రూట్) వంటి స్టార్టప్లు అభివృద్ధి చెందుతాయి. అందుకోసం మీ సహకారం, మద్దతు అవసరం. రక్షణ రంగంలో భారతదేశాన్ని నంబర్ వన్ స్థాయికి తీసుకెళ్లేందుకు మేము ప్రయత్నిస్తామని అన్నారు.

## కిషన్ రెడ్డి వ్యాఖ్యలు హాస్యాస్పదం

### ఎమ్మెల్సీ, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలు బాధ్యతా రాహిత్యమని టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధిలో ఒక తెలంగాణ బిడ్డగా తన వంతు కృషి చేయాలని కేంద్ర మంత్రి కిషన్రెడ్డిని కోరితే ఆయన బాధ్యతా రాహిత్యంగా తప్పించుకునేలా మాట్లాడుతున్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డా..? నేనా..? అంటూ వ్యాఖ్యానించారు. మతచిచ్చు పెట్టే బీజేపీ తెలంగాణలో ఎప్పటికీ అధికారంలోకి రాదు. పరమత సహనంతో మెలిగే తెలంగాణలో బీజేపీ ముఖ్యమంత్రి అనే మాటను ప్రజలు కలలో కూడా ఊహించలేరు. అవన్నీ పగటి కలలేనని అన్నారు. కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ తెలంగాణ బిడ్డలుగా రాష్ట్రానికి న్యాయంగా దక్కాల్సిన నిధులు, ప్రాజెక్టులు వచ్చేలా కృషి చేయాలని కోరితే పెడర్థాలు తీస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం వద్ద నిధులు లేవని... మమ్మల్ని అడిగి హామీలిచ్చారా..? అంటూ కిషన్ రెడ్డి వ్యాఖ్యానించడం హాస్యాస్పదం.రాజకీయాల్లో ఒక పార్టీ మరో పార్టీతో చర్చించి హామీలిస్తాయా..? తెలంగాణ



ప్రభుత్వం కేంద్రాన్ని భిక్ష అడగగడం లేదు. రాష్ట్రానికి న్యాయంగా దక్కాల్సిన నిధులు, ప్రాజెక్టులు పొందడం మా హక్కు అని అడిగితే చులకనగా మాట్లాడుతారా..? ×రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణలోని ఒక ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాల్సిన కేంద్రం రాష్ట్రంపై వివక్ష చూపిస్తుంటే, మౌనం వహించిన కిషన్రెడ్డి బాధ్యతా రాహిత్యంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడం దురదృష్టకరమని అన్నారు.

## ఢిల్లీలో ఏరియాలకు పేర్లు మార్పు: బీజేపీ సూచించిన కొత్త పేర్లు ఇవే

ఢిల్లీ,ఇటీవల జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. 27ఏళ్ల తర్వాత హస్తినలో కమలం పార్టీ అధికారంలోకి రావడం విశేషం.బీజేపీ ప్రభుత్వం వచ్చిందో లేదో అప్పుడే మార్పులు మొదలయ్యాయి. తాజాగా ఢిల్లీలో ఏరియాల పేర్లు మార్చాలనే డిమాండ్ ను తెరపైకి తెచ్చారు అధికార పార్టీ ఎమ్మెల్యేలు. ఢిల్లీలోని నజఫ్ ఘర్ ను నహర్ ఘర్ గా, మహమ్మద్ పూర్ ను మాధవపురంగా, ముస్తఫాబాద్ ను శివ్ విహార్ గా పేర్లు మార్చాలని బీజేపీ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు.

దేశంలోని పలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పలు నగరాల పేర్లు మార్చిన సంగతి తెలిసిందే. యూపీలో అలహాబాద్ ఇప్పుడు ప్రయాగ్ రాజ్ అయ్యింది. ఈ క్రమంలో ఇతర రాష్ట్రాల్లో ఇదే తరహా డిమాండ్లు వినిపిస్తున్నాయి. ప్రధానంగా మొఘల్ పాలకులతో సంబంధం ఉన్న పేర్లను మార్చాలనే డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి.

## బీజేపీకి త్వరలో కొత్త అధ్యక్షుడు: నడ్డా వారసుడెవరో

ఢిల్లీ,ప్రస్తుతం కేంద్రమంత్రిగా ఉన్న జేపీ నడ్డాఆయన స్థానంలో కొత్త అధ్యక్షుడి నియామకానికి ఏర్పాట్లుమార్చి 15న నూతన అధ్యక్షుడి పేరు ప్రకటించే అవకాశం.బీజేపీకి త్వరలో కొత్త అధ్యక్షుడు రాబోతున్నారు. 2019 ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2020లో జేపీ నడ్డా పార్టీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా గతేడాది ఆయన పదవీ కాలాన్ని పొడిగించారు. ఆయన నాయకత్వంలో పార్టీ మరోమారు కేంద్రంలో అధికారం చేపట్టింది. దీంతో నడ్డాను మంత్రివర్గంలోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఆయన స్థానంలో కొత్త అధ్యక్షుడి ని నియమించాలని పార్టీ యోచిస్తోంది.

ఈ క్రమంలో తెరపైకి పలువురి పేర్లు వచ్చాయి. మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి వసుంధర రాజే, పార్టీ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్, మహారాష్ట్రకు చెందిన సీనియర్ నేత వినోద్ తావడే పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. మార్చి 15న పార్టీ నూతన అధ్యక్షుడి పేరును ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది.

## లోకల్ కే 85 శాతం


### క్లారిటీ ఇచ్చిన తెలంగాణ సర్కార్

హైదరాబాద్, ఫిబ్రవరి 28

ఇంజినీరింగ్ సహా ఉన్నత విద్యా కోర్సుల్లో ప్రవేశాలపై తెలంగాణ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. స్థానికతపై క్లారిటీ ఇచ్చింది. రాష్ట్రం ఏర్పడి పదేళ్లు పూర్తి అయిన నేపథ్యంలో స్థానికత కోటాను సవరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా ఉత్తర్వులు ఇచ్చారు.ఇంజినీరింగ్ కోర్సులతో పాటు వృత్తివిద్య కోర్సుల్లో 85 శాతం సీట్లను తెలంగాణ స్థానిక విద్యార్థులకు కేటాయించనుంది. వీరినే రిజర్వ్ కోటాగా పేర్కొంది. మరో 15 శాతం అన్ రిజర్వ్ కోటాగా పరిగణించనున్నట్లు తాజా ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.అన్ రిజర్వ్ కోటా విషయంలోనూ ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. తెలంగాణలో కనీసం 10 ఏళ్లు నివసించినా? రాష్ట్రంలో పని చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు, లేదా ఉద్యోగుల భాగస్వాములు పోటీ పడేందుకు అవకాశం కల్పించింది. ఈ కోటాలో తెలంగాణ స్థానికులతో పాటు ఇతర రాష్ట్రాల్లో చదివిన వారు కూడా అర్హులని వివరించింది.తాజా నిర్ణయంతో ఇంజినీరింగ్ సహా ఉన్నత విద్యా కోర్సుల సీట్ల కేటాయింపులో ఏపి విద్యార్థులు పోటీ పడే అవకాశం తొలగించినట్లు అవుతుంది. ఫలితంగా సీట్లన్నీ స్థానిక తెలంగాణ విద్యార్థులకే దక్కే అవకాశం ఉంటుంది.స్థానికత విషయంలో చాలా రోజులుగా సందిగ్ధత నెలకొంది. ఇదే విషయంపై తెలంగాణ ప్రభుత్వం నిపుణుల కమిటీని కూడా ఏర్పాటు చేసింది. ఈ నివేదిక ఆధారంగానే?. ప్రభుత్వం తాజా నిర్ణయం తీసుకున్నట్లు తెలిసిందినాన్ కోటా సీట్ల భర్తీపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడంతో ఈఏపీసెట్ దరఖాస్తుల స్వీకరణ వాయిదా పడిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 25 నుంచి దరఖాస్తుల స్వీకరణ మొదలు కావాల్సి ఉండగా అది మార్చి 1కు వాయిదా పడింది. తెలంగాణలో దాదాపు 12వేలకు పైగా సీట్లను గత పదేళ్లుగా నాన్‌లోకల్ కోటాలో భర్తీ చేస్తున్నారు. వీటిలో ఎక్కువగా ఆంధ్రా విద్యార్థులతో భర్తీ చేస్తున్నారు. ఈ కోటా రద్దు చేయాలని ప్రభుత్వం భావించింది. ఈ క్రమంలోనే? తాజాగా సవరణ ఉత్తర్వులను జారీ చేసింది.ప్రభుత్వం విడుదల చేసిన తాజా ఉత్తర్వులతో ఈఏపీసెట్ దరఖాస్తుల ప్రక్రియకు లైన్ క్లియర్ అయింది. దరఖాస్తుల స్వీకరణపై అధికారులు మరో ప్రకటన చేసే అవకాశం ఉంది. మార్చి 1వ తేదీ నుంచే మొదలయ్యే ఛాన్స్ ఉంది. ఇక ఈసారి నాన్ లోకల్ కోటా లేకపోవడంతో ఏపీ విద్యార్థులు.. తెలంగాణలోని కాలేజీల్లో ఎంత మేరకు చేరతారనే సందేహాలు కూడా ఉన్నాయి.

## కుంభమేళలో 65 కోట్ల మంది... ఎలా లెక్కించారంటే..

లక్నో, ఫిబ్రవరి 28, ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ మహా కుంభ్‌నగర్‌లో నిర్వహించిన మహా కుంభమేళా ఉత్సవాలు బుధవారంతో ముగిశాయి. 144 ఏళ్లకు ఒకసారి వచ్చే ఈ మహా కుంభమేళాను యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం.. చిన్న చిన్న ఆటంకాలు మినహా ఘనంగా పూర్తి చేసింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక సమ్మేళనంగా రికార్డు సృష్టించిన ఈ ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాకు 65 కోట్లకుపైగా మంది భక్తులు వచ్చినట్లు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ సంఖ్య.. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన భారత్, చైనాల తర్వాత ఉంటుందని



విశ్లేషకులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే అసలు ఈ 65 కోట్లకుపైగా మంది భక్తులు.. ప్రయాగ్‌రాజ్ వచ్చారని.. ఉత్తర్‌ప్రదేశ్‌లోని యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం ఎలా లెక్కించింది అనేది ఇప్పుడు తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది.మహా కుంభమేళా నిర్వహణలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను యూపీ ప్రభుత్వం విస్తృతంగా ఉపయోగించింది. 4 వేల ఎకరాల వైశాల్యంలో 2750 సీసీ కెమెరాలను 24 గంటలు పనిచేశాయి. వాటిలో 250 ఏఐ ఆధారిత కెమెరాలు ఉన్నాయి. ఇవన్నీ సమాచారాన్ని కమాండ్ సెంటర్ కు నిరంతరం అందించాయి. ఎంతమంది వస్తున్నారు,పార్కింగ్ స్థలంలో వాహనాలు సంఖ్య, కూడళ్లలో రద్దీ పరిస్థితి ఎప్పటికప్పుడు తెలుసుకునే విధంగా ఏర్పాట్లు చేశారు.అయితే మహా కుంభమేళాకు భక్తులు వచ్చే ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల వద్ద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-ఏఐతో కూడిన సీసీటీవీలతో నిఘా ఏర్పాటు చేశారు. వీటి వల్ల రోజువారీగా మహా కుంభమేళాకు ఎంత మంది భక్తులు వచ్చారు అనేది లెక్కించారు. కుంభమేళాకు వచ్చే భక్తుల సంఖ్యను కచ్చితంగా లెక్కించడానికి ఏఐని ఉపయోగించినట్లు డివిజనల్ కమిషనర్ విజయ్ విశ్వాస్ వెల్లడించారు. అయితే ఈ ఏడాది జనవరి 13వ తేదీన ప్రారంభం అయిన మహా కుంభమేళా 45 రోజుల పాటు సాగి.. బుధవారం(ఫిబ్రవరి 26) మహా శివరాత్రి సందర్భంగా ముగిసింది. కానీ రద్దీగా గుంపులు గుంపులుగా ఉండే జనాన్ని లెక్కించేందుకు ఈ ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్‌ను ఉపయోగించడం ఏడాది ముందు నుంచే ప్రారంభించినట్లు తెలిపారు. అయితే ఈ ఏఐ ద్వారా , జన సాంద్రతను అంచనా వేయడానికి 2024 మాఘ మేళా నుంచే వీడియో ఫుటేజ్‌పై ట్రైనింగ్ చేసినట్లు పేర్కొన్నారు.ఇక మొట్టమొదటిసారి అండర్ వాటర్ డ్రోన్లను అధికారులు.. ఈ మహా కుంభమేళాలో ఉపయోగించారు. గంగా, యమునా, సరస్వతి నదులు కలిసే త్రివేణి సంగమంలో పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేసేందుకు ఈ అండర్ వాటర్ డ్రోన్లు ఎంతో ఉపయోగపడ్డాయి. ఈ ఏఐ కెమెరాలను మహా కుంభమేళా జరిగే మహా కుంభ్ నగర్ మొత్తం ఏర్పాటు చేశారు. ఎప్పటికప్పుడు రియల్ టైమ్ డేట్ ట్రాన్స్‌ఫర్ కోసం ఆ కెమెరాలన్నింటిని ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్ ద్వారా సెంట్రల్ సర్వర్లకు లింక్ చేశారు.ఈ క్రమంలోనే ఆ వీడియో ఫుటేజీని ప్రాసెస్ చేయడానికి రెండు ఏఐ మోడల్స్ కలిసి పనిచేశాయి. అందులో ఒకటి మొత్తంగా జనసాంద్రత ఎంత ఉందో అంచనా వేయడానికి.. మరో ఏఐ మోడల్.. గుంపులోని ప్రతీ ఒక్కరి కదలికలను ట్రాక్ చేయడానికి ఉపయోగించారు. ప్రత్యేకంగా రూపొందించిన అల్గారిథమ్ ద్వారా కెమెరాల్లో రికార్డ్ అయిన రా డేటాను ఫేషియల్ రికగ్నిషన్ కెమెరాల ద్వారా సేకరించిన డేటాతో పోల్చి ప్రాసెస్ చేశారు. ఆ తర్వాత తుది సమాచారాన్ని ప్రయాగ్‌రాజ్‌లో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన డ్యాష్ బోర్డ్‌పై డిస్ ప్లే చేశారు.అయితే ఈ ఏఐ వ్యవస్థ రెండింటిపై ఆధారపడి భక్తులను లెక్కించింది. ప్రత్యేకమైన జోన్లను స్కాన్ చేసి.. ఒక్కో ఫ్రేమ్‌లో ఉన్న వ్యక్తుల సంఖ్యను విశ్లేషించి.. రియల్ టైమ్ క్రౌడ్ పరిమాణాన్ని అంచనా వేయడానికి వివిధ రకాల కెమెరాల నుంచి ఇన్‌పుట్‌లను తీసుకుని క్రౌడ్ డెన్సిటీ మ్యాప్‌లను సృష్టించింది. ఇక మరొకటి ఏంటంటే ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల వద్ద కెమెరాలను ఉపయోగించి ప్రతి వ్యక్తి గుర్తించడం. ఈ గణాంకాలను పోలీసులు, అధికారులు, నిపుణులు ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ.. తొక్కిసలాటలు, బారికేడ్లను దాటుకుని పోవడం, రద్దీని నియంత్రించడం, భద్రతా ఉల్లంఘనలను గుర్తించడం చేశారు.

=====================చీచీ

## సేఫ్ ఇన్వెస్ట్ మెంట్ గా బంగారం

చూస్తుండగానే బంగారం ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. రేపో మాపో గోల్డ్ రేట్లు రూ. లక్ష దాటినా ఆశ్చర్యపోనక్కర్లేదు. దీంతో బంగారంపై ఇన్వెస్ట్ చేసేందుకు చాలా మంది ఎదరుచూస్తున్నారు. బంగారానికి భారతీయులకూ విడదీయరాని బంధం ఉంది. బంగారం ఇప్పటికీ, ఎప్పటికీ దర్పానికి ప్రతీక. బలమైన ఫైనాన్షియల్ బ్యాకప్‌గానూ చెప్పుకోవచ్చు. వ్యక్తులకే కాదు, దేశాలకు, వివిధ ఆర్థిక సంస్థలకు కూడా బంగారం ఓ రిజర్వ్ మెకానిజం. అందుకే పుత్తడిని దాచుకోవడం ప్రపంచవ్యాప్తంగా ఓ కల్చర్‌గా ఉంది. ఇంతకీ బంగారం పెట్టుబడుల్లో ఎన్ని ఆప్షన్స్ ఉన్నాయి? చీప్ అండ్ బెస్ట్ ఆప్షన్ ఏది? ఖరీదైన ఎంపికల వెంట ఎందుకు పడుతున్నాం? చరిత్రలో బంగారం ఇచ్చిన రాబడులు ఎలా ఉన్నాయిఒకప్పటిలాగా కాకుండా బంగారంలోనూ డిజిటల్ గోల్డ్, బాండ్స్ ఇలా రకరకాల పెట్టుబడి మార్గాలు పుట్టుకొచ్చాయి. మరి బంగారంపై పెట్టుబడి పెట్టొచ్చా అందులో ఉన్న రిస్క్ ఏంటి అనే విషయాలు తెలుసుకోండి. ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాల్లో బంగారాన్ని విలువైన ఆస్తిగా భావిస్తుంటారు. కేంద్ర బ్యాంకులు, సంస్థాగత పెట్టుబడిదారుల దగ్గరి నుంచి సాధారణ వ్యక్తులు కూడా బంగారాన్ని కోరుకుంటారు. దశాబ్దాలుగా భారతదేశం అతిపెద్ద వినియోగదారులలో ఒకటిగా బంగారమే ఉంది. ఈ పసుపు లోహం దేశ సంస్కృతిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. పండుగలు, శుభ సందర్భాలలోనే కాదు పెట్టుబడుల పరంగానూ బంగారమే మొదటి ఆప్షన్ గా ఎంచుకుంటారు. రానున్నది పండుగలు, పెళ్లిళ్ల సీజన్ కావడంతో గోల్డ్ అమ్మకాలు పెరుగుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే 10 గ్రాముల బంగారం ధరలు ఆల్ టైమ్ గరిష్ట స్థాయి రూ. 80,000 కి చేరుకున్న సంగతి తెలిసిందే. అయితే బంగారంలో పెట్టుబడి పెట్టేందుకు మార్కెట్లో అందుబాటులో ఉన్న ఆప్షన్లు ఇవేభారత ప్రభుత్వం తరపున రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) జారీ చేసిన ప్రభుత్వ భద్రత. ఇది గ్రాముల బంగారంలో సూచించబడుతుంది మరియు భారతదేశంలోని బంగారం ధరతో ముడిపడి ఉంటుంది. ఇది వడ్డీ-బేరింగ్ బాండ్‌లు, సంవత్సరంలో రెండు వాయిదాలలో చెల్లించే 2.5% పీఏ వడ్డీని కలిగి ఉంటుంది. అయితే, అవి స్థిర పరిపక్వత కాలంతో వస్తాయి. ఈ సమయంలో బంగారం ధరలు హెచ్చుతగ్గులకు లోనవుతాయి. బంగారంలో పెట్టుబడి పెట్టే ఒక రకమైన ఫండ్. ఈ నిధులు సాధారణ స్టాక్‌ల లాగానే పని చేస్తాయి. స్టాక్ మార్కెట్‌లో వీటి ద్వారా ట్రేడింగ్ జరుగుతుంది. బంగారాన్ని కొనుగోలు చేయడానికి బదులుగా, మీరు బంగారాన్ని ఇంటర్నల్ గా పెట్టుబడి పెట్టాలనుకుంటే ఇవి ఎంచుకోవచ్చు. ఇవి కూడా మార్కెట్ హెచ్చుతగ్గులకు లోబడి ఉంటాయిబంగారంలో పెట్టుబడి పెట్టే మ్యూచువల్ ఫండ్స్ ఇవి. ఇవి గోల్డ్ ఎక్స్‌చేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (ఈటిఎఫ్‌లు) లేదా గోల్డ్ ఫండ్ ఆఫ్ ఫండ్స్ (గోల్డ్ ఎఫ్ఓఎఫ్‌లు) రూపంలో ఉంటాయి. భౌతిక బంగారాన్ని నిల్వ చేయడంలో ఇబ్బంది లేకుండా, ఎలక్ట్రానిక్‌గా పెట్టుబడి పెట్టవచ్చు. బంగారం ధరలపై ఇవి ఆధారపడి ఉంటాయి. ప్రత్యక్ష బంగారం ధర కారణంగా, గోల్డ్ ఈటిఎఫ్ హోల్డింగ్‌లపై పూర్తి పారదర్శకత ఉంటుంది. భౌతిక బంగారాన్ని కలిగి ఉండటం కంటే సురక్షితమైనది. ఆభరణాల వ్యాపారులు అందించే బంగారు పొదుపు పథకాలు తరచుగా సులభంగా, సౌకర్యవంతంగా అనిపిస్తుంటాయి. ఆభరణాల కొనుగోళ్లపై ఆకర్షణీయమైన తగ్గింపులు పొందొచ్చు. మార్కెట్ ధరతో సంబంధం లేకుండా మీరు కొన్న సమయంలో ఉన్న ధరకే బంగారాన్ని పొందొచ్చుఅయితే, అవి ఇతర ఎంపికలతో పోలిస్తే అధిక ఛార్జీలతో వస్తాయి మరియు తక్కువ సౌలభ్యాన్ని అందిస్తాయి. మీరు ఉత్తమమైన బంగారం పెట్టుబడి మార్గాల కోసం చూస్తుంటే ముందుగా వాటి రిస్క్ ను అంచనా వేయడం చాలా ముఖ్యం. ముందుగా ఈ కింది అంశాలను పరిగణలోకి తీసుకోండి.. మీరు ఒక పండుగ సందర్భంగా ఆభరణాలను కొనుగోలు చేస్తుంటే, అది పెట్టుబడి కంటే వినియోగ వస్తువు అని గుర్తుంచుకోండి ? అయితే చివరికి అది ఒకటిగా ఉపయోగపడుతుంది. బంగారాన్ని కొని బాగుపడ్డ వాళ్లే కానీ, చెడిన వాళ్లు లేరని పెద్దలంటారు. కానీ ఎక్కువ ధరల వద్ద కొంటే, ఏ వస్తువైనా నష్టాలు చూడాల్సిందే. అందుకు బంగారం మినహాయింపేమీ కాదు. కానీ, గత కొన్నేళ్ల నుంచి బంగారం మంచి రాబడులు ఇస్తోంది. డిఫరెంట్ అసెట్ క్లాసెస్‌లో తనకి కూడా ఓ మార్క్‌ను క్రియేట్ చేసుకుంది. నిఫ్టీతో పోలిస్తే బంగారం ఇచ్చిన వార్షిక రాబడి సగటు గత ఏడాది కాలంలో 30.7 శాతం, మూడేళ్ల కాలంలో 17.1 శాతం, ఐదేళ్లలో 14.3 శాతం, పదేళ్లలో 10.5 శాతంగా ఉంది. అదే సమయంలో నిఫ్టీ ఏడాదిలో 25.6 శాతం, మూడేళ్లలో 12.1 శాతం, ఐదేళ్లలో 16.3 శాతం, పదేళ్లలో 12.3 శాతం రాబడులు ఇచ్చింది. ఈ లెక్కన ఈక్విటీ మార్కెట్స్‌తో సరిసమానంగా... ఇంకా చెప్పాలంటే కొద్దిగా ఎక్కువ రాబడులు ఇచ్చింది బంగారం. మార్కెట్లలో తీవ్ర ఆటుపోట్లు, నష్టాలు, ట్రేడింగ్ రిస్కులు, ఒత్తిడులను భరిస్తూ వచ్చిన రాబడుల కంటే సింపుల్‌గా 'ఇన్వెస్ట్ అండ్ ఫర్గెట్' పద్ధతిలోనే బంగారం మంచి రాబడులు ఇస్తోందని రుజువవుతోంది. చాలామందికి ఇన్వెస్ట్‌మెంట్ ఆప్షన్స్, వాళ్లు అన్వేషించిన ఆప్షన్స్ తక్కువ ఉంటాయి. ముందుగా రియల్ ఎస్టేట్, బంగారం... తర్వాత ఫిక్స్‌డ్ డిపాజిట్స్ మాత్రమే మనకు తెలుసు. అయితే, ఈ మధ్యే మెల్లిగా ఈక్విటీస్, డెరివేటివ్స్, మ్యూచువల్ ఫండ్స్ వైపు జనం అడుగులు వేస్తున్నారు. ఇప్పటికీ స్టాక్స్, ఫండ్స్‌లో రిటైల్ ఇన్వెస్టర్ల భాగస్వామ్యం కేవలం 18.4 శాతం మాత్రమే. దేశంలో డీమ్యాట్ ఖాతాల సంఖ్య ఈ మధ్యకాలంలో భారీగా పెరిగింది. తాజా గణాంకాల ప్రకారం ఈ సంఖ్య 17 కోట్లు దాటింది. పెట్టుబడిగా బంగారం గురించి ఆలోచించే వాళ్లకు మార్కెట్లో గోల్డ్ ఈటీఎఫ్స్, గోల్డ్ ఫండ్స్, గోల్డ్ ఫండ్ ఆఫ్ ఫండ్స్, సావరిన్ గోల్డ్ బాండ్స్, డిజిటల్ గోల్డ్ లాంటి వివిధ ఎంపికలు ఉన్నాయి. పేర్లు వేరైనా వీటి లక్ష్యం దాదాపు ఒకటే.. మంచి రాబడులు ఇవ్వడం. ఈటీఎఫ్స్: ఇవి ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్. బంగారాన్ని నేరుగా కొనుగోలు చేస్తాయి. ఇవి స్టాక్ మార్కెట్లో యూనిట్స్ రూపంలో ట్రేడ్ అవుతాయి. హెచ్‌డీఎఫ్‌సీ గోల్డ్ ఈటీఎఫ్, యాక్సిస్ గోల్డ్ ఈటీఎఫ్, ఐసీఐసీఐ ప్రూ గోల్డ్ ఈటీఎఫ్ వంటివి మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. వీటిపై సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (సెబీ) పర్యవేక్షణ ఉంటుంది. ఫిజికల్ గోల్డ్‌కు ఉత్తమ ప్రత్యామ్నాయం ఇది. గోల్డ్ ఫండ్స్: గోల్డ్ ఈటీఎఫ్స్ సహా గోల్డ్ మైనింగ్, ట్రేడింగ్ వంటి వాటిలో ఈ ఫండ్స్ పెట్టుబడులు పెడతాయి. ఎస్బీఐ గోల్డ్ ఫండ్ వంటివి అందుబాటులో ఉన్నాయి.

# సముద్రం ఎందుకు రంగు మారుతోంది...

విశాఖపట్టణం, ఫిబ్రవరి 28, ( సాధారణంగా సముద్రం నీలి రంగులో ఉంటుంది. తీరంలో ఇసుక కారణంగా కొన్నిసార్లు నలుపు రంగులో కనిపిస్తుంది. కానీ.. ఈ మధ్య ఎరుపు, ఆకుపచ్చ రంగుల్లో సముద్ర తీరం కనిపించింది. దీనికి అనేక కారణాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఇటీవల ఏపీ తీరంలో సముద్రం రంగులు మారుస్తోంది. దీన్ని చూసిన ప్రజలు ఆనందం, ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. కొందరు మాత్రం అసలు సముద్రం రంగు ఎందుకు మారుతోందని చర్చించుకుటున్నారు. గతేడాది మధ్యలో.. విశాఖ జిల్లా భీమిలి సమీపంలో సముద్రం ఎరుపు రంగులో కనిపించింది. ఆ తర్వాత ఇటీవల పెదజాలరిపేటలో పసుపు రంగులో కనిపించింది. తాజాగా విశాఖ ఆర్కే బీచ్ సమీపంలో ఆకుపచ్చగా కనిపించింది. తరుచూ సముద్రం రంగులు మార్చడం దేనికి సంకేతం అని ప్రజలు చర్చించుకున్నారు. నీలి రంగులో కనిపించే సముద్రం ఇలా రంగులు మారుతోంది ఎందుకు? సముద్రానికి రంగు మార్చే గుణం ఉందా? అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ఇలా సముద్రం రంగులు మారడానికి అనేక కారణాలు ఉన్నాయని సముద్ర శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దీనికి సంబంధించిన ముఖ్యమైన 6 అంశాలు ఇలా ఉన్నాయిబంగాళాఖాతంలో తరచుగా తుఫానులు, వాయుగుండాలు ఏర్పడుతుంటాయి. వీటి ప్రభావం వల్ల సముద్రపు నీటిలో బురద, మట్టి కలవడం వల్ల రంగు మారవచ్చు. తుఫానుల సమయంలో అలల ఉధృతి పెరిగి తీర ప్రాంతంలోని మట్టి, ఇసుక నీటిలో కలిసిపోతాయిగోదావరి, కృష్ణా వంటి పెద్ద నదులు బంగాళాఖాతంలో కలుస్తాయి. ఈ నదుల ద్వారా వచ్చే ఒండ్రు మట్టి సముద్రపు నీటి రంగును మారుస్తుంది. వర్షాకాలంలో నదులలో నీటి ప్రవాహం పెరిగినప్పుడు ఈ ప్రభావం ఎక్కువగా ఉంటుందిపారిశ్రామిక వ్యర్థాలు, మురుగునీరు సముద్రంలో కలవడం వల్ల నీటి రంగు మారవచ్చు. ఈ కాలుష్యం వల్ల నీటిలో ఆల్గే వంటి సూక్ష్మజీవులు పెరిగి రంగు మార్పునకు కారణమవుతాయి. మానవ కార్యకలాపాల వల్ల సముద్రంలోకి రసాయనాలు, కాలుష్య కారకాలు చేరడం వలన కూడా సముద్రం రంగు మారుతుందిఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతంలో ఇసుక, ఇల్మెనైట్, మోనాజైట్ వంటి ఖనిజ నిక్షేపాలు పుష్కలంగా ఉన్నాయి. వీటి ప్రభావం వల్ల కూడా నీటి రంగులో మార్పులు సంభవించవచ్చుసముద్రంలో ఫైటోప్లాంక్టన్ అనే చిన్న మొక్కలు ఉంటాయి. ఇవి సూర్యరశ్మి ద్వారా కిరణజన్య సంయోగక్రియను నిర్వహిస్తాయి. కొన్నిసార్లు, పోషకాలు సమృద్ధిగా



ఉన్నప్పుడు.. ఈ ఫైటోప్లాంక్టన్ వేగంగా వృద్ధి చెందుతాయి. దీనిని "ప్లాంక్టన్ వికసించడం" అంటారు. ఈ వికసించడం వల్ల నీరు ఆకుపచ్చగా లేదా ఇతర రంగులలోకి మారుతుంది. సూర్యకాంతి సముద్రంలోకి ప్రవేశించినప్పుడు.. అది నీటి అణువుల ద్వారా వ్యాప్తి చెందుతుంది. నీలం రంగు కాంతి ఇతర రంగుల కంటే ఎక్కువగా వ్యాప్తి చెందుతుంది. అందుకే సాధారణంగా సముద్రం నీలంగా కనిపిస్తుంది. అయితే.. నీటిలో ఎక్కువ అవక్షేపం లేదా ప్లాంక్టన్ ఉన్నప్పుడు, ఇతర రంగులు కూడా వ్యాప్తి చెందుతాయి. దీని వలన నీరు ఆకుపచ్చగా కనిపిస్తుంది.

# రైతులకు యూనిక్ ఐడీతోనే సేవలు

రాజమండ్రి, ఫిబ్రవరి 28, (న్యూస్ పల్స్)

ప్రభుత్వ డిజిటల్ మిషన్‌లో భాగంగా రైతులకు ఇప్పుడు కేంద్రప్రభుత్వం యూనిక్ ఐడీ రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించింది.. భూమి ఉన్న ప్రతీ ఒక్క రైతుకు పదకొండకెల నెంబరు, రిజిస్ట్రర్ ఐడీద్వారా పీఎం కిసాన్ పథకాన్ని అమలు చేయబోతుంది.. అంతేకాకుండా ఇకపై ఈ ఐడీ ఆధారంగానే రైతుకు సంబందించిన అన్ని కార్యకలాపాలు నిర్వహించబోతున్నట్లు వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. ఇందులో భాగంగా గత 20 రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఈప్రక్రియ వేగవంతంగా పూర్తిచేస్తోంది.. ఇప్పటికే 50 శాతం రిజిస్ట్రేషన్లు పూర్తికాగా మరింత వేగవంతం చేస్తోంది.. ఇకపై ఈ యూనిక్ ఐడీ జనరేట్ అయితేనే పథకాలు వర్తిస్తాయి..వెబ్‌ల్యాండ్ డేటాను అగ్రి స్టాగ్ అనే వెబ్ సైట్‌కు ఫార్మర్ రిజిస్ట్రీ అనుసంధానించారు.. ఆధార్ నెంబర్ ఎంటర్ చేసిన వెంటనే ఆధార్‌తో లింక్ అప్ అయిన భూమి తాలూకా డీటైల్స్ వస్తాయి.. ఈభూమికి సంబందించి ఏయే సర్వే నెంబర్లు ఉన్నాయో సంబందిత రైతుకు ఓటీపీ జనరేట్ అవుతుంది.. ఆ ఓటీపీ ఎంటర్ చేసిన వెంటనే పదకొండంకెట సంఖ్య క్రియేట్ అవుతుంది. ఆ నెంబరే యూనిక్ ఐడీ.. ఈ ఐడీ ద్వారానే ఇకపై రైతు సంబందింత పథకాలన్నీ వర్తింపచేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సన్నాహాలుచేస్తోంది.. అయితే ఇందులో ఇప్పటికే తమ భూములు వెబ్‌ల్యాండ్ డేటాలో తమ పేరున ఉంటే ఎటువంటి ఇబ్బందులు ఉండవుకానీ కొత్తగా కొనుగోలుచేసుకునే వారికి మాత్రమే ఇబ్బందులు ఉండవచ్చు.. ప్రస్తుతం మనం ఏప్రభుత్వ పథకాన్ని పొందుకోవాలన్నా, లేదా




ఎటువంటి లావాదేవీలు చేయాలన్నా ఆధార్ సంఖ్య అత్యంత అవసరం.. అలాగే ఇప్పుడు రైతులు తమకు ప్రభుత్వం ద్వారా అందించే ఏ పథకం అయినా వర్తించాలంటే ఈ ఫార్మర్ రిజిస్ట్రీలో యూనిక్ ఐడీ కలిగి ఉండాలి.. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ద్వారా పీఎం కిసాన్ పథకం అమలు అవుతుండగా వ్యవసాయ భూమి ఉన్న రైతులకు ఏటా రూ.6 వేల పెట్టుబడి సాయం అందిస్తోంది.. ఒక కుటుంబానికి రూ.6 వేలు చొప్పున అందిస్తున్న ఈ పెట్టుబడి సాయం మాత్రమే కాకుండా కేంద్రం అమలు చేసే ప్రతీ రైతు సంబందిత పథకాలకు ఈయూనిక్ ఐడీ ద్వారానే మంజూరు అయ్యే పరిస్థితి ఉంటుంది. అదే విధంగా భవిష్యత్తులో అన్నదాత సుఖీభవ, పంట నష్టం, క్రాప్ ఇన్సూరెన్స్ మాత్రమే కాకుండా ధాన్యం కొనుగోళ్లు తదితర కార్యకలాపాలకు ఈ యూనిక్ ఐడీ ప్రాతిపదికన అమలు కానున్నాయి.. గ్రామస్థాయిలో ఉన్న రైతు భరోసా కేంద్రాల్లో గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా రైతులు ఈ రిజిస్ట్రీ ప్రక్రియ పూర్తిచేసుకోవచ్చు.

==============

# ఇంటర్ పరీక్షలకు అంతా సిద్ధం

విజయవాడ, ఫిబ్రవరి 28, ( ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ రెగ్యులర్ పరీక్షలకు అంతా సిద్ధం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 1 నుంచి 20వ తేదీ వరకు రెగ్యులర్ ఇంటర్మీడియట్ పరీక్షలు జరగనున్నాయి. ఇందులో మార్చి 1 నుంచి 19 వరకు ఫస్ట్ ఇయర్, మార్చి 3 నుంచి 20 వరకు సెకండ్ ఇయర్ పరీక్షలు నిర్వహించనున్నారు. మొత్తం 26 జిల్లాల్లో దాదాపు 10,58,892 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయనున్నారు. ఓపెన్ స్కూల్ సొసైటీ ఇంటర్ పరీక్షలు మార్చి 3 నుంచి 15 వరకు జరగనున్నాయి. అయితే ఈ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లను కూడా ఇప్పటికే ఇంటర్ బోర్డు జారీ చేసింది. హాల్‌టికెట్లను విద్యార్థులే నేరుగా ఆన్‌లైన్ నుంచి డౌన్‌లోడ్ చేసుకునే అవకాశాన్ని ఈ పర్యాయం రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది. మరోవైపు పరీక్షల నిర్వహణకు అధికారులు అన్ని జిల్లాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రెగ్యులర్ ఇంటర్ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1535 కేంద్రాలను ఏర్పాట్లు చేయగా.. అందులో 68 సెంటర్లను సున్నిత, 36 కేంద్రాలను అతి సున్నితమైనవిగా అధికారులు గుర్తించారు. వీటన్నింటిలో సీసీకెమెరాలను ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాలను సీసీ కెమెరాలతో అనుసంధానించి అమరావతిలోని చీఫ్ సూపరింటెండెంట్ లైవ్ స్ట్రీమింగ్‌లో పర్యవేక్షించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. పరీక్షలు జరిగే రోజుల్లో పరీక్ష కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో 144వ సెక్షన్ విధించనున్నారు. అలాగే చుట్టుపక్కల ఉండే జిరాక్స్ సెంటర్లు, ఇంటర్ నెట్ కేంద్రాలు పూర్తిగా మూసేలా అధికారులు చర్యలు చేపట్టారు. పరీక్షల నిర్వహణలో ఫిర్యాదుల స్వీకరణకు కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ



నంబరు 18004251531 ఏర్పాటు చేశారు. అన్ని జిల్లా కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌లను కూడా నెలకొల్పనున్నారు..పరీక్ష కేంద్రాల్లోకి ఎట్టిపరిస్థితుల్లోనూ మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించేది లేదని ఇంటర్ బోర్డు స్పష్టం చేసింది. విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు కూడా మొబైల్ ఫోన్లను పరీక్ష కేంద్రానికి బయటే వదిలేసి వెళ్లాల్సి ఉంటుందని పేర్కొంది. పరీక్షాకేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుకోవడానికి వీలుగా విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులు నడపనున్నారు. విద్యుత్తు అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేయనున్నారు. ప్రశ్నపత్రాలను పోలీసు అధికారుల సమక్షంలో భద్రపరిచి.. ఎలాంటి లీకేజీలకు తావులేకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు విద్యార్థులకు ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టడంతో పాటు ప్రతి కేంద్రంలో మౌలిక వసతులు సదుపాయాలను అధికారులు పూర్తి చేశారు.

## ఫార్మ్ హౌజ్ లో కూర్చుని పాలన చెయ్యడం లేదు.

దోమలపెంట ఫిబ్రవరి 28, (న్యూస్ పల్స్)

ఫార్మ్ హౌజ్ లో కూర్చుని పాలన చెయ్యడం లేదు. ప్రజధనాన్ని దుర్వినియోగం చేసే ప్రభుత్వం మాది కాదు. సహజ సిద్ధంగానే నేను పైలెట్ ను. యుద్ధ విమానాలు నడిపిన అనుభవం నాదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. జగన్ తో కుమ్మకై కృష్ణా జలాలను ఆంధ్రకు సమర్పించిన చరిత్ర బి.ఆర్.ఎస్ పాలకులది.. ఎస్.ఎల్.బి.సి ప్రాజెక్ట్ కు విద్యుత్ సరఫరా నిలిపినప్పుడు జగదీశ్ రెడ్డి ఎందుకు స్పందించ లేదు. బి.ఆర్.ఎస్ పాలనలో నీటిపారుదల రంగాన్ని భ్రష్ఠు పట్టించారు. హరీష్ రావు విమర్శలు అర్ధరహితం,

సంఘటనా స్థలి వద్దకు బి.ఆర్.ఎస్ నేతల పర్యటన ఆసాంతం రాజకీయ డ్రామా అని ఆరోపించారు. 1.81 లక్షలతో కట్టిన కాళేశ్వరం కూలిపోయినప్పుడు మీ గొంతులు ఎందుకు పెగల లేదు. 27,500 కోట్లు ఖర్చు పెట్టి పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్ట్ కింద ఒక్క ఎకరాకు నీరు అందించ లేక పోయారు. కార్మికులను సురక్షితంగా బయట పడేసేందుకు ఆధునిక పరిజ్ఞానం వినియోగిస్తున్నాం. ప్రాణాలు ఫణంగా పెట్టి పోరాడుతున్నారు. అంతర్జాతీయ నిపుణుల పర్యవేక్షణలో టన్నెల్ బోరింగ్ మిషన్లు,డి వాటరింగ్ పునరుద్ధరణ జరుగుతొంది. రెండు-మూడు నెలల్లో ఎస్.ఎల్.బి.సి పనుల పునరుద్ధరణ వుంటుందని అన్నారు.

## అంబులెన్స్ బోల్తా?రోగి, డ్రైవర్ కు గాయాలు

భీమడోలు ఫిబ్రవరి 28, (న్యూస్ పల్స్)

మితిమీరిన వేగంతో ప్రయాణిస్తున్న అంబులెన్స్ అదుపుతప్పి డివైడర్ను ఢీకొని బోల్తా పడింది. ఘటనలో అంబులెన్స్ లో ప్రయాణిస్తున్న పేషెంట్తోపాటు అంబులెన్స్ డ్రైవర్ కు గాయాలైయాయి. ఈ ప్రమాదం భీమడోలు షుగర్ ఫ్యాక్టరీ సమీపంలో శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న రోగిని తాడేపల్లిగూడెం నుండి విజయవాడ తరలిస్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది ఈ ప్రమాదంలో అంబులెన్స్ డ్రైవర్, అతని అసిస్టెంట్, రోగి బంధువు కు గాయాలయ్యాయి .. సమాచారం అందుకున్న 108 సిబ్బంది రోగిని, రోగి బంధువును విజయవాడ తరలించారు. అంబులెన్స్ డ్రైవర్, అసిస్టెంట్ను తాడేపల్లిగూడెం తరలించారు

## ఎన్సిసి ఉద్యోగిని ఆత్మహత్య

విజయవాడఆంధ్రప్రదేశ్ ఎన్సీసీ డిపార్టుమెంట్లో సూపరింటెండెంటుగా విధులు నిర్వహిస్తున్న కారుముడి విజయ లక్ష్మి(60) కృష్ణా నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. భవానీ ఐలాండ్ సమీపంలో విజయ లక్ష్మి మృతదేహాన్ని గుర్తించిన భవానీపురం పోలీసులు బంధువులకు సమాచారం ఇచ్చి ప్రాథమిక వివరాలు నమోదు చేసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు

## కొల్లాపూర్ లో జూపల్లి అనుచరుల వీరంగం

కొల్లాపూర్‌బిఆర్ఎస్ ఎంఎల్సీ కవిత కొల్లాపూర్ పర్యటన సందర్భంగా ఫ్లెక్సీలు కడుతున్న బిఆర్ఎస్ నేత కొల్లాపూర్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుజ్జల పరమేష్ పై రాత్రి దాడికి కాంగ్రెస్ నాయకులు పాల్పడ్డారు. అయన రాత్రి ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స పొంది, శుక్రవారం ఉదయం డిశ్చార్జ్ అయ్యారు. దాడి సందర్భంగా పోలీసులు చోద్యం చూస్తూ ఉండిపోయారు అని బిఆర్ఎస్ నేతలు ఆరోపించారు.

# యూ ట్యూబ్ గ్రామం 6000 మంది జనాభాకు 1100 చానెల్స్

రాయ్ పూర్, ఫిబ్రవరి 28, ఆ ఊళ్లోకి వెళ్తే ప్రతీ వీధిలోనూ ఎవరో ఒకరు కెమెరాలు పెట్టుకుని లేదో ఫోన్లతో వీడియోలు షూట్ చేస్తూ.. కంటెంట్ క్రియేషన్ లో కనిస్తారు. ఏ ఇంట్లో చూసినా ఓ యూట్యూబ్ స్టూడియో ఉంటుంది. ఎడిటింగ్ రూమ్ ఉంటుంది. అదేమి పెద్ద ఊరు కాదు.. చిన్న గ్రామం. పేరు తులసి. చత్తీస్ ఘడ్ రాష్ట్రంలో ఉంటుంది. వారంతా సోషల్ మీడియాకు.. యూట్యూబ్ కు బానిసలు కాలేదు. ఉపాధిగా మార్చుకున్నారు. ప్రతి ఒక్క కుటుంబం యూట్యూబ్ తో భారీగా సంపాదిస్తూ ఆర్థికంగా స్థిరపడ్డారు. ఛత్తీస్ ఘడ్ అంటేనే వెనుకబడిన రాష్ట్రం. అలాంటి రాష్ట్రంలోని ఓ చిన్న గ్రామంలో యూట్యూబ్ విప్లవం రావడం అంటే చిన్న విషయం కాదు. కానీ ఇద్దరు కుర్రాళ్లు మొత్తం మార్చేశారు. తలసి గ్రామం నుంచి ఇద్దరు కుర్రాళ్లు బాగా చదువుకున్నారు. ఇంజనీరింగ్ పూర్తి చేశారు. ఛత్తీస్ ఘడ్ గురించి అందరికీ తెలిసేలా చేయడానికి ఓ యూట్యూబ్ చానల్ పెట్టారు. దాంట్లో కంటెంట్ ను తమ ఊళ్లోనే రూపొందించేవారు. అయితే ఆ వీడియోలు పాపులర్ అయ్యేవి. ఇదేదో బాగుందని ఇతర యువకులు కూడా యూట్యూబ్ పై దృష్టి పెట్టారు. కానీ అక్కడే క్రియేటివ్ గా ఆలోంచించారు. విభిన్న రంగాల్లో తమ కంటెంట్ ఉండాలని.. ఎవరికి వారు కొత్తగా ఆలోచించి యూట్యూబ్ చానళ్లు ప్రారంభించారు. మొదట యూట్యూబ్ చానళ్లు ప్రారంభించిన కుర్రాళ్లు.. తమకు మాత్రమే చానళ్లు ఉండాలని అనుకోలేదు. ఈ రంగంలో ఎంత మంది అయినా సంపాదించుకోవచ్చని అందర్నీ ప్రోత్సహించారు. కుర్రాళ్లందరికీ ట్రైనింగ్ ఇచ్చారు. ఒక్కొక్కరు తమ క్రియేటివిటీని చూపించి సక్సెస్ అవుతూంటే మహిళలు కూడా బయటకు వచ్చి.. వారు కూడా వీడియోలు చేయడం ప్రారంభించారు. మహిళల వీడియోలు కూడా పాపులర్ అయ్యేవి. దీంతో ఇప్పుడు అక్కడ ప్రతి ఇంట్లో యూట్యూబ్ నుంచి వచ్చే సిల్వర్, గోల్డెన్ మెమెంటోలు కనిపిస్తూ ఉంటాయి. ఈ చానల్స్ లోవీడియో లు తీసేవారెవరూ బయటకు పోరు. వీలైనంత వరకూ తమ గ్రామంలోనే కంటెంట్ క్రియేట్ చేస్తారు. ఈ విలేజ్ మంచి పురోగతి సాధిస్తూండటంతో ప్రభుత్వం కూడా ఓ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ను ఆ ఊళ్లో ఏర్పాటు చేసింది. కొత్తగా వచ్చే యువతరానికి శిక్షణ ఇస్తున్నారు. ఈ యూట్యూబ్ విప్లవం వల్ల ఉద్యోగాలు లేకుండా చెడుదారి పట్టే యువతకు ఇప్పుడు తీరిక లేకుండా క్రియేటివ్ గా ఉన్నారని.. చాలా వరకూ మెరుగుపడ్డారని సంతోషపడుతున్నారు. ఇప్పుడీ విలేజ్ దేశవ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది

## చందనపూర్ లో ఉచిత వైద్య శిభిరం

కమాన్ పూర్

రామగిరి మండలం చదరాపూర్ లో సింగరేణి సంస్థ వారు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఆర్జీ-2 ఏరియా వకిల్ పల్లి గనికి సంబంధించి జరిగిన ప్రజా అభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోని రేమేడియేషన్ మేషర్స్ క్రింద వైద్య శిభిరాలను ఏర్పాటు చేయడంలో బాగంగా చందనపూర్ గ్రామములోని అంగన్వాడీ కేంద్రము (పోస్ట్ ఆఫీస్) వద్ద ఆర్జీ-2 ఏరియా సింగరేణి యాజమాన్యం ఆద్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేయడం జరిగింది.

ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య ఆదేశానుసారం




ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్ ముఖ్య అతిదిగా హాజరై వైద్య శిభిరాన్ని ప్రారంభించారు.

సింగరేణి సంస్థ ఉత్పత్తి ఉత్పాదకత కాకుండా పరిసర ప్రభావిత గ్రామాల మౌలిక వసతుల కోసం సింగరేణి సంస్థ ఎప్పుడు సామాజిక భాద్యతగా ముందుంతుందని, అందులో బాగంగానే ఉచిత వైద్య శిభిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్ అన్నారు. చందనపూర్ గ్రామ ప్రజలు ఈ ఉచిత వైద్య శిభిరాన్ని వినియోగించుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, మెడికల్ సూపరింటెండెంట్ డా.. మహిపాల్, పర్యావరణ అధికారి సురేష్ బాబు, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, డివైపిఎం వేణుగోపాల్ మరియు ప్యారా మెడికల్ సిబ్బంది, చందనపూర్ గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పింక్ బుక్ అమలు చేస్తాం

నాగర్ కర్నూలునాగర్ కర్నూల్ జిల్లా సింగోటంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేసారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు పై ఎమ్మెల్సీ కవిత ఫైర్ అయ్యారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా నుంచి చెబుతున్నా... కచ్చితంగా పింక్ బుక్కు మైంటైన్ చేస్తాం. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధించే ఎంత పెద్ద నాయకులైనా, అధికారులనైనా ఎవరిని వదిలిపెట్టం. పింక్ బుక్కులో అందరి చిట్టా రాసుకుంటాం. మాకు కూడా టైం వస్తుంది... అప్పుడు అందరి సంగతి చెప్తాం. మంత్రి జూపల్లి కృష్ణారావు బీఆర్ఎస్ కార్యకర్తలను తీవ్రంగా వేధిస్తున్నారు. చిన్న విమర్శ చేసినా, ప్రశ్నించినా అక్రమ కేసులు పెట్టిస్తున్నారు. శ్రీధర్ రెడ్డి అనే కార్యకర్తను దారుణంగా చంపేసినప్పటికీ పోలీసులు కేసు దర్యాప్తును ముమ్మరం చేయడం లేదు. కాంగ్రెస్ నాయకులు హంతకులకు కొమ్ముకాస్తున్నారు. తమ మీటింగు కోసం ఫ్లెక్సీలు కడితే పరమేశ్వర్ అనే కార్యకర్తపై జూపల్లి దాడి చేయించారు. ఇదేమి రాజ్యం ? కాంగ్రెస్ నాయకులు ఎందుకు భయపడుతున్నారు ? కొల్లాపూర్ నియోజక వర్గానికి జూపల్లి కృష్ణారావు టూరిస్ట్ మంత్రిగా వ్యవహరిస్తున్నారు. ఎప్పుడో ఒకసారి మాత్రమే ఆయన నియోజకవర్గానికి వస్తున్నారు. సన్న వడ్లకు బోనస్ అని చెప్పి భోగస్ చేసిన ప్రభుత్వం. రైతు భరోసా, రుణమాఫీ గ్రామాల్లో సగం మందికి కూడా రాలేదని అన్నారు.

## ఫాతిమా నగర్ ఆర్వోబీ త్వరలో పూర్తి

హన్మకొండకాజిపేట్ ఫాతిమా నగర్లో నిర్మిస్తున్న ఆర్వోబీ బ్రిడ్జి పనులు త్వరలోనే పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు.

# పోసాని తర్వాత లిస్టులో ఉన్నది శ్రీ రెడ్డి?

విజయవాడ, ఫిబ్రవరి 28, (న్యూస్ పల్స్)

సినీ నటుడు, దర్శక రచయిత పోసాని కృష్ణ మురళి అరెస్టుతో ఏపీ ఎన్నికలకు ముందు ఆయన చేసిన వ్యాఖ్యలు విమర్శలు మరోసారి తెరపైకి వచ్చాయి. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, ఆయన తనయుడు లోకేష్, జనసేనాని పవన్ కళ్యాణ్ మీద పోసాని బూతులతో విరుచుకుపడిన సందర్భాలు ఉన్నాయి. ఆయన మీద కూటమి పార్టీల అభిమానులు పలు కేసులు పెట్టారు. వాటి ఆధారంగా అరెస్టు జరిగింది. అయితే, ఇప్పుడు పోసాని అరెస్టు తర్వాత టార్గెట్ ఎవరు అనే చర్చ జరుగుతోంది. బూతులకు మూల్యం చెల్లించక తప్పదా?పోసాని అరెస్టు తర్వాత ఇటు సినిమా, అటు రాజకీయ వర్గాలలో నటి శ్రీ రెడ్డి పేరు బలంగా వినపడుతోంది. ఆవిడ చేసిన సినిమాలు తక్కువ. అంతకు ముందు యాంకరింగ్ చేశారు. టీవీ షోలో న్యూస్ రీడర్ కింద పని చేశారు. అప్పట్లో ఆవిడ పాపులర్ కాదు... తెలుగు ఫిలిం ఛాంబర్ ముందు ఎప్పుడు అయితే నగ్న ప్రదర్శన చేశారో ఆ తరువాత ఆవిడ పాపులర్ అయ్యారు. అప్పుడు కూడా అవకాశాలు రాలేదు. కానీ, ఎప్పుడు అయితే వైసిపి టర్న్ తీసుకున్నారో అప్పటి నుంచి శ్రీ రెడ్డి వార్తల్లో వ్యక్తి అయ్యారు. తనను తాను వైయస్ జగన్మోహన్ రెడ్డి అభిమానిగా శ్రీరెడ్డి పేర్కొంది. వైసిపి పార్టీకి మద్దతుగా, ఆ పార్టీ నాయకులకు కొమ్ము కాస్తూ... ఆ పార్టీ ప్రత్యర్థుల మీద బూతులతో శ్రీ రెడ్డి



విరుచుకుపడ్డారు. టీడీపీ అధినేత చంద్రబాబును తిట్టిన సందర్భాలు ఉన్నాయి. లోకేష్ నారాను అయితే పప్పు అని సంబోధించిన వీడియోలు కోకోల్లలు. పవన్ కళ్యాణ్ మీద అయితే చెప్పాల్సిన అవసరం లేదు. నీచమైన కామెంట్లు చేసింది. శ్రీ రెడ్డి మీద తెలుగుదేశం జనసేన పార్టీ క్యాడర్ నుంచి నాయకులు వరకు అందరూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోసాని తర్వాత లిస్టులో ఉన్నది ఆవిడ పేరేనని, ఆమె అరెస్టు కావడం కన్ఫర్మ్ అని రాజకీయ వర్గాలలో వినబడుతోందిపోసాని న్యాయవాది సైతం అరెస్ట్ తీరు సరికాదని చెబుతున్నారు తప్ప... అరెస్ట్ అక్రమం అని చెప్పడం లేదు. వైసీపీ సానుభూతిపరుల చెవిలో ఆ ముక్క పడిందో? లేదో?

పోసాని గానీ, శ్రీ రెడ్డి గానీ మాట్లాడిన మాటలను వాళ్ళ తరఫు వాదించే న్యాయవాదులు సైతం వెనకేసుకు రాలేని పరిస్థితి నెలకొంది. తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల కూటమి ఏపీలో అధికారంలోకి వచ్చిన తర్వాత... గతంలో గీత దాటి, హద్దు మీరి ప్రవర్తించిన ప్రతి ఒక్కరి మీద కేసులు నమోదు అవుతున్నాయి. మరి ముఖ్యంగా రాయలేని భాషలో బూతులతో విరుచుకుపడిన ప్రతి ఒక్కరినీ అరెస్టు చేస్తారని సంకేతాలు బలంగా వెళ్లాలి. దాంతో శ్రీ రెడ్డి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం మొదలుపెట్టారు. పవన్ కళ్యాణ్, లోకేష్ - ఇద్దరికీ క్షమాపణలు చెబుతూ వీడియోలు విడుదల చేశారు. అయినా గతంలో మాట్లాడిన బూతులకు, వ్యక్తిగత దూషణలకు మూల్యం చెల్లించక తప్పదనే సమాచారం అందుతోంది. పోసాని అరెస్టు తర్వాత కూటమి ప్రభుత్వం మీద వైసీపీ పార్టీకి చెందిన వ్యక్తులు, సానుభూతిపరులు సోషల్ మీడియాలో తమ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దారుణంగా వ్యవహరిస్తుందని పేర్కొంటున్నారు. వాళ్లకు ధీటుగా కూటమి ప్రభుత్వ సానుభూతిపరులు పోసాని గతంలో మాట్లాడిన బూతు పురాణాన్ని బయటకు తీశారు. శ్రీ రెడ్డి అరెస్టు తర్వాత కూడా ఆవిడ పట్ల సానుభూతి కంటే వ్యతిరేకత వ్యక్తం అయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

## మీనాక్షి నటరాజన్ ను కలిసిన మంత్రి పొన్నం

హైదరాబాద్ ఫిబ్రవరి 28, (

తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ గా మొదటి సారి హైదరాబాద్ వచ్చిన మీనాక్షి నటరాజన్ ను మంత్రి పొన్నం ప్రభాకర్ దిల్ కుష గెస్ట్ హౌజ్ లో మర్యాద పూర్వకంగా కలిసారు.

## బావిలో పడిన జింకను కాపాడిన గ్రామస్థులు

నిర్మల్ నిర్మల్ జిల్లా కడెం మండలం చిట్యాల్ గ్రామ సమీపంలోని వ్యవసాయ బావిలో జింక పడి బయట పడేందుకు తిప్పలు పడింది.. ఆ బావి నుంచి బయట పడేందుకు ప్రాణాలతో కొట్టుమిట్టులాడుతుండగా అటు మీదుగా వ్యవసాయ పనులకు వెళ్తున్న గ్రామస్తుల కంట పడింది.. గ్రామానికి చెందిన జైపాల్, అనంత్ రెడ్డి, నరేందర్ రెడ్డి లు గమనించి అటవీ అధికారులకు సమాచారం అందించి జింకను బావిలో నుండి బయటకు తీశారు.. అనంతరం అటవీ అధికారులకు అప్పగించారు. అదుపులోకి తీసుకున్న వన్యప్రాణిని సమీప అటవీ ప్రాంతంలో వదిలిపెట్టినట్లు కడెం ఎఫ్ఆర్ఓ గీతరాణి తెలిపారు. వన్యప్రాణిని కాపాడిన గ్రామస్తులను ఆమె అభినందించారు..


## చౌటుప్పల్ లో కలెక్టర్ పర్యటన

యాదాద్రిశుక్రవారం ఉదయం చౌటుప్పల్ మున్సిపాలిటీని ఆకస్మికంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) 16ఽ20 వార్డులను తనిఖీ చేసారు. తనిఖీలో భాగముగా ఇంటింటికి తిరుగుతూ అమ్మ నేను కలెక్టర్ ని ఆప్యాయంగా మాట్లాడుతూ మీకు సరిపోను రోజు నీళ్లు సరిపోస్తున్నాయా అడుగుతూ వాటర్ మెన్ శంకర్ పిలిచి రోజుకి ఎన్ని నీళ్లు ఇస్తున్నారు. మిషన్ భగీరథ నీళ్లు ఎన్ని ఇస్తున్నారు అడిగారు. ప్రతిరోజుకి మనిషికి 130 లీటర్ల చొప్పున నీళ్లు ఇవ్వాలని వాటర్ మెన్ కి చెప్పారు. ఈ ఈ మిషన్ భగీరథ గారిని వాటర్ ట్యాంకుల నిర్మాణం ఎందుకు ఆలస్యం అవుతుందని అడగడం జరిగింది అట్టి పనులను త్వరగా పూర్తి చేయమని ఆదేశాలు జారీ చేసారు. కముద్దం కవిత ఇంటికి వెళ్ళినప్పుడు నేను కలెక్టర్ ని వచ్చాను మీకేమైనా సమస్యలు ఉన్నాయా రేషన్ బియ్యం వస్తున్నాయా, కరెంట్ బిల్ మాఫీ అయినదా, గ్యాస్ సబ్సిడీ వస్తున్నదా అని అడిగారు. ఈ క్రమంలో మేము పేదవారమని కూరగాయల వ్యాపారం రోడ్డు మీద చేసుకుంటానని చెప్పారు. మున్సిపాలిటీ వాళ్లు రోడ్డుమీద కూరగాయలు అమ్ముకునేటప్పుడు అభ్యంతరం చెప్తున్నారని నాకు మున్సిపాలిటీలో షాపు పెట్టుకోవడానికి అనుమతించగలరని కవిత కలెక్టర్ నిని విన్నవించుకుంది. కవితకు ఏదైనా షాపు కూరగాయలు అమ్ము కొనడానికి అవకాశం కల్పించాలని మున్సిపల్ కమిషనర్ ని ఆదేశించారు.

# పవన్ జర్మన్ కామెంట్స్ పై చర్చ షురూ..

విజయవాడ, ఫిబ్రవరి 28, (న్యూస్ పల్స్)

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ప్రతిపక్ష నాయకుడి హోదా పొందే అర్హత లేదని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారుఆ పార్టీ వచ్చిన ఓట్ల శాతం ఆధారంగా జగన్కు ప్రతిపక్ష నేత హోదా రాదని.. అలాంటి హోదా కావాలంటే జర్మనీ వెళ్లాలని పవన్ అన్నారు. అయితే, పవన్ కళ్యాణ్ ఎందుకు అలా అన్నారు? జర్మనీ లో ప్రతిపక్ష నాయకుడి హోదా ఎవరికి ఇస్తారు? ఎలా ఇస్తారు?ఏపీ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సోమవారం వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యేలు తమ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్కు ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సిందేనంటూ శాసనసభలో నినాదాలు చేశారు. అసెంబ్లీలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అధికారపక్షంగా ఉన్నందున మిగిలిన ఏకైక పక్షం వైఎస్సార్సీపీకీ ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సిందే అని వైఎస్ఆర్సీపీ నాయకులు వాదించారు. అనంతరం వారు సభను బహిష్కరిస్తూ బయటకు వెళ్లిపోయారుదీనిపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. వచ్చే ఐదేళ్ల వరకు జగన్కు ప్రతిపక్ష హోదా లభించదని తేల్చి చెప్పారు. 'ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కానీ నేను కానీ నిర్ణయించింది కాదు. ఇది ప్రజల తీర్పు. రాజ్యాంగం నిర్దేశించిన రూల్. ఇది తెలిసి కూడా వైఎస్ఆర్సీపీ నాయకులు విలువైన అసెంబ్లీ సమయాన్ని వృథా చేస్తున్నారు' అని పవన్ కళ్యాన్ అన్నారు. నిబంధనల ప్రకారం పార్లమెంట్/ శాసన సభలో ప్రధాన ప్రతిపక్ష నేత హోదా దక్కాలంటే సభలో ఆ పార్టీకి కనీసం 10 శాతం సభ్యులుండాలి. 2024 ఎన్నికల్లో ఏపీ అసెంబ్లీలో తెలుగుదేశం పార్టీకి 135, జనసేనకి 21, బీజేపీకి 8 స్థానాలొచ్చాయి. ఈ మూడు పార్టీల కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. వైఎస్ఆర్సీపీకి 11 స్థానాలు వచ్చాయి. అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్ష హోదా దక్కాలంటే వైఎస్ఆర్సీపీకి కనీసం 18 మంది ఎమ్మెల్యేల బలం ఉండాలి కాని 11 స్థానాలను మాత్రమే ఆ పార్టీ గెలుచుకుంది. జర్మనీ రాజకీయ వ్యవస్థలో ఏ పార్టీ అయినా ఒంటరిగా ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి తగినంత ఓట్లను పొందడం కష్టం. అక్కడ బుందెస్టాగ్ (పార్లమెంట్)లో ప్రవేశించడానికి కనీసం 5 శాతం ఓట్లు దక్కాలి. తాజాగా జర్మనీలో ఎన్నికలు జరిగాయి. కొన్ని రోజుల కిందటి వరకు ప్రతిపక్ష కూటమిగా ఉన్న క్రిస్టియన్ డెమొక్రటిక్ యూనియన్ (సీడీయూ), క్రిస్టియన్ సోషల్ యూనియన్ (సీఎస్యూ) 28.6% ఓట్లతో ఘన విజయం సాధించింది. అయితే సీడీయూ/సీఎస్యూకి 630 సీట్లు ఉన్న బుందెస్టాగ్లో కేవలం 208 సీట్లే దక్కాయి. ప్రభుత్వం ఏర్పాటు కోసం అవసరమైన 316 సీట్ల లక్ష్యాన్ని చేరుకోలేకపోయింది. ప్రతిపక్ష పార్టీ విషయానికి వస్తే ప్రభుత్వ కూటమిలో లేని పార్టీలు అన్ని ప్రతిపక్ష పార్టీలే. సాధారణంగా మన దేశంలోనూ అంతే. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పార్టీల బాధ్యతలు ఎలా ఉంటాయో జర్మనీలో ప్రతిపక్షంలో ఉన్న పార్టీలకు అలాగే ఉంటుంది. అయితే,



జర్మనీలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ అంటూ లిఖితరూపంలో గుర్తింపు, ప్రత్యేక స్థానం ఉండదు. ప్రతిపక్షాల్లో అత్యధిక ఓట్లు గెలుచుకున్న పార్టీకి సభలో, ప్రజల్లో ఇలాంటి గుర్తింపు దక్కుతుంది. జర్మనీలో కేవలం ప్రభుత్వమే కాదు, ప్రతిపక్ష పార్టీలు కూడా బిల్లులు ప్రవేశపెట్టవచ్చు. బుందెస్టాగ్లో చర్చలలో పాల్గొనేటప్పుడు పార్టీలకు కేటాయించే సమయం అవి సాధించిన ఓట్ల శాతం ఆధారంగా నిర్ణయిస్తారు. అతి పెద్ద ప్రతిపక్ష పార్టీకి ఎక్కువ సమయం దొరుకుతుంది. లిఖిత నిబంధనలు లేనప్పటికీ బుందెస్టాగ్ బడ్జెట్ కమిటీకి నేతృత్వం వహించే అవకాశం అతిపెద్ద ప్రతిపక్ష పార్టీకి చెందిన నేతకే ఇచ్చే సంప్రదాయం అక్కడ ఉంది. మన దేశంలో ప్రధాన ప్రతిపక్ష నేతకు కొన్ని సదుపాయాలు, వసతులు ఉంటాయి. ప్రధాన ప్రతిపక్ష నేతకు కేబినెట్ మంత్రి హోదా ఉంటుంది. సభలో సీట్ల కేటాయింపులో విపక్షానికి ప్రాధాన్యం దక్కుతుంది. పీఎస్, పీఏ సహా సిబ్బంది, అలవెన్సులతో పాటు ప్రోటోకాల్ కూడా వర్తిస్తుంది. సభలో చర్చల సందర్భంగా స్పీకర్ అనేక సందర్భాల్లో ప్రధాన ప్రతిపక్ష నేతను సంప్రదించడం ఆనవాయితీ. సభలో ప్రశ్నలు వేసే విషయంలో కూడా ప్రాధాన్యం ఉంటుంది. అయితే పవన్ కళ్యాణ్ వాఖ్యలకు కారణం జర్మనీ ఓటింగ్ విధానం. ఇది భారతదేశంలో ఓటింగ్ ప్రక్రియ కంటే చాలా భిన్నమైంది. జర్మనీలో ప్రతి ఓటర్ ఒకే బాలట్ పేపర్లో రెండు ఓట్లు వేస్తారు. పార్లమెంటులో సగం సీట్లు స్థానిక ప్రతినిధుల కోసం కేటాయిస్తారు. మిగతా సగం పార్టీలకు కేటాయిస్తారు. బ్యాలట్ పేపర్లో సగ భాగంలో అభ్యర్థుల పేర్లుంటాయి, రెండో సగభాగంలో పార్టీల పేర్లుంటాయి. ఒక ఓటు అభ్యర్థికి, రెండో ఓటు పార్టీకి వేయాల్సి ఉంటుంది. ఏదైనా ఒక పార్టీ, అదే పార్టీకి చెందిన అభ్యర్థికి ఓటర్లు ఓటు వేయొచ్చు.. పార్టీకి వేసిన ఓటు ఒకరికి.. అభ్యర్థికి వేసిన ఓటు ఇంకొకరికి కూడా వేయొచ్చు. ఇవన్నీ పక్కన పెడితే అక్కడ ప్రతిపక్ష పార్టీలన్నిటిలోనూ ఎక్కువ శాతం ఓట్లు తెచ్చుకున్న పార్టీకి ప్రజల్లో, సభలో అనధికారికంగా ప్రధాన ప్రతిపక్ష హోదా ఉంటుంది. అందుకే పవన్ కళ్యాణ్ వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు జగన్ జర్మనీకి వెళ్లాలంటూ వ్యాఖ్యలు చేశారు.

# పోసాని వైపు యూ టర్న్ తీసుకుండే

కడప, ఫిబ్రవరి 28,

పోసాని కృష్ణమురళి మాటల రచయిత కావచ్చు. సినీ నటుడుగా ఆయన ప్రస్థానం సుదీర్ఘకాలమే. కానీ అధికారంలో ఉన్నప్పుడు ఆయన మాట్లాడిన మటలు టీడీపీ, జనసేన క్యాడర్ లో నేటికీ రివ్వుమంటున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు గడుస్తున్నా ఇంకా చర్యలు తీసుకోకపోతే ఎలా? ఇంత మెతక వైఖరి అయితే ఎలా అని టీడీపీ క్యాడర్ సొంత సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్నారు. జగన్ పై ప్రేమ ఉండొచ్చు. అభిమానం ఎక్కువగానే ఉండవచ్చు. కానీ ఇంత పరుషమైన పదజాలంతో మాట్లాడిన తీరు కేవలం టీడీపీ క్యాడర్ కే కాకుండా ఇతర పార్టీ నేతలకు కూడా ఏవగింపు కలిగించాయి. పోసాని కృష్ణ మురళి నాడు చేసిన కామెంట్స్ ను ఇప్పటికీ మరిచిపోలేక పోతున్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పోసాని కృష్ణమురళి రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. దీంతో తనను ఎవరూ పట్టించుకోరని అంచనా వేశారు. తన మానాన తాను బతకవచ్చు అని బావించారు. అందుకే ధీమాగా ఉన్నారు. వల్లభనేని వంశీ అరెస్ట్ తర్వాత అందరూ కొడాలి నానిని తర్వాత అరెస్ట్ చేస్తారని అందరూ భావించారు. కానీ ఉన్నట్లుండి సీన్ పోసాని కృష్ణమురళి వైపు టర్న్ కావడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ తో పాటు ఆయన కుటుంబ సభ్యులపై పోసాని చేసిన వ్యాఖ్యలు అందరి మనోభావాలను కించపర్చే విధంగా ఉన్నాయి. మీడియా సంస్థల్లో ఇంటర్వ్యూల్లో కూడా పోసాని ఇష్టమొచ్చినట్లు మాట్లాడటం వారి ఆగ్రహానికి మరింత ఆజ్యం పోసినట్లయింది. అందుకే కూటమి ప్రభుత్వం రాగానే ఏపీలోని నలుమూలల అన్ని పోలీస్ స్టేషన్లలో పోసాని కృష్ణమురళి పై టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. అయితే పోసాని తనవరకూ రాకపోవచ్చని భావించారు. ఫిలిం డెవలెప్ మెంట్ ఛైర్మన్ గా ఆయన చేసిన వ్యాఖ్యలు సినీ ఇండ్రస్ట్రీని కూడా కించపర్చేలా మాట్లాడటంతో ఆయనకు తెలుగు చిత్ర పరిశ్రమ నుంచి మద్దతు కరువయింది. పోసాని కృష్ణమురళి అరెస్ట్ తో సానుభూతి వస్తుందని భావించినా అది ఆదిలోనే ఆవిరయింది. తెలుగుదేశం సోషల్ మీడియాలో పోసాని చేసిన కామెంట్స్ ను రీపోస్ట్ చేస్తూ ఇలాంటి వారిని అరెస్ట్ చేస్తే తప్పేంటని ప్రశ్నిస్తున్నారు. పోసానిని కొన్ని గంటలుగా పోలీసులు ప్రశ్నిస్తున్నా సమాధానం చెప్పడం లేదంటున్నారు. మొత్తం మీద సినిమాల్లో డైలాగులు రాయడం వరకూ ఓకే.. ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఫలితం అనుభవించక తప్పదని సోషల్ మీడియాలో కామెంట్స్ వినిపిస్తున్నాయి. సినిమా నటుడు పోసాని కృష్ణ మురళిని అరెస్టు తెలుగు రాష్ట్రాల్లో హాట్‌టాపిక్ అయింది. ఏపీలో ఆయనపై మొత్తం




10కు పైగా కేసులు నమోదయ్యాయి. వైసీపీకి మద్దతుగా ప్రచారం చేసిన పోసాని కృష్ణమురళి ఆ పార్టీ అధికారంలోకి రావడంతోనే రెచ్చిపోయారు. చంద్రబాబు, పవన్, లోకేష్‌ను వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ ప్రత్యేకంగా ప్రెస్‌మీట్‌లు పెట్టి మరీ తిట్టారు. అప్పుడే వైసీపీ ప్రభుత్వం ఆయనకు ఫిల్మ్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవి అప్పగించింది.

కులాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని, పవన్ కళ్యాణ్‌ను కించపరుస్తున్నారని జనసేన నేత జోగినేని మణి ఈ మధ్య కేసు పెట్టారు. పోసానిపై చర్యలు తీసుకోవాలని రెండు రోజుల క్రితం ఓబులవారిపల్లె పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తూ ఘర్షణలకు కారణమవుతున్నారని అందులో పేర్కొన్నారు. పోసానిపై ప్రతి జిల్లాలో పోసానిపై కేసులు నమోదై ఉన్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడిపై అనుచతి వ్యాఖ్యలు చేశారని ఈ కేసులు రిజిస్టర్ అయ్యాయి. గతంలో చంద్రబాబును దూషించారని తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేశారని తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు వంశీకృష్ణ నవంబర్‌లో ఫిర్యాదు చేశారు. టీటీడీ ఛైర్మన్‌గా బీఆర్ నాయుడు బాధ్యతలు తీసుకున్నారు. ఆయన నియామకాన్ని ప్రశ్నిస్తూ వ్యక్తిగతగా విమర్శలు చేశారు. దీనిపై పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండలో కేసు నోదు అయింది. ప్రాంతాలు, కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడారని టీడీపీ నేతలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కూటమి నేతలను తిట్టి, ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నారని శ్రీకాకుళం జిల్లా టీడీపీ నేత కలమట వెంకట రమణమూర్తి కూడా కేసు పెట్టారు. ఆయన ఫిర్యాదు మేరకు పాతపట్నం పోలీసులు కేసు రిజిస్టర్ చేశారు. హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో ప్రెస్‌మీట్ పెట్టి చంద్రబాబును, పవన్ కల్యాణ్, లోకేష్‌ను వ్యక్తిగతంగా దూషించినందుకు కడప రిమ్స్ పీఎస్‌లో కేసు నమోదు అయింది. బాపట్ల, మంగళగిరి, అనంతపురం, చిత్తూరు జిల్లా యాదమరి, తిరుపతి జిల్లా పుత్తూరులో కేసులు రిజిస్టర్ అయ్యాయి.

# మండలిపై టీడీపీ ఫోకస్

గుంటూరు, ఫిబ్రవరి 28, ఏపీ శాసన మండలిలో వైసీపీ స్ట్రాంగ్‌గా ఉంది. దీంతో శాసన మండలిలో తమ సత్తా చాటేందుకు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వ్యూహాలు రచిస్తూ వస్తోంది. అందులో భాగంగా వైసీపీకి చెందిన నలుగురు ఎమ్మెల్సీలతో రాజీనామా చేయించారు. ఎమ్మెల్సీ పదవులకు కర్రి పద్మశ్రీ, పోతుల సునీత, బల్లి కళ్యాణ చక్రవర్తి, జయమంగళ వెంకటరమణలు రాజీనామాలు చేశారు. వీళ్లు రాజీనామాలు చేసి నెలలు దాటుతున్నా మండలి ఛైర్మన్ ఇంతవరకూ ఆమోదించలేదు. మరోవైపు కూటమిలో ఎమ్మెల్సీ పదవులు ఆశిస్తున్న నేతలు వెయిటింగ్ లిస్ట్ ఎక్కువగా ఉంది. ఇప్పటికే ఖాళీ అయిన ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ సీట్లు ఎవరెవరి ఇవ్వాలో ఓ నిర్ణయానికి వచ్చారట. ఐదు సీట్లలో ఒకటి జనసేనకు ఇవ్వాబోతున్నారట. ఆ సీటులో నాగబాబు మండలికి వెళ్తారని అంటున్నారు. ఇక బీజేపీ కూడా ఓ ఎమ్మెల్సీ సీటు అడుగుతుందని చెబుతున్నారు. కమలం పార్టీకి ఇచ్చే సీటు రేసులో సోము వీర్రాజు పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఇక టీడీపీకి మిగిలేది మూడు స్థానాలు మాత్రమే. కానీ సైకిల్ పార్టీలో పదుల సంఖ్యలో నేతలు ఎమ్మెల్సీ రేసులో ఉన్నారు. అందుకే నలుగురు వైసీపీ ఎమ్మెల్సీల రాజీనామాలు ఆమోదం పొందేలా స్కెచ్ వేస్తోందట టీడీపీ. ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పోతుల సునీత, బల్లి కళ్యాణ చక్రవర్తి, జయమంగళ వెంకటరమణలు రాజీనామాలు ఆమోదించేలా మండలి ఛైర్మన్‌పై ఒత్తిడి తేవాలని ఫిక్స్ అయిందట. అందుకోసం శాసనమండలి ఛైర్మన్ మీద అవిశ్వాస తీర్మానం పెట్టాలని భావిస్తోందట. దానికి వైసీపీలో ఉన్న అసంతృప్త ఎమ్మెల్సీలు కూడా మద్దతు ఇవ్వబోతున్నారట. అలా ఎమ్మెల్సీల రాజీనామాలు ఆమోదింపజేసి తమ పార్టీలోని ఆశావహుల ఆశలు నెరవేర్చాలని అనుకుంటుందట టీడీపీ. ఇక టీడీపీ ఎమ్మెల్సీలుగా ఉన్న జంగాకృష్ణమూర్తి, దువ్వారపు రామారావు, పరుచూరి అశోక్ బాబు, బీటీ నాయుడు, యనమల రామకృష్ణుడుల పదవీ కాలం మార్చి 29తో ముగియనుంది. ఈలోగా కొత్త నియామకాల ప్రక్రియ చేపట్టేందుకు ఈసీ షెడ్యూల్ విడుదల చేసింది. మార్చి 20న పోలింగ్ జరగాల్సి ఉంది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు కాబట్టి సంఖ్యాబలం బట్టి 5 సీట్లు కూటమి ఖాతాలోకే ఏకగ్రీవం కానున్నాయి. ఈ ఎమ్మెల్యే కోటాలో టీడీపీకి దక్కనున్న మూడు సీట్లలో చాన్స్ దక్కించుకునేందుకు టీడీపీ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే కోటా ఖాళీల్లో అవకాశం దక్కకపోయినా..వైసీపీ సభ్యుల రాజీనామాలు ఆమోదం పొందాక అయినా తమకు అవకాశం వస్తుందని ఎదురు చూస్తున్నారు. అందుకోసం ఇప్పటి నుంచే ప్రయత్నాలు స్పీడప్ చేశారు ఆశావహులు. అసెంబ్లీ సమావేశాల సమయంలో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌ని కలిసి తమ విజ్ఞప్తులు వినిపించారు పలువురు నేతలు. 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా అర్హత ఉన్నప్పటికీ పొత్తులో భాగంగా, వివిధ కారణాలతో సీటు దక్కించుకోలేకపోయిన వారికి ఎమ్మెల్సీలుగా ప్రాధాన్యం ఇచ్చే అవకాశం ఉంది. నామినేటడ్ పదవులు, టీటీడీ పాలక మండలిలో చోటు దక్కని చాలామంది ఎమ్మెల్సీ రేసులో ఉన్నారు. మాజీమంత్రులు జవహర్, దేవినేని ఉమా, పీఠాపురం టీడీపీ నేత వర్మ, వంగవీటి రాధ, రెడ్డి సుబ్రహ్మణ్యం, గన్ని వీరాంజనేయులు, తిప్పేస్వామి, ప్రభాకర్ చౌదరి, కొమ్మాలపాటి శ్రీధర్, నల్లపాటి రాము మండలికి వెళ్లాలని ఆశపడుతున్నారు. గత ఐదేళ్లు ప్రతిపక్షంలో నారా లోకేశ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీలు ప్రభుత్వంపై శాసనమండలిలో గట్టి పోరాటం చేసిన వారినీ పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది. ఈ జాబితాలో మంతెన సత్యనారాయణ రాజు, బీదా రవిచంద్ర యాదవ్, టీడీ జనార్ధన్, బుద్ధావెంకన్న, అంగర రామ్మోహన్ ఉన్నారు. మూడు రాజధానుల బిల్లు శాసనమండలిలో ఆమోదం పొందకుండా వీరు గట్టిగా నిలబడ్డారు. ఇక ఎమ్మెల్సీలుగా తమకు ఛాన్స్ ఇవ్వాలంటూ మరికొంతమంది ఆశావాహులు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. మంగళగిరి నియోజకవర్గం నుంచి సీనియర్ నేత పోతినేని శ్రీనివాసరావు రేసులో ఉన్నారు. దూదేకుల ముస్లిం కోటాలో అవకాశం కల్పించాలని నాగుల్ మీరా కోరుతున్నారు. ఇక ఈ మధ్యే టీడీపీలో చేరిన మోపిదేవి వెంకటరమణ, న్యాయవాది గొట్టిపాటి రామకృష్ణప్రసాద్, మద్దిపట్ల సూర్యప్రకాష్, మాజీ ఎమ్మెల్యే రామానాయుడులు ఎమ్మెల్సీ సీటు ఆశిస్తున్నారు. పీతల సుజాత పేరు కూడా ప్రచారంలో ఉంది. ఇలా ఆశావహులు ఎక్కువగా ఉండటంతో..నలుగురు వైసీపీ ఎమ్మెల్సీల రాజీనామాల ఆమోదం కోసం ఒత్తిడి తెచ్చేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తోంది టీడీపీ. ఫైనల్‌గా మండలి ఛైర్మన్ మీద అవిశ్వాసంతో ఆఖరి అస్త్రాన్ని వాడాలని ఫిక్స్ అయింది.

## నేడు ప్రపంచ పౌర రక్షణ దినోత్సవం

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

ప్రకృతి వైపరీత్యాలు, ప్రమాదాలు మరియు ఇతర అత్యవసర పరిస్థితుల నుండి ప్రజలను వారి ఆస్తులను రక్షించడంలో పౌర రక్షణ చర్యల యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడానికి మార్చి 1న ప్రపంచ పౌర రక్షణ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ రోజు అనేక పౌర రక్షణ సంస్థల పనిని గౌరవిస్తుంది. సంఘాలను రక్షించడంలో, ప్రాణాలను రక్షించడంలో సంస్థలు చేస్తున్న ప్రయత్నాలను కూడా ఈ రోజు గుర్తిస్తుంది.

ప్రపంచ పౌర రక్షణ దినోత్సవాన్ని మొదటిసారిగా 1990లో అంతర్జాతీయ పౌర రక్షణ సంస్థ (ఐసిడిఓ) జరుపుకుంది. సంఘాలను రక్షించడంలో ప్రాణాలను రక్షించడంలో సంస్థలు చేస్తున్న ప్రయత్నాలను కూడా ఈ రోజు గుర్తిస్తుంది. 1931లో ఫ్రెంచ్ సర్జన్-జనరల్ జార్జ్ సెయింట్-పాల్ అసోసియేషన్ ఆఫ్ జెనీవా జోన్స్‌ను స్థాపించారు. అతను మొదటి ప్రపంచ యుద్ధం యొక్క భయాందోళనలచే తీవ్రంగా ప్రభావితమయ్యాడు మరియు యుద్ధ సమయాల్లో ప్రజలు రక్షణ పొందగలిగే భద్రతా మండలాలను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకున్నాడు.

ప్రపంచ పౌర రక్షణ దినోత్సవం అత్యవసర పరిస్థితుల నుండి ప్రజలను,సమాజాలను రక్షించడంలో చేపట్టిన పౌర రక్షణ చర్యల యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది. ఇది ప్రభుత్వాలు, పౌర సమాజ సంస్థలు,వ్యక్తులు వారి సంసిద్ధత ప్రణాళికలను సమీక్షించడానికి, అంచనా వేయడానికి అభివృద్ధి కోసం ప్రాంతాలను గుర్తించడానికి అవకాశాన్ని అందిస్తుంది.

## ఏపి బడ్జెట్ కు కేబినెట్ ఆమోదం

అమరావతి ఫిబ్రవరి 28,

2025-26 వార్షిక బడ్జెట్ రూ.3.24లక్షల కోట్లకు రాష్ట్ర మంత్రివర్గం చంద్రబాబు నివాసంలో ఆమోదం తెలిపింది. అంతకుముందు కేబినెట్ సమావేశంలో సీఎం చంద్రబాబు, డిప్యూటి సీఎం పవన్ కు ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ప్రతులను అందజేశారు. అనంతరం మంత్రులు బడ్జెట్ కు ఆమోదం తెలిపారు. మంత్రి పయ్యావుల అసెంబ్లీలో, మంత్రి కొల్లు రవీంద్ర మండలిలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు.

======================

## ఎస్ఎల్బీసీ రెస్క్యూ ఆపరేషన్ వేగవంతం

శ్రీశైలం ఫిబ్రవరి 28, ఎస్ఎల్బీసీ టన్నెల్లో రెస్క్యూ ఆపరేషన్ వేగవంతం చేసారు. శుక్రవారం ఏడో రోజు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. గ్యాస్ కట్టర్తో బోరింగ్ మెషీన్ శిథిలాల తొలగింపు జరుగుతోంది. బురద, మట్టిని లోకో డబ్బాల్లో నింపి రెస్క్యూ సిబ్బంది బయటకు పంపిస్తున్నారు. భారీ మోటార్లతో టన్నెల్ నుంచి సీపేజ్ వాటర్ పంపింగ్ జరుగుతోంది. గల్లంతైన కార్మికులకోసం అత్యాధునిక పరికరాలతో గాలింపు కొనసాగుతోంది.

## ఫిలింనగర్ లో చికెన్ ఫ్రై, కోడిగుడ్లు పంపిణీ చేస్తున్న వ్యాపారులు

హైదరాబాద్‌బర్డ్ ఫ్లై దెబ్బతో చికెన్ తినేవారి సంఖ్య తగ్గిపోవడంతో చికెన్ వ్యాపారులు ఢీలాపడ్డారు. నిపుణులు చికెన్ను 70 డిగ్రీల కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలో ఉడికించి తిన్నప్పుడు ఎటువంటి సమస్యలుండవని చెప్తున్నప్పటికీ పరిస్థితిలో మార్పు రాకపోవడంతో వ్యాపారులు, ప్రముఖ చికెన్ పంపిణీ సంస్థల ప్రతినిధులు వినూత్న తరహా ప్రచారానికి దిగుతున్నారు. ఫిలింనగర్లోని జ్ఞాని జైల్ సింగనగర్ కరెంట్ ఆఫీస్ వద్ద 300 కేజీల చికెన్ ఫ్రై, 3 వేల కోడి గుడ్లను బస్తీవాసులకు, స్థానికులకు పంచి పెట్టారు. చికెన్ తినడం వల్ల ఎటువంటి ప్రమాదం లేదని చికెన్, కోడిగుడ్లు ఆరోగ్యానికి మంచి ప్రొటీన్ ఆహారమని ఈ సందర్భంగా వారు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చికెన్ వ్యాపారులు ఎలేం దర్గాగౌడ్, యాకస్వామి, నరేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు లెక్కలతో బీజీ జనాభాను తక్కువ చూపిస్తున్నారు

నాగర్ కర్నూలు

నాగర్ కర్నూల్ జిల్లాలో తెలంగాణ జాగృతి అధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హాజరయ్యారు. కవిత మాట్లాడుతూ బీసీలకు విద్యా, ఉపాధి, రాజకీయ రంగాల్లో 46 శాతం రిజర్వేషన్లకు వేర్వేరు బిల్లులను పెట్టాలి. ఒకటే బిల్లు పెడితే మొదటికే మోసం వస్తుందని తొలి నుంచీ నేను వాదిస్తున్నాను. ప్రభుత్వం దిగొచ్చి మూడు బిల్లులను పెట్టాలని ప్రతిపాదించాము. మూడింటికి ఒకే బిల్లు పెడితే కోర్టుల్లో నిలవదు. కాంగ్రెస్ చేపట్టిన కుల సర్వే తప్పుడు తడఖగా ఉంది. 2014 కేసీఆర్ జరిపిన సర్వేలో బీసీలు 52 శాతం ఉన్నట్లు తేలింది. ఇప్పుడు కాంగ్రెస్ చేసిన సర్వేలో 46 శాతం బీసీలు ఉన్నట్లు తేలింది. ఈ వ్యత్యాసం ఎందుకు వచ్చిందో ప్రభుత్వం చెప్పాలని అన్నారు. కుల సర్వేపై ప్రభుత్వం విస్తృత ప్రచారం ఎందుకు కల్పించలేదు ? తప్పుడు లెక్కలతో బీసీల జనాభాను తక్కువ చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం. స్వతంత్రం వచ్చి 75 ఏళ్లు గడిచినా బీసీ హక్కులకు రాజ్యాంగ రక్షణ రాకపోవడం బాధాకరం. చట్టసభల్లో బీసీలు ఎంత మంది ఉన్నారో చూస్తే పరిస్థితి అర్థమవుతోంది. బీసీలకు రాజ్యాంగ రక్షణ కల్పించి ఉంటే అభివృద్ధిలో ఇండియా అమెరికాను దాటిపోయేది. రాజ్యాంగ రక్షణ కలగాలంటే బీసీల కులాల జనాభాను లెక్కబెట్టడం అవసరం. దేశవ్యాప్తంగా జరిగే జనగణనలో బీసీ కులగణన జరగాలని అన్నారు.

## అసైన్డ్ భూములపై హక్కులు కల్పించండి -అసైన్డ్ ల్యాండ్ ఓనర్స్ అసోసియేషన్

హైదరాబాద్ ఫిబ్రవరి 28,

ప్రభుత్వం పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములపై సర్వహక్కులు కల్పించాలని అసైన్డ్ ల్యాండ్ ఓనర్స్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని క డిమాండ్ చేసింది సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు శివయ్య, ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ రాములు మాట్లాడారు. ఇందిరమ్మ రాజ్యం ఇస్తామని గద్దెనెక్కిన రేవంత్ ప్రభుత్వం పేదలకు న్యాయం చేయడంలో వికలమవుతుందని మండిపడ్డారు. సమాజంలో అసమానతలు తగ్గించేందుకు మాజీ ప్రధాని ఇందిరా గాంధీ గరిష్ట భూ పరిమితి చట్టాన్ని తీసుకువచ్చి పేదలకు భూములు పంచిందని చెప్పారు. ఈ క్రమంలోనే భూములు ఇచ్చేందుకు భూస్వాములు నిరాకరించడంతో ఎమర్జెన్సీ పెట్టాల్సి వచ్చిందని చెప్పారు. అంతటి ఘన చరిత్ర ఉన్న ఇందిరా గాంధీ పేరు పై గెలిచిన ప్రభుత్వం అసైన్డ్ భూముల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించారు. రేవంత్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములను పరిరక్షించేందుకు మాజీ న్యాయమూర్తి చే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. భూములపై హక్కులు సాధించడంతోపాటు పరిరక్షించుకునేందుకు ధర్మ యుద్ధానికి సిద్ధపడదామని గాలి వినోద్ పిలుపునిచ్చారు. ప్రభుత్వం స్పందించకుంటే 24 గంటల పాటు నిరాహార దీక్ష కు దిగుతానని అప్పటికి ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోతే జిహెచ్ఎంసి వ్యాప్తంగా ర్యాలీ నిర్వహించి తమ ఆకాంక్షలను ప్రభుత్వానికి వెల్లడిస్తామని అన్నారు.

## అంబులెన్స్, బైకు ఢీ?ఒకరు మృతి

శ్రీకాకుళం

రోడ్డు ప్రమాదాలు జరిగేటప్పుడు అంబులెన్స్ కి ఫోన్ చేస్తాము కానీ ఆ అంబులెన్స్ ఆ రోడ్డు ప్రమాదానికి కారణమైతే ఇలాంటి సంఘటన శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం చిలకపాలెంలో చోటుచేసుకుంది శ్రీకాకుళం పట్టణానికి చెందిన కుందు సూర్యారావు తన భార్య సావిత్రి తో కలిసి విజయనగరం జిల్లా రామతీర్థం లోగల దేవాలయాన్ని సందర్శించడానికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో 16 జాతీయ రహదారిపై తెలంగాణకి చెందిన అంబులెన్స్ సూర్యరావు నడుపుతున్న 2 వీలర్ కు ఢీకొట్టడంతో సంఘటనా స్థలంలోనే సూర్యారావు మృతి చెందాడు. మృతుడు భార్య సావిత్రి కి తీవ్ర గాయాలు కావడంతో స్థానికంగా ఉన్న హాస్పిటల్ కి తరలించారు. సంఘటనపై ఎచ్చెర్ల పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సారీలు.. గుడ్ బైలు... అయినా... ఆగని అరెస్ట్ లు

విజయవాడ, ఫిబ్రవరి 28,

ఏపీలో పొలిటికల్ అరెస్ట్‌ల పర్వం కాస్త సినీ గ్లామరస్ వైపు టర్న్ తీసుకుంది. సినీ గ్లామర్‌తో వైసీపీ సానుభూతిపరులుగా..రెచ్చిపోయి అడ్డగోలుగా మాట్లాడినోళ్ల మీద ఫోకస్ పెట్టారు ఏపీ పోలీసులు. ఈ క్రమంలోనే కొన్నాళ్లుగా దెబ్బ మీద దెబ్బ అబ్బా అన్నట్లుగా మారిపోయింది సీన్. రెచ్చిపోయినోళ్లంతా సైలెంట్ అయిపోతూ వచ్చారు. సర్దుకునేవాళు సర్దుకున్నారు. గతంలో చేసిన ఓవరాక్షన్‌పై కూటమి రియాక్షన్..వరుస అరెస్టులతో..అంతా గప్ చుప్ అయిపోయారు. సినీ గ్లామర్‌తో వైసీపీ సింపథైజర్స్‌గా పోసాని కృష్ణమురళి, ఆర్జీవీ, శ్రీరెడ్డి నోటికొచ్చినట్లు మాట్లాడారని టీడీపీ క్యాడర్ చాలా సీరియస్‌గా ఉంది. వీళ్లంతా చంద్రబాబు ఫ్యామిలీని హద్దులు దాటి ట్రోలింగ్ చేశారని..అడ్డగోలుగా బూతులు తిడుతూ సోషల్ మీడియాలో వీడియోలు పెట్టారని తెలుగు తమ్ముళ్లు ఆగ్రహంతో ఉన్నారు. ఈ క్రమంలోనే నాలుగైదు నెలలుగా పోసాని, శ్రీరెడ్డి, ఆర్జీవీ అరెస్ట్ అంటూ ప్రచారం జరిగింది. ఇంతలోనే శ్రీరెడ్డి బహిరంగ క్షమాపణ చెప్తూ తనను వదిలేయాలని వేడుకుంది. ఇక పోసాని అయితే పాలిటిక్స్‌కు గుడ్‌బై చెప్తున్నట్లు ప్రకటించారు. డైరెక్టర్ ఆర్జీవీ అయితే ఇక రాజకీయాల జోలికి వెళ్లనని చెప్పుకొచ్చారు. వీళ్లంతా సారీలు..గుడ్‌బైలు చెప్పడం..అదే టైమ్‌లో అరెస్టులపై కూటమి సర్కార్ కాస్త హడావుడి తగ్గడంతో ఇక తమను వదిలేసినట్లే అని వాళ్లు రిలాక్స్ అయ్యారు. కట్ చేస్తే ఆల్ ఆఫ్ సడెన్‌గా ఏపీ పోలీసులు హైదరాబాద్‌లోని పోసాని ఇంట్లో ప్రత్యక్షమయ్యారు. అబ్బా సాయిరామ్ ఎంత పనైపోయిందనుకున్న పోసాని ఆరోగ్యం బాలేదని కాస్త హడావుడి చేశారు. ఫైనల్‌గా అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసులో పోసానిని అరెస్టు చేశారు ఏపీ పోలీసులు. చంద్రబాబు ఫ్యామిలీలోని ఆడవాళ్ల మీద తిట్ల పురాణంతో పాటు..క్యారెక్టర్‌ను తక్కువ చేసి మాట్లాడారని పలు..ఏపీలోని పలు పోలీస్ స్టేషన్లలో పోసాని, శ్రీరెడ్డిపై కేసులు నమోదయ్యాయి. కొన్ని కేసుల్లో శ్రీరెడ్డికి ముందస్తు బెయిల్ వచ్చింది. పోసాని అయితే లేటెస్ట్‌గా నమోదైన కేసులో అరెస్ట్ కావాల్సి వచ్చింది. అయితే పవన్‌నుద్దేశించి పోసాని దారుణమైన పదజాలంతో పరుషంగా మాట్లాడారని వాదిస్తోంది జనసేన. వ్యక్తిగతంగా పవన్‌ను తిట్టిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు జనసైనికులు. పవన్ ప్రెజర్ వల్లే పోసాని చుట్టూ ఉచ్చు బిగిసిందని..ఇక నెక్ట్ శ్రీరెడ్డి కార్నర్ అయిపోవడం పక్కా అన్న ప్రచారం జరుగుతోంది. ఇక డైరెక్టర్ ఆర్జీవీ ఇప్పటికే పోలీస్ విచారణకు హాజరయ్యారు. కేసులు కూడా ఫేస్ చేస్తున్నారు. ఆయన కూడా పవన్‌పై వెటకారంగా మాట్లాడటం, ట్వీట్లు చేయడం వంటివి మర్చిపోలేమంటున్నారు జనసైనికులు. ఆర్జీవీని కూడా అరెస్ట్ చేయాల్సిందేనన్న డిమాండ్లు వ్యక్తం చేస్తున్నారు. అయితే పోసాని అరెస్ట్ నేపథ్యంలో ఇక టీడీపీ క్యాడర్ డిమాండ్లలో భాగంగా మిలిగిలిపోయింది శ్రీరెడ్డి, ఆర్జీవీ ఇద్దరే. పొలిటికల్ లీడర్లలో వంశీ అరెస్ట్ అయిపోయింది. ఇక కొడాలినాని వంతు మాత్రమే మిగిలి ఉందంటున్నారు. రెడ్‌బుక్ అమలులో భాగంగానే పోసానిని అరెస్ట్ చేశారని..ఈ కక్ష పూరిత అరెస్ట్‌లను ఏపీ ప్రజలు గమనిస్తున్నారని వైసీపీ అంటుంటే..చట్టప్రకారమే అరెస్టులు జరుగుతున్నాయని టీడీపీ అంటోంది. అధర్మంగా, దుర్మార్గంగా వ్యవహరించిన ప్రతి ఒక్కరినీ ధర్మం శిక్షిస్తుందని అంటున్నారు తెలుగు తమ్ముళ్లు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్‌తో పాటు వారి కుటుంబంలోని ఆడబిడ్డలను కూడా పోసాని ఇష్టం వచ్చినట్టు మాట్లాడారని మండిపడుతున్నారు. నోరుంది కదా అని నీచంగా వాగేవాళ్లకు ఏ గతి పడుతుందనేందుకు పోసాని కృష్ణమురళి అరెస్టే నిదర్శనమన్నారు మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి. ఇదంతా సరే కానీ?ఒక డైరెక్టర్‌ను మాత్రం ఇంకా బొక్కలో వేయకుండా వదిలిపెట్టడంపై ప్రజలందరూ అసంతృప్తితో ఉన్నారంటున్నారు సోమిరెడ్డి. ఆయన ఇండైరెక్టుగా ఆర్జీవీని టార్గెట్ చేయడం ఆసక్తికరంగా మారింది. అప్పట్లో అడ్డగోలుగా మాట్లాడిన ఏ ఒక్కరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదంటున్నారు టీడీపీ నేతలు. పోనీలే అని ప్రభుత్వ పెద్దలు వదిలేద్దామనుకున్నా..క్యాడర్, లీడర్ల మాత్రం అస్సలు ఊరుకోవట్లేదట. దీంతో సినీ గ్లామర్‌తో రెచ్చిపోయిన మరో ఇద్దరు వైసీపీ సింపథైజర్స్‌తో పాటు ఓ కీలక నేత అరెస్ట్ ఎపిసోడ్ కూడా ఉంటుందని అంటున్నారు. కాకపోతే కాస్త ముందు వెనుక..కానీ టైమ్ చూసి వరుసపెట్టి అందరినీ బొక్కలో వేయడం పక్కా అని చెప్పుకొస్తున్నారు.

# ఎండోమెంట్స్ పరిధిలోకి భాగ్యలక్ష్మి టెంపుల్



హైదరాబాద్, ఫిబ్రవరి 28, (న్యూస్ పల్స్)

పాతబస్తీలోని ఛార్మినార్‌ను ఆనుకుని ఉన్న భాగ్యలక్ష్మి ఆలయం అంటే తెలుగు రాష్ట్రాల్లో ప్రతీ హిందువుకూ ఓ సెంటిమెంట్. మైనార్టీలు అధికంగా ఉన్న ప్రాంతంలో ఏర్పాటైన ఆలయం కావడం వల్లనో, లేక కోరిన కోర్కెలు తీర్చే మహిమగల దేవతగా పేరొందడం వల్లనో, భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయం దర్శానికి నిత్యం భక్తులు భారీగా తరలివస్తుంటారు. అంతేకాదు బిజెపి కేంద్ర పెద్దలు అమిత్ షా, నడ్డా వంటి కీలక నేతలు సైతం హైదరాబాద్ వచ్చారంటే తప్పకుండా ఛార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకోకుండా వెళ్లరు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం బిజెపి నేతలకు ఆనవాయితీగా వస్తోంది. అంతేకాదు ఇటీవల కాలంలో పొలిటికల్ పార్టీల మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లకు, ప్రమాణాలకు భాగ్యలక్ష్మి ఆలయం వేదికగా మారింది. అంతలా హిందువుల సెంటిమెంట్ ఈ ఆలయంతో పెనవేసుకుని ఉంది. హిందూ, ముస్లింల ఐక్యతతోపాటు, మత విధ్వేషాలు చెలరేగకుండా చూడాల్సిన సున్నితమైన ప్రదేశం కూడా ఈ భాగ్యలక్ష్మి ఆలయం. ఇంతలా ప్రధాన్యత ఉన్న భాగ్యలక్ష్మి ఆలయం తాజాగా దేవాదాయశాఖ ఆధీనంలోకి వెళ్లనుంది. ఇకపై హైదరాబాద్ పాతబస్తీలో చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయ నిర్వహణ దేవాదాయశాఖ పరిధిలోకి రానుంది. ఈ మేరకు దేవాదాయ శాఖను ట్రైబ్యూనల్ ఆదేశిస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. భాగ్యలక్ష్మి ఆలయ చరిత్ర గురించి మాట్లడుకుంటే..1960 సంవత్సరంలో చార్మినార్ వద్దనున్న ఈ అమ్మవారి ఆలయ పరిధిలో బస్సు ప్రమాదం జరగడంతో అమ్మవారి విగ్రహం కూలిపోయింది. స్థానిక భక్తులు విరాళాలు సేకరించి అమ్మవారి విగ్రహాన్ని తిరిగి ప్రతిష్టించారు. అంతకుముందు పోచమ్మ పేరుతో ఉన్న అమ్మవారి పేరును అప్పటి నుంచి భాగ్యలక్ష్మి అమ్మవారిగా మార్చారు. అలా నాటి నుంచి ఆలయ నిర్వహణ బాధ్యతలు చూసే మహంత్ రామ్‌చంద్ర దాసు, ఉత్తరప్రదేశ్‌కు చెందిన రాజ్ మోహన్ దాసు అనే వ్యక్తిని పూజారిగా నియమించారు. టెంపుల్ ట్రస్టీ మీద గతంలో ఉన్న సుప్రీంకోర్టు తీర్పు కారణంగా హెరిడెటరీ ట్రస్టీ ఆర్డర్స్‌తో ఆలయాన్ని తన ఆధీనంలోకి తీసుకొని ఆదాయాన్ని రాజ్ మోహన్‌దాసు ఒక్కరే అనుభవిస్తూ వచ్చారు. దీనిపై మహంత్ రామ్‌చంద్ర దాసు కుమార్తె భాగ్యలక్ష్మి ఆలయం అజామాయిషీ చేస్తున్న వారిపై కోర్టును ఆశ్రయించారు. కోట్లాది రూపాయాల ఆలయ నిధులను ప్రస్తుత నిర్వహకులు దుర్వినియోగం చేస్తున్నట్టు సాక్షాధారాలను కూడా ట్రైబ్యూనల్ దృష్టికి తీసుకెళ్లడంతో భాగ్యలక్ష్మి ఆలయాన్ని దేవాదాయ శాఖకు అప్పగించాలని తాజాగా తీర్పు ఇచ్చినట్టు దేవాదాయశాఖ అధికార వర్గాల సమాచారం. ప్రస్తుతం ఉన్న భాగ్యలక్ష్మి ఆలయ నిర్వహణ బాధ్యతను మహంత్ మనోహర్ దాసు, మహంత్ రామ్‌చంద్రదాసు నుంచి దేవాదాయ శాఖ స్వాధీనం చేసుకోనుంది.


1960 దశకం నుంచి వీరు ఆలయ నిర్వహణ భాధ్యతలు చూస్తున్నారు. ఇప్పుడు నిర్వహణ బాధ్యతలను దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకువచ్చేందుకు ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ ఆలయానికి తక్షణమే ఈఓను నియమించి ఆలయంలో ఎటువంటి అవకతవకలులేకుండా , అభివృద్దిలో ముందుకు తీసుకు వెళ్ళాలని దేవాదాయ శాఖ కమిషనర్‌ను ట్రైబ్యునల్ ఆదేశించింది. ఈ ఆలయ ఆదాయాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్న ఫిర్యాదులపై కోర్టు విచారణ అనంతరం ఈ ఆదేశాలు జారీ అయినట్టు ఆలయ వర్గాలు తెలిపాయి. అంతేకాదు ఇప్పటి వరకూ ఆలయ ఆదాయం, ఖర్చులు ఇతర వివరాలను సేకరించడంతోపాటు భక్తుల విరాళాలు, నిధుల దుర్వినియోగంపై విచారణ జరపడంతోపాటు, ఒకవేళ అవకతవకలు జరిగితే తగిన చర్యలు తీసుకోవాలని ట్రైబ్యునల్ ఆదేశించినట్లు తెలుస్తోంది.

# అయోమయం గందరగోళం

- కొందరి పేర్లు గల్లంతు మరికొందరివి తప్పుడు అడ్రస్ లు
- అడ్రస్ లు దొరకడం లేదంటూ చేతులెత్తేసిన బీ ఎల్ ఓలు
- అధికారుల పర్యవేక్షణ లోపం ఏంట్రీలో నిర్లక్ష్యం
- ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల ఆగచాట్లు

పెద్దపల్లి ప్రతినిధి:

అయోమయం గందరగోళం మధ్యన ఉదయం 8 గంటలకు ఎమ్మెల్సీ పట్టభద్రులు, టీచర్ల ఎన్నికలు ప్రశాంతంగా ప్రారంభమైన అధికారుల నిర్లక్ష్యంతో కొత్తగా తమ పేర్లు నమోదు చేసుకున్న వారు, పాత పట్టభద్రుల ఎన్రోల్మెంట్ విషయంలో పలు లోపాలు స్పష్టంగా కనిపించాయి. ఇందులో కొందరి పేర్లు గల్లంతు కాగా మరికొందరివి తప్పుడు అడ్రస్ లతో నమోదు చేయడం గమనార్హం. దీంతో అడ్రస్ లు దొరకడం లేదంటూ బీ ఎల్ ఓలు చేతులెత్తేశారు. ఫోన్ ద్వారా అడ్రస్ లు వాకబు చేసుకోగా అమర్ నగర్ కు చెందిన ఓ పట్టభద్రుని అడ్రస్ సుభాష్ నగర్ లోని మరో అడ్రస్ పేరు మీద రావడం విశేషం. మరి కొందరి అసలు ఓటరుగా నమోదు చేయనే లేదు. బీఎల్ ఓ లు కూడా రేపు పోలింగ్ ఉందనగా మరునటి రోజు పోలింగ్ చిట్టీలు పంపిణి చేయడం కొసమెరుపు. పట్టభద్రులకు ఆయా అభ్యర్థుల నుండి దండిగా ఫోన్ లు, మెసేజ్ లు వచ్చినా పోలింగ్ చిట్టీలు రాకపోవడంతో సదరు ఓటర్లు కూడా పట్టనట్లుగా వ్యవహారించారు. మూడు నెలల ముందు నుండేజిల్లా కలెక్టర్ సమిక్షా సమావేశాలుఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన మూడు నెలల ముందు నుండే జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి కోయ శ్రీహర్ష పలు శాఖల అధికారులు, సిబ్బందితో నిత్యం సమిక్షలు, సమావేశా లు నిర్వహించడం గమనార్హం. ఎక్కడ ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని అధికారులకు పలు మార్లు ఆదేశాలు జారీ చేశారు. కొత్త ఓటర్ల నమోదుపై కూడా ఆయా నమోదు కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు చేపట్టినా, అధికారుల నిర్లక్ష్యం మూలం గా తూతు మంత్రంగానే చేశారు. పేర్ల నమోదు



మొదలుకొని, అడ్రస్ ల వరకు అంతా తప్పుల తడకనే. ఇక బీఎల్ ఓ ల విషయమైతే మరీ అద్వానంగా మారింది. కరెక్ట్ అడ్రస్ లు ఉన్న వారికి ఫోన్ లు చేసి వారి వద్దకే పిలిపించు కొని ఓటరు చిట్టీలు అందిం చారు. మీ ఇష్టం ఉంటే వచ్చి తీసుకెళ్లండి అనే తరహాలో ఓటర్లతో సంభాసించడం కూడా అధికారుల నిర్లక్ష్యాన్ని చూపిస్తున్నది. జిల్లాలో దాదాపు 31 వేల గ్రాడ్యుయేట్ ఓటర్స్, 1100 మంది టీచర్ ఓటర్స్ ఉన్నారు. ఎన్నికల భాద్యతలు తీసుకున్న అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయడం మరిచి పోయారు. అక్కడ అడ్రస్ ల నమోదు, ఇక్కడ బీఎల్ ఓల పనితీరుపై పలువురు పట్టభద్రులు ఆగ్రహం వ్యక్తం చేయడం పలు పోలింగ్ కేంద్రాల వద్ద కనిపించింది. దీనిపై జిల్లా ఎన్నికల అధికారులు దృష్టి సారించా లని పలువురు పట్టభద్రులు కోరుతున్నారు.

ఇప్పుడే ఇలా ఉంటే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల పరిస్థితి ఎలా ఉంటుందోనని పలువు రు చర్చించుకోవడం కనిపించింది. కాంగ్రెస్ నుండి ఓటుకు రూ. 1500 అంటూ జోరుగా ప్రచారంకాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేయించే బాధ్యతను ఆయా వార్డుల మాజీ కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జిలకు అప్పగించా రు. ఇక వారి వద్ద ఉన్న డేటా మేరకు సదరు ఓటరుకు రూ. 1500 పంచినట్లుగా విశ్వసనీయ సమాచారం. అయితే పలువురు అడ్రస్ లు తప్పుగా నమోదు కావడం, మరో వార్డుకు వెళ్లడంతో సదరు ఇంచార్జ్ లకు డబ్బుల పంపిణి విషయంలో తలనొప్పి గా మారిందనే ప్రచారం జోరుగా సాగింది. పలువురు పట్టభద్రులకు ఫోన్ ద్వారా పిలిచి డబ్బులు ఇచ్చారని, మరికొందరు తమ పేర్లు లిస్టులో లేదంటూ, ఆయా ఇంచార్జిలను కలవండంటూ చేతులు దులుపుకోవడం గమనార్హం. ఇక గ్రామాల్లో పట్టభద్రులకు రూ. వెయ్యి చొప్పున పంపిణి చేయగా, మరి కొంతమందికి రూ. 2 నుంచి రూ. 4 వేల వరకు పంపిణి చేసినట్లు జోరుగా ప్రచారాలు సాగాయి. డబ్బులు పంచుతున్నా రంటూ బీజేపీ నాయకుల ఆందోళనజూలపల్లి మండల కేంద్రంలో గురువారం జరగిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రం వద్ద కాంగ్రెస్ నాయకులు ఓటర్లకు డబ్బులు పంచుతున్నారంటూ బీజేపీ నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు గొట్టేముక్కల సురేష్ రెడ్డి పోలీసులతో వాగ్వాదానికి దిగారు. స్థానిక పోలీసులు వారికి మద్దతుగా ఉన్నారంటూ ఏసీపీకి ఫోన్ లో ఫిర్యాదు చేశారు. పోలింగ్ చిట్టీలు పంచుతున్న నాయకుల జేబులు పరిశీలించండి అంటూ పోలీసులు మీద సురేష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలుఉదయం 8 గంటలకు ప్రాంభమైన ఎమ్మెల్సీ ఎన్నికలు అధికారుల పర్యవేక్షణలో ప్రశాంతంగా జరిగాయి. రామ గుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు జిల్లాలో డిసిపీ చేతన ఆధ్వర్యంలో ఏసీపీ గజ్జి కృష్ణ పర్యవేక్షణలో భారీ బందోబస్తే మధ్యన టీచర్లు, పట్టభద్రుల ఎన్నికల్లో ఓటర్లు ఓట్లు వేశారు. కాగా ఉదయం 10 గంటల వరకు గ్రాడ్యుయేట్స్ ఎన్నికల లో పురుషులు 1467 మంది, మహిళలు 621 మొత్తం 2088 మంది ఓటర్లు అనగా 6.73 శాతం, టీచర్స్ ఎన్నికలలో పురుషులు 100 మంది, మహిళలు 52 మొత్తం 152 మంది ఓటర్లు అనగా 13.68 శాతం పోలింగ్ జరిగింది. కాగా పోలింగ్ ముగిసే సమయానికి పట్టభద్రులు 68 శాతం వరకు తమ ఓటు హక్కును వినియో గించుకున్నారు. మొత్తంగా ఎన్నికలు సజావుగా జరగడం పట్ల అధికారులు ఊపిరి పీల్చుకున్నారు....

# నార్సింగి దగ్గర కొత్త ఎగ్జిట్

హైదరాబాద్, ఫిబ్రవరి 28, ( హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులను తగ్గించడానికి ఓఆర్ఆర్‌ను నిర్మించారు. ఇప్పుడు ఔటర్ పైనా ట్రాఫిక్ తిప్పలు తప్పడం లేదు. వాహనాల రాకపోకలు భారీగా పెరిగాయి. ఈ నేపథ్యంలో రద్దీని తగ్గించడానికి హెచ్ఎండీఏ కీలక నిర్ణయం తీసుకుంది. కొత్తగా ఎగ్జిట్ పాయింట్‌ను నిర్మిస్తోంది. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై వాహనాల రద్దీ రోజురోజుకూ పెరుగుతోంది. అటు ఓఆర్ఆర్ అవతల వెస్టర్న్ హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. దీంతో వాహనాల రాకపోకలు భారీగా పెరిగాయి. ఫలితంగా ట్రాఫిక్ కష్టాలు పెరుగుతున్నాయి. ఈ కష్టాలను తగ్గించడానికి హెచ్ఎండీఏ కీలక నిర్ణయం తీసుకుంది. నానక్‌రామ్‌గూడ ఇంటర్ ఛేంజ్ వద్ద ట్రాఫిక్ ఇబ్బందులను తగ్గించే ప్రయత్నం చేస్తోంది. వాహనాల రద్దీని తగ్గించడానికి కొత్త ఎగ్జిట్‌ను నిర్మిస్తున్నారు. సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు చేసిన సూచనల ప్రకారం.. నానక్‌రామ్‌గూడ ఇంటర్ ఛేంజ్ దాటిన తర్వాత, నార్సింగి టోల్ ప్లాజా ముందు కొత్త ఎగ్జిట్‌ను నిర్మిస్తున్నారు. దీని నిర్మాణం దాదాపు 90 శాతం పూర్తయింది, మార్చిలో దీనిని ప్రారంభించాలని హెచ్ఎండీఏ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కొత్త ఎగ్జిట్ లక్ష్యం రద్దీని తగ్గించడం అని అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా గచ్చిబౌలి నుండి నార్సింగి వరకు ఉన్న మార్గంలో.. నార్సింగి ఇంటర్ ఛేంజ్ రోటరీ దగ్గర తరచుగా ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయి. అటు కోకాపేట వద్ద కూడా అదే పరిస్థితి ఉంది. అక్కడ కూడా వాహనాల రద్దీని తగ్గించేలా నిర్మాణాలు చేపడుతున్నారు. జూలై 2023లో నార్సింగి ఇంటర్ ఛేంజ్‌ను ప్రారంభించారు. దీనిద్వారా ప్రయాణం సులభమైంది. వేలాది మంది ప్రయాణికులకు ఉపశమనం కలిగించింది. ఇది నార్సింగి, మంచిరేవుల, గండిపేట వంటి ప్రాంతాలను కలుపే కీలక జోన్‌గా మారింది. మరోవైపు విమానాశ్రయం, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ వంటి ప్రాంతాలకు కూడా ఇక్కడి నుంచి తొందరగా చేరుకోవచ్చు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు భారతదేశంలోని పొడవైన రింగ్ రోడ్లలో ఒకటి. ఇది 8 లేన్ల రహదారి. హైదరాబాద్ నగరం చుట్టూ 158 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. ఈ రహదారి నిర్మాణానికి సుమారు రూ. 6,696 కోట్లు ఖర్చు అయింది. 2012 డిసెంబర్‌లో దీన్ని ప్రారంభించారు. ఇది నగర శివార్లలోని ప్రాంతాలకు మెరుగైన కనెక్టివిటీని అందిస్తుంది. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి ప్రయాణ సమయాన్ని తగ్గిస్తుంది. ఔటర్ రింగ్ రోడ్డు హైదరాబాద్ నగర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోంది.

# దేశంలో రోల్ మోడల్ గా తెలంగాణ జైళ్లలో చేపట్టిన సంస్కరణలు

హైదరాబాద్ ఫిబ్రవరి 28

తెలంగాణ జైళ్లలో చేపట్టిన సంస్కరణలు దేశంలోనే రోల్ మోడల్ గా నిలుస్తున్నాయని తెలంగాణ పోలీస్ రిక్రూట్ మెంట్ చైర్మన్. పోలీస్ అకాడమీ డైరెక్టర్ వి. వి. శ్రీనివాస్ రావు. అన్నారు. చంచల్ గూడ సికా హాల్ లో కేంద్ర హోం మంత్రిత్వశాఖ ఏర్పాటుచేసిన ఇంటర్–ఆపరబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టమ్ (ఎఅమా) జైళ్ల శాఖ ఆధునికీకరణ పథకంలో భాగంగా రాష్ట్రంలోని అన్ని జైళ్లకు హై టెక్నాలజీ ఎలక్ట్రానిక్ పరికరాలను . జైళ్ల శాఖ డిజి సౌమ్య మిశ్రాతో కలిసి పోలీస్ అకాడమీ డైరెక్టర్ . శ్రీనివాస్ రావు పంపిణీ చేశారు. ఐసీజేఎస్ ద్వారా క్రిమినల్ జస్టిస్ యొక్క ప్రధాన స్తంభాలైన పోలీస్ , కోర్టులు , జైళ్లు , ఫోరెన్సిక్ ల్యాబ్ మరియు ప్రాసిక్యూషన్ లను ఏకీకృతం చేయడం ద్వారా న్యాయ పంపిణీ వ్యవస్థను మరింత సమర్థవంతంగా చేయవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో జైళ్ల శాఖ ఐజీ రాజేష్. డీఐజి లు డాక్టర్ శ్రీనివాస్. సంపత్. జైలు అధికారులు నవాబ్, శివకుమార్ గౌడ్, రామచందర్, లక్ష్మి శ్రీనాథ్, సికా ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# 19 3 సీట్ల కోసం 10 మంది పోటీ

వరంగల్, ఫిబ్రవరి 28 తెలంగాణ కాంగ్రెస్‌లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ సీటు రేసు ఇంట్రెస్టింగ్‌గా మారింది. అసెంబ్లీలో సంఖ్యాబలం ఆధారంగా నాలుగు ఎమ్మెల్సీ సీట్లు కాంగ్రెస్‌కు దక్కే ఛాన్స్ ఉంది. వీటిలో ఒకటి మిత్రపక్షాలైన సీపీఐ లేదా ఎంఐఎంకు ఇవ్వాలని డిసైడ్ అయిందట కాంగ్రెస్ పార్టీ. ఇక మిగిలిన మూడు సీట్లకు పదుల సంఖ్యలో ఆశావహులు ఉన్నప్పటికీ..ఎవరికి ఛాన్స్ ఇవ్వాలనే దానిపై హస్తం పార్టీ పెద్దలు ఒక స్పష్టతకు వచ్చినట్లు టాక్ నడుస్తోంది. సామాజిక సమీకరణాల ఆధారంగా మూడు సీట్లను భర్తీ చేయబోతున్నారట. ఇందులో ఒకటి మాత్రం గన్ షాట్‌గా అద్దంకి దయాకర్‌కు దక్కనున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అద్దంకి దయాకర్‌కు ఇప్పటికే రెండు, మూడు సార్లు అవకాశాలు మిస్ కావడంతో ఈ సారి ఆయనకు బెర్త్ పక్కా అన్న చర్చ కాంగ్రెస్ పార్టీలో నడుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో సీటు దక్కకున్నా..పార్లమెంట్ ఎన్నికల్లో సీటు రాకున్నా..ఆఖరికి ఒకసారి ఎమ్మెల్సీ ఛాన్స్ మిస్ అయినా..అద్దంకి పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉన్నారు. అందుకే ఈ సారి అద్దంకి దయాకర్‌కు ఎట్టి పరిస్థితిల్లో చాన్స్ ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి గట్టి పట్టుబడుతున్నట్లు పార్టీ వర్గాల టాక్. ఇక రెండో ఎమ్మెల్సీ సీటును సీఎం రేవంత్ పొలిటికల్ అడ్వైజర్ వేం నరేందర్ రెడ్డికి దక్కే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వేం నరేందర్ రెడ్డి సీఎంకు పొలిటికల్ వ్యవహారాల్లో చేదోడు వాదోడుగా నిలుస్తున్నారు. గతంలో టీడీపీలో ఉన్నప్పుడు కూడా వేంకు ఎమ్మెల్సీ సీటు కోసం రేవంత్ రెడ్డి ప్రయత్నం చేశారు. ఈ సారి పార్టీ తరఫున అవకాశం ఉంది కాబట్టి వేం నరేందర్ రెడ్డికి ఇప్పించుకోవాలని చూస్తున్నారట. అయితే వేంను రాజ్యసభ పంపించాలని గతంలో భావించారు. ఆయన మాత్రం ఢిల్లీ వెళ్లేందుకు ఇంట్రెస్ట్ చూపడం లేదట. దీంతో వేం నరేందర్‌రెడ్డికి ఎమ్మెల్సీ ఇచ్చి స్టేట్ పాలిటిక్స్‌లో ఆయన సేవలను వాడుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారట. కాంగ్రెస్‌కు దక్కే మూడో సీటు కచ్చితంగా మహిళకే ఇవ్వాలని పార్టీ డిసైడ్ అయిందట. ఖమ్మం జిల్లా వైరాకు చెందిన విజయా భాయి, రంగారెడ్డి జిల్లా మహేశ్వరంకు చెందిన పారిజాత నర్సింహారెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు, మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద, ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ బండ్రు శోభారాణి వంటి నేతలు ఎమ్మెల్సీ రేసులో ఉన్నారు. కానీ ఎస్టీ సామాజికవర్గానికి చెందిన విజయా భాయి..రెడ్డి సామాజిక వర్గానికి చెందిన పారిజాత నర్సింహారెడ్డిలో ఒకరికి చాన్స్ ఇవ్వొచ్చంటున్నారు. అయితే రాజ్యసభ సీట్లలో ఇప్పటికే మిగతా సామాజిక వర్గాలకు ఛాన్స్ ఇచ్చారు. దాంతో ఎమ్మెల్సీగా రెడ్డి సామాజికవర్గం నేతకు అవకాశం కల్పించాలని భావిస్తున్నారట. ఏదైనా అనివార్య కారణాలతో వేం నరేందర్‌రెడ్డికి చాన్స్ మిస్ అయితే పారిజాత నర్సింహారెడ్డికి బెర్త్ దక్కనుందంటున్నారు. అదే జరిగితే మరోసీటు బీసీ నేతకు దక్కవచ్చు. ఏదేమైనా మూడు ఎమ్మెల్సీల్లో ఒకటి అద్దంకి దయాకర్ పోగా మిగిలిన రెండింటిలో..వేం నరేందర్‌రెడ్డి, విజయాబాయ్, పారిజాత నర్సింహారెడ్డిలలో ఎవరికి అదృష్టం దక్కనుందనేది చర్చనీయాంశంగా మారింది.

ఈ సారైనా పోటీ చేస్తారా

తెలంగాణ మళ్లీ పొలిటికల్ హీట్ మొదలైంది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించింది ఎన్నికల సంఘం. దీంతో తెలంగాణలో ఐదు సీట్లకు ఎన్నికలు జరగనున్నాయి. అన్నింటినీ అధికార పార్టీ దక్కించుకుంటుందా? కారుకి ఏమైనా ఛాన్స్ ఇస్తుందా? ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి ఎత్తులకు కేసీఆర్ చిత్తవుతారా? పొలిటికల్ సర్కిల్స్‌లో దీనిపై చర్చ జోరుగా సాగుతోంది. ఎమ్మెల్సీ ఎన్నికలపై ప్రధాన రాజకీయ పార్టీలు ఫోకస్ చేశాయి. దీనికి కావల్సిన సంఖ్యా బలం బీజేపీ వద్ద లేదు. దీంతో అధికార కాంగ్రెస్ –బీఆర్ఎస్ మధ్య పోటీ షురూ అయ్యింది. ఎమ్మెల్యే కోటా నుంచి ఎమ్మెల్సీ ఎన్నిక కావడంతో అధికార పార్టీ నుంచి చాలామంది నేతలు ఆశలు పెట్టుకున్నారు. తమకు తెలిసిన వారి ద్వారా లాబీయింగ్ చేసే ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు.

తెలంగాణలో ఎమ్మెల్సీల పదవీకాలం మార్చి 29తో ముగియనుంది. వారిలో మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, శేరి సుభాష్ రెడ్డి, మల్లేశం, మిర్జా రియాజుల్ హసన్ ఉన్నారు. వీరిలో బీఆర్ఎస్ నుంచి ఎన్నికైన మల్లేశం గతేడాది అధికార పార్టీలో చేరిపోయారు. ఇక రియాజుల్ హాసన్ మజ్లిస్ నేత. మిగిలిన వారంతా బీఆర్ఎస్‌కి చెందిన నేతలే ఉన్నారు. ఎమ్మెల్యేల సంఖ్యా బలాన్ని ఒక్కసారి పరిశీలిస్తే.. అధిక సీట్లు అధికార కాంగ్రెస్ పార్టీ సొంతం చేసుకోనుంది. ఒక్క స్థానం ప్రతిపక్ష బీఆర్ఎస్ దక్కించుకునే అవకాశం ఉన్నట్లు కనిపిస్తోంది. తమ స్థానాన్ని తమకే ఇవ్వాలని మజ్లిస్ పట్టుబడితే ఆ మేరకు కాంగ్రెస్ పార్టీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి. ఇక ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించి అధికార పార్టీ నుంచి పలువురు పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. రెడ్డి సామాజికవర్గం నుంచి జీవన్‌రెడ్డి, జగ్గారెడ్డి, సామ రామ్మోహన్‌రెడ్డి పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. కమ్మ సామాజికవర్గం నుంచి కుసుమ కుమార్, ముదిరాజ్ సామాజికవర్గం నుంచి సునీతారావు పేరు ఉన్నాయి. బీసీ సామాజికవర్గం నుంచి మధుయాష్కీ, చరణ్ కౌశిక్ యాదవ్, అంజన్‌కుమార్ యాదవ్, వజ్రేష్ యాదవ్ పేర్లు బయటకు వచ్చాయి. మైనారిటీ నుండి ఫహీం ఖురేషి, అజారుద్దీన్, షబ్బీర్ అలీ, ఫిరోజ్‌ఖాన్ ఉన్నట్లు తెలుస్తోంది. ఎస్సీ సామాజికవర్గం నుంచి సంపత్ కుమార్, అద్దంకి దయాకర్, ఎస్టీ సామాజికవర్గం నుంచి బెల్లయ్య నాయక్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ఉన్నారు. అంతా అనుకూలిస్తే కేవలం మూడు లేదా నాలుగు వర్గాల ఒకొక్కరి పేరు మాత్రమే ఫైనల్ కానుంది. ఇక బీఆర్ఎస్ విషయానికొద్దాం. 10 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారిపోయారు. వారితో కలుపుకుని బీఆర్ఎస్ సంఖ్య 38 మందికి చేరుకోనుంది. పార్టీని వీడిన వారంతా అధికార పార్టీకి మద్దతు ఇవ్వడం ఖాయం. ఎందుకంటే మారిన పది మంది ఎమ్మెల్యేలపై ఇప్పటికే కారు పార్టీ సుప్రీంకోర్టు తలుపు తట్టింది. ఈ క్రమంలో ఒక్క ఎమ్మెల్సీ స్థానానికే పరిమితం కానుంది. అలాకాకుండా రెండో స్థానానికి మరొక అభ్యర్థిని రంగంలోకి దించుకుందా? అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఈ విషయంలో కేసీఆర్ వ్యవహారశైలి ఎలా ఉండబోతోంది? ఒకవేళ ఒక్క సీటు ఎవరికి ఇవ్వనున్నారు? బీసీలకు ప్రయార్టీ ఇస్తారా? సత్యవతి రాథోడ్‌కు మళ్లీ ఛాన్స్ ఇస్తారా? కేసీఆర్ మదిలో ఏముందో ఎవరికి ఎరుక.

===============

# 8 మంది ప్రాణాలపై ఆశ లేనట్టేనా

మహబూబ్ నగర్, ఫిబ్రవరి 28,

శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగంలో పనులు నిర్వహిస్తుండగా గత శనివారం ఉదయం సొరంగం పైకప్పు కూలిపోయిన విషయం తెలిసిందే. ప్రమాదం సమయంలో యాభై మంది వరకు కార్మికులు అందులో పనిచేస్తుండగా.. అధికారులు వెంటనే సహాయక చర్యలు చేపట్టి వారిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. అయితే, వారిలో గురుప్రీత్ సింగ్, సన్నీ సింగ్, మనోజ్ కుమార్, శ్రీనివాస్, సందీప్ సాహూ, అనుజ్ సాహూ, సంతోశ్ సాహూ, జక్తాజస్ అనే ఎనిమిది మంది టన్నెల్ లోనే చిక్కుకని పోయారు. వారిని బయటకు తీసుకొచ్చేందుకు ఆరు రోజులుగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్ టీం, ర్యాట్ హోల్ మైనర్స్ చెప్తున్న దాని ప్రకారం.. టన్నెల్ చివరి భాగంలో పరిస్థితులు అత్యంత భయానకంగా ఉన్నాయి. ఎటు చూసినా మట్టి, బురద, శిథిలాలే తప్ప ఆ ఎనిమిది మంది జాడ కనిపించలేదు. పైకప్పు కూలిన ప్రాంతం నుంచి టన్నెల్ 500 మీటర్ల వరకు మట్టి, బురద నీటితో ఊబిలా మారింది. టన్నెల్ ఎత్తు 10.2 మీటర్లు కాగా.. ప్రమాదం జరిగిన ప్రాంతంలో దాదాపు 9.2 మీటర్ల ఎత్తులో మట్టి దిబ్బలు ఉన్నాయి. ప్రమాదంలో గల్లంతైన ఎనిమిది మంది చనిపోయి టన్నెల్ మిషన్ చుట్టూ బురదలో కూరుకుపోయి ఉంటారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇదిలా ఉంటే.. కూలిన ప్రాంతంలో శిథిలాలను, మట్టిని తొలగిస్తే పైనుంచి మరింత మట్టి కూలే ప్రమాదం ఉందని రెస్క్యూ సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం అక్కడ పరిస్థితి భయానకరంగా ఉంది. గంటకు కనీసం 5వేల నుంచి 10వేల లీటర్ల వరకు నీరు వస్తుండటంతో రెస్క్యూ చేపట్టడం అతిపెద్ద సవాలుగా మారింది. నీటిని పవర్ ఫుల్ మోటార్లతో తోడేస్తున్నా ఊబిలా మారిన బురదను తొలగించే పరిస్థితి కనిపించడం లేదు. ఈ టన్నెల్ లోపల ఆక్సిజన్ కూడా అందడం లేదని, ఊపిరి తీసుకోవడమూ కష్టమవుతోందని సిబ్బంది చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో టన్నెల్ లో గల్లంతైన వారు ప్రాణాలతో బయటపడే ఛాన్స్ లేదని అంచనా వేస్తున్నారు.

మరో వైపు టన్నెల్ ప్రమాదంపై ఃఖీూ ఓవరాక్షన్ చేస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫైరయ్యారు. శ్రీశైలం పవర్ ప్లాంట్ ప్రమాదంలో ఆరుగురు వ్యక్తులు చనిపోతే బీఆర్ఎస్ నేతలు ఎందుకు పరామర్శించలేదని మంత్రి ప్రశ్నించారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ఎస్ఎల్‌బీసీ ప్రమాదం జరిగిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. గతంలో కొండగట్టు బస్సు ప్రమాదంలో 62 మంది చనిపోతే.. కనీసం అక్కడకు కేసీఆర్ వెళ్లలేదని మంత్రి అన్నారు. మాసాయిపేటలో చిన్నారులు ప్రాణాలు కోల్పోతే కేసీఆర్ కనీసం అడుగు కదపలేదని చెప్పారు. ఇప్పుడు కావాలనే ప్రభుత్వంపై బురదజల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టన్నెల్‌లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన నిపుణులతో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. కూలిపోయిన మట్టిని త్వరగా త్వరగా తీసివేస్తాం. మూడు రోజుల్లో రెస్క్యూ ఆపరేషన్ పూర్తి అవుతుంది. రెండు మూడు నెలల్లో ఈ టన్నెల్ ప్రాజెక్టు పనులు ప్రారంభించి ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును కంప్లీట్ చేస్తాం. ఈ ఘటనకు ప్రధాన కారణం గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వమే. వాటర్ డివాటరింగ్ కు కనీసం విద్యుత్ ప్రొవైడ్ చేయలేని చేతకానితనం బీఆర్ఎస్ ప్రభుత్వానిది' అని మంత్రి ఫైరయ్యారు. హరీష్ రావు మీ సలహాలు మాకు అవసరం లేదు. మీ కన్నా పెద్ద నిపుణులు టన్నెల్ లో రెస్క్యూ ఆపరేషన్ లో పనిచేస్తున్నారు. తెలంగాణలో జేబులు నింపుకోవడానికి కేసీఆర్ ఇరిగేషన్ శాఖను నాశనం చేశారు. దేవాదుల సీతారాం ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేదు..? ఇవాళ బీఆర్ఎస్ నేతలు హరీష్ రావు, నిరంజన్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి మాట్లాడిన మాటలన్నీ అబద్ధం. ఎస్ఎల్‌బీసీ గ్రావిటీ ద్వారా 30 టీఎంసీల వాటర్ వస్తుంటే కూడా పనులు వదిలిపెట్టి పోయారు. టన్నెల్ ఘటనపై అబద్ధపు మాటలు మాట్లాడటం నేను ఖండిస్తున్నా. ఇష్టం వచ్చినట్లు మాట్లాడడానికి హరీష్ రావుకు సిగ్గుండాలి' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ఎక్కడైనా ఇలాంటి ఘటనలు జరిగితే లోపలికి అనుమతించకుండా నియంత పాలన చేశారు. 1.81 లక్ష కోట్లు ఖర్చుపెట్టి ప్రాజెక్టులన్ని నిరూపయోగంగా మారాయి. పూర్తిగా ఇరిగేషన్ ను నాశనం చేసిన ఘనత కేసిఆర్ దే. గతంలో శ్రీశైలం ఎడమ జల విద్యుత్ కేంద్రం దగ్గర ఇలాంటి ఘటన జరిగితే లోపలికి ఎవరిని అనుమతించలేదు. ఆరోజు ఆ ఘటనను చూడడానికి వెళుతున్న ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డిని మధ్యలోనే అరెస్టు చేశారు. కాళేశ్వరంలో ఆరుగురు చనిపోతే దానికి మీరు ఎవరు జవాబు చెప్పలేదు. పాలమూరు రంగారెడ్డిలో పంపు కూలి ఆరుగురు చనిపోతే కనీసం దీనిపై క్లారిటీ ఇవ్వలేదు. 25 మంది పిల్లలు కేసీఆర్ ఫామ్ దగ్గర చనిపోతే పట్టించుకున్న నాథుడే లేడు' అని మంత్రి చెప్పుకొచ్చారు.

# ప్రభుత్వ పాఠశాలలో సైన్స్ డే వేడుకలు

## పాల్గొన్న డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత

సికింద్రాబాద్..

తార్నాక డివిజన్ లాలాపేట్ గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ లో నేషనల్ సైన్స్ డే వేడుకలు నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథులుగా గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత, టిటియుసి రాష్ట్ర అధ్యక్షుడు శోభన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ స్కూల్లో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ను సందర్శించి, విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను పరిశీలించారు. విద్యార్థుల సృజనాత్మకతను, శ్రద్ధను అభినందించిన ఆమె, విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. అలాగే, నూతన టెక్నాలజీలు, ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) వంటి పురోగతులను అభివృద్ధి చేసి, మన భారతదేశాన్ని మరియు ప్రపంచాన్ని వైజ్ఞానికంగా ముందుకు తీసుకెళ్లే బాధ్యత యువతపై ఉందని ఆమె ప్రస్తావించారు.

# హాట్ హాట్ సీజన్ లో అందాల పోటీలు

హైదరాబాద్, ఫిబ్రవరి 28 ( మిస్ వరల్డ్ పోటీలు అంటే ప్రపంచంలోనే ఓ అరుదైన , అద్వితీయమైన వేడుక. వివిధ దేశాల నుంచి సుందరీమణులు పాల్గొనే ఈ వేడుకలకు ఈసారి తెలంగాణలోని హైదరాబాద్ వేదిక కానుంది. ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురుచూసే ప్రపంచ అందాల పోటీలకు హైదరాబాద్ ఆతిథ్యమివ్వడం అనే మాట వింటుంటేనే హైదరాబాద్ జోష్ పెంచుతుంది. ఒక్కసారి ప్రపంచం దేశాలన్నీ హైదాబాద్ వైపు చూపుతిప్పుకునే ఆ రోజు అతి చేరువలోనే ఉంది. ఈ ఏడాది ప్రతిష్టాత్మక మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్‌లో చెయ్యాలని నిర్వాహకులు ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారు. దీంతో 72వ మిస్ వరల్డ్ పోటీలకు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనున్నది. చారిత్రక, వారసత్వ సంపదను ప్రపంచానికి చాటడానికి తెలంగాణకు ఇదొక గొప్ప అవకాశం కానుంది. తెలంగాణ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటేందుకు అరుదైన ఘట్టం కానుంది. ఈ ఏడాది అందాల పోటీలకు అనువైన ప్రదేశంగా తెలంగాణను ఎంచుకోవడం, అందులోనూ హైదరాబాద్ వంటి మహానగరం ఈ వేడుకులకు సిద్ధమవ్వడం ఈ ప్రభుత్వంలో జరిగే ఓ అద్వితీయం వేడుకగా చెప్పవచ్చు. ఈ ఏడాది మేనెలలో నాలుగు వారాల పాటు జరిగే ఈ పోటీల ప్రారంభ, ముగింపు వేడుకలతోపాటు గ్రాండ్ ఫినాలేను సైతం హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు. ప్రతిష్టాత్మక మిస్ వరల్డ్ ఫెస్టివల్‌లో 120కి పైగా దేశాలు పాల్గొంటాయి. బ్యూటీ విత్ ఎ పర్పస్ అనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ మిస్ వరల్డ్ అందాల పోటీల్లో పాల్గొనే దేశ విదేశాల ప్రతినిధులకు తెలంగాణ స్వాగతం పలకబోతుంది. మే 7 నుంచి ఈ అందాల పోటీలు ప్రారంభం కానున్నాయి. మే 31న గ్రాండ్ ఫినాలే ఉంటుంది. ప్రస్తుత మిస్ వరల్డ్ తర్వాత అందాల సుందరి కిరీటాన్ని ఎవరు ధరిస్తారో గ్రాండ్ ఫినాలే రోజు తేలనుంది. గతంలో న్యూఢిల్లీ, ముంబైలో ప్రపంచ సుందరి పోటీలు నిర్వహించారు. 71వ ఎడిషన్ ముంబైలోనే జరిగింది. ప్రపంచంలోనే అత్యుత్తమ మౌలిక సదుపాయాలున్న హైదరాబాద్ ఇప్పటికే పలు అంతర్జాతీయ వేడుకలకు వేదికైంది. ఐటీ, ఫార్మాసూటికల్, రియల్ ఎస్టేట్ వంటి రంగాల్లో దూసుకెళుతున్న తెలంగాణకు ఈ అవకాశం దక్కడం నిజంగా గర్వించదగ్గ విషయమే. తెలంగాణను పర్యాటకంగా ప్రపంచ పటంలో నిలబెట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు ఇప్పటికే సిద్ధం చేసినట్లు సమాచారం. తెలంగాణ జరూర్ ఆనా నినాదంతో టూరిజం శాఖ దేశ విదేశీ పర్యాటకులను ఇప్పటికే ఆహ్వానాలు పంపుతోంది. గొప్ప చేనేత వారసత్వం, అద్భుతమైన పర్యాటక ప్రదేశాలు, అరుదైన వంటకాలు, విభిన్నమైన కళా వారతస్వమున్న తెలంగాణలో మిస్ వరల్డ్ పోటీలను స్వాగతిస్తున్నామని.. మిస్ వరల్డ్ లిమిటెడ్ చైర్మెన్, సీఈఓ జూలియా మోర్లీ, తెలంగాణ పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ తాజాగా ఓ అధికారిక ప్రకటన విడుదల చేసారు. మిస్ ఇండియా పోటీలు అంటేనే సుందరీమణుల అలరిస్తారు. అందులోనూ మిస్ వరల్డ్ పోటీలు అంటే ఇంక మాటల్లో చెప్పక్కర్లేదు. ఎంత ఆహ్లాదంగా ఉంటుంతో, అంతే స్థాయిలో వివిధ దేశాల యువతుల మధ్య గట్టిపోటీ కూడా సర్వసాధారణం. ఈ పోటీల వేదికగా హైదరాబాద్ బ్రాండ్ వాల్యూని మరింత పెంచడంతోపాటు, ప్రపందేశాల ప్రతినిధులను ఆకట్టుకునేందుకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేసింది తెలంగాణ ప్రభుత్వం.

==============

## కాంగ్రెస్ పార్టీ లో ప్రజాస్వామ్యం ఎక్కువ: మీనాక్షి నటరాజన్

హైదరాబాద్

ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కు కాచిగూడ రైల్వే స్టేషన్ లో కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. పార్టీ ఇన్చార్జిగా నియమితులైన మీనాక్షి నటరాజ్ ఇంచార్జ్ బాధ్యతలతో తొలిసారి నగరానికి వచ్చిన ఆమెకు కాచిగూడ రైల్వే స్టేషన్ లో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌ,డ్ ఇతర పార్టీ నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని రాజ్యాంగ విలువలను పరిరక్షిస్తానని పేర్కొన్నారు. పిసిసి అధ్యక్షుడు , ముఖ్యమంత్రి సహకారంతో తెలంగాణలో పార్టీ బలోపేతం చేస్తామని ఆమె తెలిపారు.

రాహుల్ గాంధీ ఆలోచనలు ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కృషి చేస్తా. మా పార్టీలో అంతర్గత రాజకీయాలు లేవు. కాంగ్రెస్ పార్టీ లో ప్రజాస్వామ్యం ఎక్కువ. పార్టీలో భిన్నాభిప్రాయాలు ఉంటాయి. అందరి అభిప్రాయాలను సముచిత స్థానం ఉంటుంది. పార్టీలో ప్రజాస్వామ్యం ఉంటుంది. సోనియా గాంధీ ఏ ఉద్దేశ్యంతో అయితే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారో దానిని ముందుకు తీసుకువెళతమని అన్నారు.

## నిద్రిస్తున్న వలస కూలీల పైనుంచి దూసుకెళ్లిన ట్రాక్టర్

భద్రాది

ఇంటి స్థలం ప్రక్కన నిద్రిస్తున్న వలస కూలీలపై నుంచి ఇసుక ట్రాక్టర్ వెళ్లిన ఘటన భద్రాది కొత్తగూడెం జిల్లా చెర్ల మండలంలోని దండుపేట కాలనీ లో శుక్రవారం తెల్లవారు



జామున చోటుచేసుకుంది,

ఇంటి నిర్మాణ స్థలంలో నిద్రిస్తున్న వలస కూలీలపై నుంచి ఇసుక ట్రాక్టర్ తీసుకెళ్లడంతో కుంజం సన్ను(18) అక్కడికక్కడే మృతి ఉండగా మరొకరి పరిస్థితి విషమంగాఉంది, బాధితులు చతిస్గడ్ కు చెందిన వారిగా గుర్తించారు. గాయాల పాలైన వ్యక్తిని భద్రాచలం ఏరియా ఆసుపత్రి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కోడి పందేల నిర్వాహకులపై కేసు

సూర్యాపేట

మద్దిరాల మండలం చందుపట్లలో ఓ రైతు వ్యవసాయ భూమిలో గ్రామానికి చెందిన సురేష్, మహేష్, ఊకళ్ళ గ్రామానికి చెందిన లక్ష్మణ్, శ్రీను, పస్తాల గ్రామానికి చెందిన ఎల్లయ్య, నూతనకల్లుకి చెందిన సైదు వెంకట నాగరాజు కొన్నిరోజులగా



కోడి పందేలు నిర్వహిస్తున్నాడు. నాలుగు పందెం కోళ్ళు, 16 కత్తులు, రెండు బైక్ లు, 5సెల్ఫోన్లు, ఆటోతో పాటు రూ. 4800 స్వాధీనం చేసుకుని ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# నెలకు 4 వేల కోట్ల పెంచేది ఎలా....

హైదరాబాద్, ఫిబ్రవరి 28

తెలంగాణ ఆర్థిక కష్టాలను క్లియర్ కట్‌గా బయటపెట్టారు సీఎం రేవంత్. నెలవారీ రాష్ట్రంలో వస్తున్న ఆదాయం ఎంత, దేనికి ఎంత ఖర్చవుతుంది?.. అభివృద్ధి, సంక్షేమానికి నిధులపై మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడారు. తెలంగాణలో ప్రస్తుతం నెలకు 18వేల 500కోట్ల ఆదాయం వస్తుందన్నారు. అయితే.. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కట్టడం, ప్రభుత్య ఉద్యోగుల జీతాలకే ప్రతి నెలా 13వేల కోట్లు ఖర్చవుతుందన్నారు సీఎం. మిగతా ఐదు వేల కోట్లతోనే సంక్షేమం, అభివృద్ధి చేయాలని చెప్పారు. రోజు రోజుకు పెరుగుతున్న ఖర్చులు.. హామీల అమలుకు మరో 4వేల కోట్లు ఉంటే బిందాస్‌గా పనిచేసుకోవచ్చన్నారు సీఎం రేవంత్. తెలంగాణలో మరో 4వేల కోట్ల ఆదాయం పెంచేందుకే తాము కసరత్తు చేస్తున్నామంటున్నారు సీఎం రేవంత్. జీఎస్టీ వసూళ్లు, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ వసూళ్లు మొన్నటి వరకు కాస్త నెమ్మదించినా.. ఈ ఏడాది నుంచి వాటిపై పూర్తిస్థాయిలో ఫోకస్ పెట్టడంతో వసూళ్లు పెరిగాయి. అలాగే ప్రాపర్టీ ట్యాక్స్‌లు, ఇసుక అక్రమ రవాణా కట్టడి, ఎల్ఆర్ఎస్‌ల లాంటి వాటిపైనా దృష్టి పెట్టడంతో ఆదాయం పెరిగే అవకాశం ఉంది. ఇటీవల బీర్లపై ధరలు పెంచడంతో.. ఎక్సైజ్‌శాఖ నుంచి ఆదాయం పెరుగుతోంది. వీటికి తోడు కేంద్రం నుంచి రావాల్సిన బకాయిలు, ఆర్థిక సాయం, అభివృద్ధి పనులకు నిధులను సాధించడంపై కూడా సీఎం పూర్తిస్థాయిలో దృష్టి సారించారు. ఇందులో భాగంగానే ప్రధాని మోదీని మరోసారి కలిశారు సీఎం రేవంత్. రాష్ట్రంలో సమస్యలు వివరించి, అభివృద్ధికి సహకరించాలని కోరారు. కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆరుగ్యారంటీలు అమలుతో పాటు.. అభివృద్ధి, సంక్షేమానికి ఎటువంటి లోటు రాకుండా ఉండాలంటే.. నెలకు దాదాపు 10వేల కోట్లు అవసరమని సీఎం భావిస్తున్నారు. ఇందుకు.. వివిధ రూపాల్లో ఆదాయం పెంచుకోవడం తప్ప.. ప్రభుత్వానికి మరో ఆప్షన్ లేదు. అందుకే ఖజానాపై ఫోకస్ పెట్టి.. నిధుల వేటలో ఉంది తెలంగాణ సర్కార్. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రత్యేక ఆర్థిక విధానాలతో భారీగా విదేశీ పెట్టుబడుల్ని ఆకర్షిస్తోంది. ఈ కారణంగానే.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర జీఎస్డీపీ రూ. 16.5 లక్షల కోట్లు నమోదు అవుతుందని అంచనా వేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రపంచ స్థాయి నగరంగా ఉన్న హైదరాబాద్ వాటానే అధికం. ఇక్కడి నుంచి తయారవుతున్న ఐటీ ఉత్పత్తులు, ఫార్మాస్యూటికల్స్, బయోటెక్నాలజీ ఉత్పత్తులు భారీ స్థాయిలో దేశ, విదేశాలకు ఎగుమతి అవుతూ ఉంటాయి. ఇవే ఇక్కడ సంపద సృష్టిలో కీలక రంగాలుగా ఉన్నాయి. హైదరాబాద్ ఐటీ రంగం అంతర్జాతీయ స్థాయిలో గ్లోబల్ టెక్ సంస్థల నుంచి మంచి పెట్టుబడుల్ని ఆకర్షిస్తుంది.

# గాంధీభవన్ లో నో బ్యానర్స్....

హైదరాబాద్, ఫిబ్రవరి 28,

తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం కఠిన నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పార్టీ కేడర్‌కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల నూతన ఇంఛార్జ్‌గా మీనాక్షి నటరాజన్‌ను హైకమాండ్ నియమించిన సంగతి తెలిసిందే. అయితే.. మీనాక్షి నటరాజన్.. హైదరాబాద్ విచ్చేయనున్నారు. ఈ సందర్భంగా.. పార్టీ నాయకత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్‌లో ఉన్న గాంధీ భవన్‌లో ఇకపై ఎలాంటి బ్యానర్లు గానూ, కటౌట్లు గానీ, ఫ్లెక్సీలు గానీ ఏర్పాటు చేయవద్దని కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు.. పార్టీ నేతలకు, శ్రేణులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అయితే.. గాంధీ భవన్ ఆవరణలో పార్టీ అగ్రనేతలైన సోనియా గాంధీతో పాటు రాహుల్ గాంధీ ఫొటోలు మాత్రమే కనిపించాలని పార్టీ రాష్ట్ర నాయకత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో గాంధీ భవన్ ఆవరణలో ఉన్న ఇతర నేతల ఫొటోలు, కటౌట్లను సిబ్బంది వెంటనే తొలగించేశారు. మీనాక్షి నటరాజన్ రావటానికి ముందే కఠిన నిర్ణయంతో వస్తున్న నేపథ్యంతో.. ఆమె వచ్చిన తర్వాత గాంధీ భవన్ రూపు రేఖలు మారనున్నాయన్న చర్చ మొదలైంది. అయితే.. మీనాక్షి నటరాజన్ రాహుల్ గాంధీ టీంలో ముఖ్యమైన లీడర్‌గా పేరుపొందగా.. ఆమె పని తీరు కూడా ప్రత్యేక శైలిలో ఉంటుందని టాక్ నడుస్తోంది. ఇప్పటికే తెలంగాణ కాంగ్రెస్‌లో కొంత కాలంగా కొన్ని లుకలుకలు ఉన్నట్టుగా చర్చలు జరుగుతున్న నేపథ్యంలో.. హైకమాండ్ మీనాక్షి



నటరాజన్‌ను రంగంలోకి దింపినట్టు తెలుస్తోంది గాంధీ భవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి మీనాక్షి నటరాజన్ హాజరుకానున్నారు. అలాగే.. పార్టీకి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతోపాటు సీనియర్లు కూడా హాజరు కానున్నారు. పార్టీ ఇంఛార్జ్‌గా నియామకం అయిన తర్వాత తొలిసారి గాంధీ భవన్‌కు వస్తున్న మీనాక్షి నటరాజన్‌కు ఘన స్వాగతం పలికేందుకు పార్టీలోని నేతలంతా సమాయత్తమవుతోన్నారు. ఈ నేపథ్యంలోనే.. మీనాక్షి నటరాజన్ హైదరాబాద్ వస్తున్న సందర్భంగా గాంధీ భవన్ మొత్తం భారీ ఫ్లెక్సీలు, కటౌట్లు, బ్యానర్లతో నింపేయవద్దని.. అలాగే శాలువాలు, బోకేలు తీసుకురావద్దంటూ నేతలు, శ్రేణులకు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## ఆరుదైన శస్త్ర చికిత్స చేసిన అత్తాపూర్ జర్మన్ టెన్ ఆసుపత్రి వైద్యులు

రంగారెడ్డి జిల్లా....

అత్తాపూర్ జర్మన్ టెన్ ఆసుపత్రి బృందం ఆరుదైన రికార్డ్ సృష్టించారు. ఎక్కడ కానీ సర్జరీ ఇక్కడ విజయవంతంగా చేసారు. 3 సంవత్సరాల క్రితం వెస్ట్ బెంగాల్ కి చెందిన రషీద్ మియా (11) అనే బాలుడు పటాసు పేలడం తో కుడి చేతి బొటన వేలితో పాటు 2 వేళ్లు, ఎడుమ చేతి లో రెండు వేళ్ళు కోల్పోయాడు. దీంతో హైదరాబాద్ అత్తాపూర్ జర్మన్ టెన్ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మీర్ జవాద్ జాఫర్ ఖాన్ అధ్వర్యంలో డాక్టర్ల బృందం అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించారు. రషీద్ కుడి కాలు కు వున్న వేలును తొలిగించి కుడి చేయి బొట్టన వేలు కు అతికించారు. దీంతో రషీద్ మియా కు బోటన వేలు తిరిగి వచ్చి తన పని తాను చేసుకుంటూ వున్నాడు. దాతల సహకారంతో జెర్మన్ టెన్ హాస్పిటల్ యాజమాన్యం సహకారం తో ఈ ఆపరేషాన్ నిర్వహించిన్నట్టు డాక్టర్లు తెలిపారు.

## పార్క్ ప్రవేశానికి ఫీజు వసూలు మండిపడ్డ ఎమ్మెల్యే మాధవరం

హైదరాబాద్

ఆరోగ్యంగా ఉండేందుకు వాకింగ్ చేయాలనుకునే వారికి జిహెచ్ఎంసి షాక్ ఇస్తుంది. కూకట్ జోనల్ పరిధిలోని మూసాపేట్ సర్కిల్లోని పార్కును డెవలప్మెంట్ పేరుతో ప్రైవేట్ ఏజెన్సీకి నిర్వహణ బాధ్యతలు ఇచ్చి చుట్టుపక్కల ఉండేవారు పార్కులో వాకింగ్ చేసుకునేందుకు లోపలికి వస్తుంటే వారిని అనుమతించకపోగా వారి వద్ద నుండి రోజుకు 11 రూపాయల చొప్పున నెలకు 220 రూపాయలు వసూలు చేస్తుండడంతో వారి పైన ఆగ్రహం వ్యక్తం చేశారు ఎమ్మెల్యే కృష్ణారావు. శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గం లోని కేపి .హెచ్. బి డివిజన్ వ్యాప్తంగా ఉన్న పార్కులను సందర్శించారు. జిహెచ్ఎంసి పరిధిలోని పైలెట్ ప్రాజెక్టు కింద కేపీహెచ్ బి కాలనీ లోని మలేషియా టౌన్షిప్ వెనకాల ఉన్న స్థలాన్ని 2.5 కోట్లతో అభివృద్ధి చేసి ఇప్పుడు వాటిని వసూలు చేసుకునేందుకు ప్రైవేట్ ఏజెన్సీకి అనుమతి ఇవ్వడం పట్ల స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానికంగా ఉండే ప్రజలు కట్టే పన్నుతో జీతాలు తీసుకుంటున్న జిహెచ్ఎంసి అధికారులు ఇలాంటి తీరుల వ్యవహరించడం హేయమైన చర్యని ప్రజలకు అనుమతించకపోతే వీటికోసం ఎంత దూరమైనా వెళ్లేందుకు తాను సిద్ధంగా ఉన్నానని హెచ్చరించారు. తమ ప్రభుత్వంలో పార్కులను గ్రౌండ్లను అభివృద్ధి చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో మాత్రం స్థలాలను అమ్ముకుంటూ డబ్బులు ఎలా రాబట్టాలని దానిపైనే దృష్టి పెట్టిందని ఇలాంటి వాటిని ప్రభుత్వం మానకపోతే ప్రజలే తగిన బుద్ధి చెప్తారని అన్నారు.

## కల్వచర్ల ఉపాధ్యాయునికి పదవీ విరమణ సన్మానం

కమాన్ పూర్

రామగిరి మండలం కల్వచర్ల పాఠశాల ఉపాధ్యాయుడు జక్కు సత్యనారాయణమూర్తి 41 సంవత్సరాల రెండు నెలల సర్వీస్ పూర్తి చేసుకుని 61 సంవత్సరాల వయస్సు పూర్తితో పదవి విరమణ పొందుతున్న సందర్భంగా పాఠశాల ఆవరణలో పదవి విరమణ శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు



టీ శోభన్ రావు, సహా ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బందితో పాటు, పుర ప్రముఖులు తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు కొలిపాక సారయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి చిలగాని శ్రీధర్ చేనేత కండువా కప్పి మార్కండేయ దైవం ఫోటోను జ్ఞాపికగా అందించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియుపరిచారు. ఈ సందర్భంగా వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని కోరుకుంటూ వారు చేసిన సేవలను కొనియాడారు.

==================================

# జగన్ రెడ్డి దోపిడీతో డిస్కంలపై రూ. 50 వేల కోట్ల అప్పు

## ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో కోలుకుంటున్న డిస్కంలు

### --విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్

అమరావతి:ఆంధ్రప్రదేశ్ లో గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించడం ద్వారా డిస్కంలపై అప్పుల భారాన్ని తగ్గిస్తున్నట్లు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. డిస్కంలను బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై కేంద్ర ఇంధన శాఖ మహారాష్ట్ర లోని ముంబై వేదికగా నిర్వహించి కీలక సమావేశంలో శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ వర్చువల్ గా పాల్గొన్నారు. కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద్ ఎస్సో నాయక్, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ లతో పాటు మరో నాలుగు రాష్ట్రాల విద్యుత్ శాఖ మంత్రులు ఈ సమావేశానికి హాజరై.. ఆయా రాష్ట్రాల్లో డిస్కంల ఆర్థిక పరిస్థితులపై చర్చించారు. బకాయిల కారణంగా అప్పుల ఊబిలో కూరుకుపోయిన డిస్కంలను ఏ విధంగా లాభాల బాట పట్టించి ముందుకెళ్లాలనే అంశాలపై మంత్రులు సమాలోచనలు జరిపారు. అదనపు నష్టాలు, ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు డిస్కంల నుంచి రావాల్సిన, ఇతర మొండి బకాయిల వసూళ్ల పై కూడా ముఖ్యంగా దృష్టి సారించాలని మంత్రులు తీర్మానించారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో డిస్కంలు ఆర్థికంగా బలపడుతున్నట్లు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. కేంద్ర ప్రాయోజిత పథకాలైన పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ లాంటి పథకాలను ఏపీ సమర్థవంతంగా వినియోగించుకొంటుందని స్పష్టం చేశారు. ఈ కారణంగా రాష్ట్రంలో డిస్కంలపై భారం తగ్గుతుందని మంత్రి గొట్టిపాటి కేంద్రానికి వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనలతో రాష్ట్రంలో పెద్ద ఎత్తున గ్రీన్ ఎనర్జీ ప్రోత్సహిస్తున్నట్లు స్పష్టం చేశారు. దీంతో విద్యుత్ కొనుగోళ్లు గతంలో పోల్చితే గణనీయంగా తగ్గినట్లు చెప్పారు. అంతేగాకుండా గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించి రైతులకు, విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ ను అందిస్తామని తెలిపారు. అలాగే బ్యాటరీ స్టోరేజ్ కెపాసిటీని గతంలో అడిగినట్లుగా వెయ్యి నుంచి రెండు వేల మెగావాట్లకు పెంచాలని కోరారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్ కు కేంద్రం ఇస్తున్న గ్రాంట్ ను పెంచాలని ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు కేవలం లక్ష పంపు సెట్లను మంజూరు చేసిన విషయాన్ని కేంద్ర సహాయ మంత్రి దృష్టికి తీసుకెళ్లిన మంత్రి గొట్టిపాటి... వీటి సంఖ్యను నాలుగన్నర లక్షలకు పెంచాలని కోరారు. కొత్తగా ఏర్పడి, జగన్ రెడ్డి చేతిలో దోపిడికి గురైన ఈ రాష్ట్రానికి కచ్చితంగా కేంద్ర మద్దతు అవసరమని చెప్పారు. గడిచిన ఐదేళ్లలో దోపిడి తప్ప విద్యుత్ వ్యవస్థపై కానీ సంస్కరణలపై కానీ జగన్ అండ్ కో దృష్టి పెట్టలేదని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ కేంద్రానికి తెలిపారు. టీడీపీ ప్రభుత్వం దిగిపోయే నాటికి రూ. 17 వేల కోట్లు అప్పు ఉంటే.. గడిచిన ఐదేళ్లలో డిస్కంల అప్పు మరో రూ. 50 వేల కోట్లు పెరిగి మొత్తంగా రూ. 67వేల కోట్లకు చేరినట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. దీంతో డిస్కంలు ఆర్థికంగా సర్వ నాశనం అయినట్లు కేంద్రానికి వివరించారు.

## జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు మూడు నెలల పొడిగింపు

కడప, ఫిబ్రవరి 28(భారత శక్తి ): రాష్ట్రంలో జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మూడు నెలలు పాటు అనగా మార్చి 1, 2025 నుండి 31.05.2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపుకు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా ఉత్తర్వులు జారీచేసినట్లు కడప సమాచార శాఖ డిఐపీఆర్వో వేణుగోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు జిల్లాలో ప్రస్తుతం ఫిబ్రవరి 28, 2025 నాటికి అక్రిడిటేషన్ కార్డులు వాలిడిటీ కలిగి పనిచేయుచున్న పాత్రికేయులకు మాత్రమే మార్చి 1, 2025 నుండి 31.05.2025 వరకు పొడిగింపు సౌకర్యం కొనసాగుతుందని, సంబంధిత మీడియా యాజమాన్యం వారి సంస్థలో పని చేయుచున్న, తొలగించిన జర్నలిస్టుల వివరాలు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి, కడప వారి కార్యాలయంలో అందచేయాలని డిఐపీఆర్వో ఆ ప్రకటనలో తెలియజేశారు.

## జిల్లాలో త్రాగునీటి కొరత లేకుండా ప్రణాళిక బద్ధ చర్యలు చేపట్టాలి : కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప- ఫిబ్రవరి, 28(భారత శక్తి ): జిల్లాలో త్రాగునీటి కొరత లేకుండా ప్రణాళిక బద్ధ చర్యలు చేపట్టాలని, గ్రామ, పట్టణ ప్రాంతాల్లో నీటి సమస్య రాకుండా నీటి వనరులను గుర్తించి శాశ్విత నీటి సరఫరా కు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారుల ను ఆదేశించారు. కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాల్ నందు త్రాగునీటి పై ఇరిగేషన్, ఆర్ డబ్ల్యు ఎస్, మున్సిపల్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ కూడా త్రాగు నీటి సమస్య రాకుండా ముందస్తుగా నే ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా జిల్లాలో నీటివనరులను గుర్తించి గ్రామ, పట్టణ ప్రాంతాల్లో నీటి కొరత లేకుండా, ప్రజలు ఇబ్బంది పడకుండా నీటిని సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. శాస్విత, దీర్ఘకాలికంగా నీటి సమస్య పరిష్కారానికి ఇరిగేషన్, ఆర్ డబ్ల్యు ఎస్, మున్సిపల్ అధికారులు సాంకేతిక పరగంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. జిల్లాలో ఎక్కడ కూడా నీటి సరఫరాకు ఇబ్బందులు ఉంటే వెంటనే బోర్లు, మోటార్లు, పైప్ మరమ్మతులు, తదితర మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. నీటి సరఫరా సమయ వెళలను నిర్దేశించి నీటిని సరఫరా చేయాలని అన్నారు. ఆయా పనులకు సంబంధించి వెంటనే ప్రతిపాదనలు చేసి సాంకేతిక పరమైన ప్రణాళిక తో పనులు చేపట్టాలని అన్నారు. జిల్లాలో నీటి వనరులను గుర్తించి, అన్ని ప్రాజెక్టు లలో నీరు ఎంత నిల్వ ఉందని, వేసవిలో నీరు కొరత లేకుండా సరిపోయేందుకు చర్యలు చేపట్టాలని, ప్రజలు ఎక్కడ కూడా నీరు లేదని చెప్పారని అన్నారు. అలాగే నీటిని పొదుపుగా వాడుకునేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. త్రాగునీటి పై ఇరిగేషన్, ఆర్ డబ్ల్యు ఎస్, మున్సిపల్ అధికారులు సమన్వయం తో పని చేసి జిల్లాలో నీటి ఎద్దడి రాకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని పలు సూచనలు, ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ ఈ ఏడుకొండలు, ఇరిగేషన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను మెడల్స్ తో అభినందించిన మాజీ మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్, ఫిబ్రవరి 28(భారత శక్తి):ఆల్ ఇండియా బాడీబిల్డింగ్ పోటీలు బెంగుళూరులో జరుగగా తెలంగాణ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహించిన కరీంనగర్ నగరానికి చెందిన షేక్ జియా హస్సేన్, మహమ్మద్ సజ్జాద్ టైటిల్, బ్లాక్ బెల్టు సాధించగా శుక్రవారం మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ వారిని శాలువాలతో సత్కరించారు. ఇటీవల బెంగుళూరులో జరిగిన జూనియర్ మిస్టర్ ఇండియా టైటిల్ ను షేక్ జియ హస్సేన్ గెల్చుకోగా, హైదరాబాదులో జరిగిన ఆల్ ఇండియా కరాటే పోటీల్లో మహమ్మద్ సజ్జాద్ బ్లాక్ బెల్ట్ సాధించారు. శుక్రవారం కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మరిన్ని విజయాలు సాధించి దేశానికి, రాష్ట్రానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ విభాగం అధ్యక్షులు మీర్ షౌకత్ అలీ, మాజీ కార్పొరేటర్లు వాల రమణారావు,



దిండిగాల మహేష్, తోట రాములు, బోనాల శ్రీకాంత్, నాయకులు గండె మహేష్, కర్ర సూర్య శేఖర్, ఆసిమ్ తదితరులు ఉన్నారు.

## ఎన్నికల సిబ్బంది బస్సుకు ప్రమాదం

### 20మందికి గాయాలు, ఇద్దరి పరిస్థితి విషమం

### నిర్మల్ నుంచి వస్తుండగా ప్రమాదం



కరీంనగర్, ఫిబ్రవరి 28(భారత శక్తి):కరీంనగర్, మెదక్, నిజామాబాద్, అదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గ ఎమ్మెల్సీ స్థానానికి గురువారం పోలింగ్ పూర్తి చేసుకొని నిర్మల్ నుంచి బస్సులో ఎన్నికల సిబ్బందినీ బ్యాలెట్ బాక్సులలో వస్తుండగా రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ రోడ్డు ప్రమాదం గంగాధర ఎక్స్ రోడ్డు ఎన్నికల సిబ్బందితో కరీంనగర్ కు వస్తున్న బస్సును వెనుకనుంచి డీకొట్టిందని స్థానికులు తెలియజేశారు. ఈ ప్రమాదంలో 20 మందికి గాయాలు అయ్యాయని, మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు. వారిని కరీంనగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు స్థానికుల ద్వారా తెలిసింది.

## నిరుపేద టైలర్లకు ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులివ్వాలి: టైలర్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు బాజీ ఉల్లా

సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) ఫిబ్రవరి 28: హుజూర్ పట్టణ టైలర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం లక్షలాదిమందికి జీవనోపాధి కల్పించిన కుట్టు మిషన్ సృష్టికర్త విలియమ్స్ హౌ వే చిత్ర పటానికి పూలమాలలు వేసి టైలర్స్ దే జరుపుకొని ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో టైలర్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు బాజీ ఉల్లా టైలర్స్ దే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేద టైలర్లకు ఇళ్లస్థలాలు,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామారావు, శ్రీరాములు, డేవిడ్, సత్యనారాయణ,పి వెంకటేశ్వర్లు,శ్రీనివాస్, కాటయ్య,జాని,రామకృష్ణ, నర్సింహారావు,రాము, అంజి,సాగర్,కృష్ణ, సీతయ్య తదితరులు పాల్గొన్నారు.



## వైఎస్ఆర్" జిల్లాను నాటుసారా రహితంగా మార్చడమే "నవోదయం 2.0" ధ్యేయం: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి





కడప, ఫిబ్రవరి 28(భారత శక్తి ) : వైఎస్ఆర్ జిల్లాను నాటుసారా రహిత జిల్లాగా మార్చడమే నవోదయం 2.0 ప్రధాన ఉద్దేశ్యం అని, ఆ దిశగా జిల్లాలో సమూలంగా నటుసారాను నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా ప్రొహిబిషన్ %ఐ% ఎక్సైజ్ శాఖ అధ్వర్యంలో నాటుసారా నిర్మూలనా కార్యక్రమం "నవోదయం 2.0" పై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు తోకలిసి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నాటుసారా రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా నాటుసారాను నిర్మూలించడానికి ప్రభుత్వం నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. వైఎస్ఆర్ జిల్లా చుట్టూ చాలా జిల్లాల సరిహద్దు ప్రాంతాలను కలిగి వుండడంతో ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీలు మరింత సూక్ష్మ దృష్టిని సారించాలన్నారు. నవోదయం 2.0పై డివిజన్, గ్రామస్థాయి సమావేశాలను వచ్చే నెల రోజుల్లోపు నిర్వహించాలన్నారు. గ్రామాలు, పట్టణాలలో అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా నాటుసారా వినియోగం వల్ల కలిగే.. ఆరోగ్య, సామాజిక, ఆర్థిక దుష్ప్రభావాలను వివరించాలని, నాటుసారా సేవించడం వల్ల కలిగే ప్రమాదాలపై ప్రజల్లో విస్తృత అవగాహన పెంచాలన్నారు. రెండు నెలల పాటు నిర్వహించే ఈ కార్యక్రమం అమలుపై అన్ని అనుబంధ శాఖలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాలో ఐడి లిక్కర్ (అక్రమ స్వేదన మద్యం) పీడిత గ్రామాల జాబితాను ఏ, బీ, సీ కేటగిరీలుగా విభజించడం జరిగిందని, ఏ కేటగిరీలో 1 గ్రామం, బి కేటగిరిలో 8 గ్రామాలు, సి కేటగిరిలో 1 గ్రామాన్ని గుర్తించడం జరిగిందన్నారు. ఆయా గ్రామాల్లో నాటుసారాను నిర్మూలించి ప్రభుత్వ లక్ష్యం చేరుకునేలా పనిచేయాలన్నారు. గుర్తించిన 10 గ్రామాల్లోని 36 మంది ఐడి లిక్కర్ తయారీ దారులను ఆ వృత్తి నుండి వారి కుటుంబాలను దూరం చేసి సమాజంలో గౌరవప్రదమైన ఉపాధి మార్గాలను వారికి కల్పించేలా ప్రభుత్వం కల్పించే సంబంధిత రాయితీలను, పథకాలను వారికి అందేలా చర్యలు చేపట్టాలన్నారు. వచ్చే ఏడాది నాటికి జిల్లాను నాటుసారా రహితంగా మార్చే లక్ష్యంగా నాటుసారా నిర్మూలనపై క్షేత్రస్థాయిలో తనిఖీలు జరగాలని, సమావేశాలను జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. సమస్యాత్మకంగా ఉన్న గ్రామాల్లో నిర్వహించే సమావేశాలకు ఎస్పైస్వో హాజరు కావాలన్నారు. గుర్తించిన ఏ, బీ, సీ కేటగిరీల గ్రామాలపై దృష్టి పెట్టాలని, జిల్లాను, రాష్ట్రాన్ని నాటుసారా రహితంగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో ప్రతి ఒక్కరు పని చేయాలని ఆదేశించారు. గతంలో గతంలో నాటుసారా తయారు చేసే వారి కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ అటవీ ప్రాంతంలో ఎక్కువగా నాటుసారా తయారీ జరిగే అవకాశాలు ఉన్నాయని ప్రస్తుతం మనకున్న నిఘా, ఎన్ఫోర్స్ మెంట్ టీములు, అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో తనిఖీలను ముమ్మరం చేయాలన్నారు. జిల్లాలో నాటుసారా నిర్మూలన కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు పోలీసు అనుబంధ శాఖలు పారదర్శకంగా, కఠినంగా వ్యవహరించాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా నాటుసారా, అక్రమ మద్యం, గంజాయి సరఫరా వంటి సమాచారం తెలిస్తే టోల్ ఫ్రీ నెం : 14405 కాల్ చేసి తెలియజేసి జిల్లాను నాటుసారా రహితంగా మార్చడంలో తమ వంతు భాగస్వాములు కావాలని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు కూడా గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీఓలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్, జడ్పీ సిఈఓ ఓబులమ్మ, ప్రొహిబిషన్ %ఐ% ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్. రవికుమార్, డిఐ పిఆర్వో పి.వేణుగోపాల్ రెడ్డి, డిఆర్డీఏ పీడీ ఆనంద్ నాయక్, ఐసిడిఎస్ పీడి శ్రీలక్ష్మి, సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, అటవీ, ఎక్సైజ్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి నైపుణ్య శిక్షణతో ఉపాధి అవకాశాలు :కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 28 (భారతశక్తి):వృత్తి నైపుణ్య శిక్షణ తో ఉపాధి అవకాశాలు లభిస్తాయని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం పాల్వంచలోని నవ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్లో శిక్షణ పూర్తి చేసుకున్న ఐటిఐ విద్యార్థులు కు ధ్రువీకరణ పత్రాలు అందజేయు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శిక్షణ కేంద్రంలోని అన్ని తరగతి గదులను పరిశీలించి శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ ఎలా ఉంది, ఏ కోర్స్ శిక్షణ తీసుకుంటున్నారన్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. శిక్షణ కేంద్రంలో ఎంత మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వృత్తి విద్యలో శిక్షణ పొందిన విద్యార్థులు పరిశ్రమల స్థాపన ద్వారా పారిశ్రామిక వేత్తలుగా ఎదగొచ్చని ఆయన అన్నారు. పదవ తరగతి తర్వాత ఐదు సంవత్సరాల పాటు విద్యను కొనసాగించేందుకు అవసరమైన ఆర్థిక వనరులు అందరికీ అందుబాటులో ఉండకపోవచ్చు అని, అలాంటి వారికి తక్షణ ఉపాధి కల్పించే వృత్తి విద్యా కోర్సులు ద్వారా విద్యార్థులు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని, ఉద్యోగ అవకాశాలను పొందవచ్చు. ఇది వారి ఆర్థిక స్వావలంబనకు దోహదపడుతుందన్నారు. విద్యార్థులు వృత్తి విద్య కోర్సులు, శిక్షణ పూర్తి చేయడం ద్వారా మంచి ఉపాధి అవకాశాలు పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. అనంతరం శిక్షణ పూర్తి అయిన విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా ధ్రువపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, నవ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్, శిక్షణ కేంద్ర ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## మానేరు సీబీఎస్ఈ లో ఘనంగా జాతీయ సైన్స్ డే





కరీంనగర్, ఫిబ్రవరి 28(భారత శక్తి):కరీంనగర్ పద్మనగర్‌లోని మానేరు సీబీఎస్ఈ పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సైన్స్ ఫేర్ ఆహుతులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు రైతులకు, సమాజానికి ఉపయోగపడే పలు ప్రదర్శనలు చేసి అబ్బురపరిచారు. అంతకుముందు ఈ కార్యక్రమాన్ని మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనలను తిలకించి మాట్లాడారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దే జరుపుకుంటారన్నారు. 1928లో రామన్ 'రామన్ ఎఫెక్ట్' యొక్క సంచలనాత్మక ఆవిష్కరణ, ఈ ఆవిష్కరణ సీవీ రామన్‌కు 1930లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతిని సంపాదించిపెట్టగా సైన్స్‌లో నోబెల్ గెలుచుకున్న తొలి భారతీయుడిగా నిలిచారని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతా రెడ్డి తో పాటు ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్టేడియం వద్ద మూడంచెల భద్రత

## 3వ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్, 8వరకు ఎన్నికల కోడ్ అమలు

## బ్యాలెట్ బాక్సులు భద్రపరిచిన స్ట్రాంగ్ రూంలకు సీళ్ళు

## నిత్యం సీసీ కెమరాలతో పర్యవేక్షణ

### జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి పమేలా సత్పతి





కరీంనగర్, ఫిబ్రవరి 28(భారత శక్తి):మెదక్, కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ను వచ్చే నేల 3వ తేదీన ప్రారంభిస్తామని, మూడంచెల భద్రత చర్యలమధ్య ఈ ప్రక్రియని సజావుగా నిర్వహించేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి పమేలా సత్పతి తెలిపారు. శుక్రవారం తెల్లవారుజాము వారకు 15 జిల్లాల నుంచి ఎన్నికల సిబ్బంది పోలీసుల భద్రత మధ్య తీసుకువచ్చిన బ్యాలెట్ బాక్సులను కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో ఆడిటోరియంలో బ్యాలెట్ బాక్సులను భద్రపరిచిన స్ట్రాంగ్ రూం ను ఎన్నికల పరిశీలకులు బెన్హర్ మహేష్ దత్ ఎక్క, బుద్ధ ప్రకాష్ జ్యోతిలతో కలిసి జిల్లా కలెక్టర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పమేలా సత్పతి ఎన్నికల సిబ్బందితో సీళ్ళు వేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గురువారం రాత్రి నుండి బ్యాలెట్ బాక్సులు రావడం మొదలైందని...శుక్రవారం తెల్లవారుజాము వరకు వివిధ జిల్లా ల కు సంబందించిన మొత్తం బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూముకు చేర్చామని అన్నారు. ఎన్నికల అధికారుల కృషి, వివిధ రాజకీయ పార్టీలు, అభ్యర్థుల సహకరంతో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని చెప్పారు. వచ్చేనెల మార్చి 3వ తేది నుంచి కౌంటింగ్ ప్రక్రియ మొదలవుతుందని, ఈ ప్రక్రియ సజావుగా సాగేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఉపాధ్యాయ,పట్టభద్రుల బ్యాలెట్ బాక్స్ లను వేర్వేరుగా భద్రపరిచడం జరిగిందని అన్నారు. పోలింగ్ స్టేషన్ ల వారీగా లెక్కింపు ఉంటుందని తెలిపారు. మార్చి 8 వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని పేర్కొన్నారు. స్ట్రాంగ్ రూము వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని అన్నారు . జిల్లా యంత్రాంగం స్ట్రాంగ్ రూమ్ ల వద్ద వద్ద ఫైర్ సేఫ్టీ జాగ్రత్తలను తీసుకుంటుందనీ, ప్రతీ రోజు ఎన్నికల అధికారులు వీటిని పర్యవేక్షిస్తారని స్పష్టం చేశారు. అంబేద్కర్ స్టేడియం వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు . రౌండ్ ది క్లాక్ సీసీ కెమెరాలతో నిఘా ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయి, లక్ష్మి కిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ లు పాల్గొన్నారు.

# సింగరేణిలో పనిచేస్తున్న బదిలీ వర్కర్,జనరల్ మజ్దూర్ కార్మికులకు శుభవార్త



మందమర్రి టౌన్, ఫిబ్రవరి 28(భారత శక్తి):బదిలీ వర్కర్ జనరల్ మజ్దూర్ కార్మికుల డిజిగ్నేషన్ మార్పు చేస్తు జనరల్ అసిస్టెంట్ గా జాబ్ డిస్క్రిప్షన్ నామెన్ క్లాచర్ లో మార్పు చేస్తు ఆదేశాలు జారీ అయిందని ఈ సింగరేణి కోల్మెన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు సింగరేణి పరిశ్రమలో బదిలీ వర్కర్ జనరల్ మజ్దూర్ అనే డిజిగ్నేషన్ సింగరేణి పరిశ్రమ చరిత్రలో ఏళ్ల తరబడి సామాజిక అసమానతలకు గురవుతు సామాజికంగా సమాజంలో యాజమాన్య ప్రతినిధులు ఏ జనరల్ మజ్దూర్ ఇటు రావయ్యా, ఆ మజ్దూర్ వాన్ని మంచినీళ్లు తెమ్మనవయ్యా అంటూ సింగరేణి కార్మికులను యాజమాన్య ప్రతినిధులు సంవత్సరాల తరబడి సమాజంలో ఇబ్బంది పెడుతూ కార్మిక బస్తీలలో కూడా తోటి కార్మికులతో అనేక అవస్థలు పడుతూ పిల్లలు చదువుకునే కార్పొరేట్ కాలేజీలలో సోషల్ స్టేటస్ పేరుతోటి తోటి కార్మికుని పిల్లలను అవమానపరుస్తు జరుగుతున్న అసమానతలను సింగరేణి పర్యటనలో గుర్తించిన కొత్త కాపు లక్ష్మారెడ్డి బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ సిఎంపిఎఫ్ ట్రస్టీ బోర్డ్ సభ్యుల ఆదేశాల మేరకు తేది 06.02.2024 జైసల్మార్ రాజస్థాన్ లో జరిగిన 2వ స్టాండర్డ్ డైజెషన్ కమిటీ సమావేశంలో స్టాండర్డ్ డైజెషన్ కమిటీ సభ్యులు సుధీర్ గురుడే, మజ్రుల్ హక్ అన్సారి, సింగరేణి నుండి యాదగిరి సత్తయ్య సుదీర్ఘంగా కోల్ ఇండియా, సింగరేణి యాజమాన్యంతో చర్చించి బదిలీ వర్కర్ జనరల్ మజ్దూర్ డెసిగ్నేషన్ వెంటనే రద్దు చేస్తూ పరిశ్రమలలో గౌరవప్రదమైన తోటి కార్మికులతో ఉండే విధంగా “జనరల్ అసిస్టెంట్ గా”మారుస్తు ఒప్పందం జరిగిన అమలుపై జాప్యం చేస్తున్న కోల్ ఇండియా యాజమాన్యం ప్రతినిధులతో మాట్లాడి అమలు చేసే విధంగా ఆదేశాలు ఇవ్వాలని శ్రీ కొత్త కాపు లక్ష్మారెడ్డి కోరడం వెంటనే స్పందించిన కోల్ ఇండియా యాజమాన్యం ప్రతినిధులు అమలు చేయుటకు ఆదేశాలు త్వరలోనే జారీ చేస్తామని తేది 06.02.2025న తెలిపినారు. సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న బదిలీ వర్కర్ జనరల్ మజ్దూర్ కార్మికులు సంస్థ పుట్టిన నుండి ఇప్పటివరకు స్పందించని కార్మిక సంఘాల వైఖరిని గమనించాలని విజ్ఞప్తి చేసినారు సింగరేణి వ్యాప్తంగా సంస్థపరంగా సోషల్ స్టేటస్ పెంచుతు గౌరవప్రదమైన డిజిగ్నేషన్ చారిత్రాత్మకమైన మార్పు, ఒప్పందం అని, గనులలో బదిలీ వర్కర్,జనరల్ మజ్దూర్ కార్మికులు సంబరాలు అంబరాన్ని తాకే విధముగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేసినారు. ఈ కార్యక్రమం లో డి.రమేష్ గౌడ్ ఏరియా ఉపాధ్యక్షులు, గుర్రం ప్రదీప్ కుమార్ ఏరియా కార్యదర్శి సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ మందమర్రి ఏరియా నాయకులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన వేలాల గట్టు మల్లన్న జాతర



జైపూర్ /మంచిర్యాల,ఫిబ్రవరి 28,(భారత శక్తి):జైపూర్ మండలం లోని వేలాల గట్టు మల్లన్న జాతర అంగరంగ వైభవంగా 26.02.2025 నుండి 28.02.2025 వరకు (3) రోజులు విజయవంతంగా నిర్వహించి ముగించడం జరిగింది.ఈ మహాత్తర జాతరలో, వివిధ ప్రాంతాల నుండి సుమారు నాలుగు లక్ష ల పై చిలుకు భక్తులు పాల్గొని భక్తి శ్రద్ధ లతో మొదటి రోజు గోదావరి నది లో పుణ్య స్నానాలు ఆచరించి, గుట్టపై గల దొన లోని స్వయంబు వెలిసిన గట్టు మల్లన్న స్వామి కి బోనాలు, పట్నాలతో మొక్కులు చెల్లించారు. రెండవ రోజు గోదావరి నది లో స్నానాలు ఆచరించి మల్లన్న స్వామిని దర్శించుకున్నారు. మూడవ రోజు గంగమ్మ తల్లి పూజలు నిర్వహించారు.ఈ 3 రోజుల జాతర లో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, గోదావరి పుష్కర ఘాట్ వద్ద విధ్యుత్ మోటార్ ల సాయంతో స్ప్రింక్లర్ లు మరియు నూతనంగా (02) ఫిల్టర్ల ను ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశాల మేరకు భక్తుల సౌకర్యర్థం (02)మొబైల్ బయో టాయిలెట్ ల ను ఏర్పాటు చేయడం జరిగింది. త్రాగు నీటి కొరకు మండలంలోని వివిధ గ్రామ పంచాయతీ ల ట్యాంకర్ల సహాయంతో సింటెక్ ల ట్యాంక్ ఏర్పాటు చేసి త్రాగు నీరు అందించడం జరిగింది. ఈ మూడు రోజు ల జాతర సందర్భంగా జరుగుచున్న పారిశుధ్య కార్యక్రమాలను జిల్లా పంచాయతీ అధికారి డి. వెంకటేశ్వర్ రావు స్వయంగా పర్యవేక్షించి ఎలాంటి పారిశుధ్య లోపించ కుండా, ఎప్పటికప్పుడు బ్లీచింగ్ చేస్తూ ప్లాస్టిక్, ఇతర వ్యర్థలను ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్మికుల సహాయంతో తొలగించాలని సంబంధిత అధికారులకు సూచించడం జరిగింది. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో హై మస్ట్ లైట్స్ ఏర్పాటు చేయడానికి చెన్నూరు మున్సిపాలిటీ నుండి క్రేన్ ఏర్పాటు చేయడం జరిగింది. విద్యుత్ లోపాలు జరగకుండా ముందు జాగ్రత్త గా విది దీపాలు ఏర్పాట్లు చేయడం జరిగింది. అట్ట హాసంగా జరిగిన ఈ జాతర లో జైపూర్ మండలం లోని వివిధ గ్రామ పంచాయతీ చెందిన ట్రాక్టర్, ట్రాలి మరియు ట్యాంకర్ లను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ జాతర లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోట చేసుకోకుండా ప్రశాంతగా నిర్వహించడం లో జి. సత్యనారాయణ ఎంపీడీఓ, ఏ. విద్యాసాగర్ ( %=బొ ఇజు%)/ప్రత్యేక అధికారి వేలాల, శ్రీపతి బాపు రావు, ఎంపీవో, పోలీస్ అధికారులు, వైద్య ఆరోగ్య అధికారులు, విద్యుత్ అధికారులు ఇతర అధికారులు, జైపూర్ భీమారం మండలాలకు చెందిన (24) మంది పంచాయతీ కార్యదర్శులు, కారోబార్లు, రెండు మండలా లకు చెందిన 110 మంది మల్టీ పర్పస్ వర్కర్స్ ల సమన్వయంతో ఈ మూడు రోజుల మహాత్తర జాతర విజయవంతం పాల్గొని ముగించినారు.



# 111శాతం ఉత్పత్తి సాధించిన మణుగూరు ఏరియా




మణుగూరు, ఫిబ్రవరి 28 (భారతశక్తి): ఈ నెలలో మణుగూరు ఏరియా 111 శాతం ఉత్పత్తి సాధించిందని ఎస్ఓటు జిఎం డి శ్యామ్ సుందర్ పేర్కొన్నారు. శుక్రవారం జిఎం కార్యాలయ సమావేశ మందిరంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఓటు జిఎం మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలో మణుగూరు ఏరియాలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 11 లక్షల 16 వేల 500 టన్నులకు గాను 12 లక్షల 38 వేల 043 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించడం జరిగిందని తెలిపారు. అలాగే 01 ఏప్రిల్, 2024 నుండి 28 ఫిబ్రవరి, 2025 వరకు ప్రోగ్రెస్సివ్ బొగ్గు ఉత్పత్తి 115 లక్షల 92 వేల టన్నుల లక్ష్యానికి గాను 112లక్షల 13 వేల 595 టన్నులు వెలికితీశామన్నారు. అంటే 97 శాతం సాధించడం జరిగిందన్నారు. ఫిబ్రవరి నెలలో మణుగూరు ఏరియా 11 లక్షల 79 వేల 815 టన్నులను రవాణా చేయటం జరిగిందన్నారు. 01 ఏప్రిల్,2024 నుండి 28 ఫిబ్రవరి, 2025 వరకు ప్రోగ్రెస్సివ్ గా 106 లక్షల 19 వేల 915 టన్నులు రవాణా చేశామన్నారు. ఫిబ్రవరి నెలలో ఓవర్ బర్డెన్ డిపార్ట్ మెంటల్ గా 14 లక్షల క్యూబిక్ మీటర్లకు లక్ష్యానికి గాను 97 % తో 13 లక్షల 53 వేల క్యూబిక్ మీటర్లు తీయటం జరిగిందన్నారు. 01 ఏప్రిల్, 2024 నుండి 28 ఫిబ్రవరి, 2025 వరకు ప్రోగ్రెస్సివ్ గా 154.50 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 127 లక్షల 94 వేల క్యూబిక్ మీటర్లు అనగా 83 % ఓబి వెలికి తీయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏజిఎం (సివిల్) డి వెంకటేశ్వర్లు, డిజిఎం (పర్సనల్) ఎస్ రమేష్, జిఎం(ఐఈడి) కే. వెంకట్ రావు, డిజిఎం(ఎఫ్అండ్ఏ) ఎం. అనురాధా, డా. శేషగిరి, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి బాబుల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాల ఆర్థికాభివృద్ధికి సహకారం అందించాలి: కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప- ఫిబ్రవరి 28 (భారత శక్తి ): జిల్లాలో సహకార సంఘాలను బలోపేతం చేసి స్వయం సహాయక సంఘాల ఆర్థికాభివృద్ధికి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాల్ నందు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సహకార సంఘాలను బలోపేతం చేసి స్వయం సహాయక సంఘాల ఆర్థికాభివృద్ధికి సహకారం అందించాలని అన్నారు. రైతు సంఘాలకు అన్ని విధాలా ప్రోత్సాహం అందించాలన్నారు. జిల్లాలో అమలవుతున్న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలలో కంప్యూటీకరణ గోదాముల నిర్మాణం, పెట్రోల్ బంకుల ఏర్పాటు తదితరాలపై పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. జిల్లా సహకార బ్యాంకు పనితీరు సమీక్షించి ప్రస్తుత పోటీ తత్వము బ్యాంకింగ్ వ్యవస్థలో ఆధునిక విధానాలు అందిపుచ్చుకుని వ్యాపార విస్తృతిని పెంచాలని దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ సహకార సంవత్సరం - 2025 ను పురస్కరించుకుని చేపట్టవలసిన కార్యక్రమాలకు ఉద్దేశించిన జిల్లా ప్రణాళికను జిల్లా కలెక్టర్ ఆమోదించారు.తొలుత అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 పురస్కరించుకుని సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 ప్రచార పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు జిల్లా సహకార అధికారి జె. సురేష్ కుమార్, డీఆర్డీఏ పిడి ఆనంద్ నాయక్, వ్యవసాయ శాఖ జెడి నాగేశ్వర రావు, డిపివో రాజ్యలక్ష్మి, పంచాయతీ రాజ్ ఎస్ ఈ శ్రీనివాసులు రెడ్డి, డిసిసిబి సీఈవో రాజామణి, మత్స్య శాఖ, నాబార్డు డీడీఎం, మార్కుఫెడ్, మెప్మా తదితర శాఖల అధికారులు, బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్%డ%కాలేజీ లో జాతీయ సైన్స్ దినోత్సవం



మందమర్రి టౌన్, ఫిబ్రవరి 28 (భారత శక్తి): టీజీమోడల్ స్కూల్ %డ%కాలేజీ మందమర్రి నందు జాతీయ సైన్స్ దినోత్సవం ని పురస్కరించుకొని సి.వి రామన్ కు నివాళులు సమర్పించటం జరిగింది.

సైన్స్ విభాగం ఉపాధ్యాయులు నిర్వహించిన సైన్స్ రంగోలి ,క్విజ్ , ఎస్సయ్ రైటింగ్ లలో విద్యార్థులు పాల్గొన్నారు, అలాగే విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సైన్స్ ఎక్సహిబిట్స్ అందరిని ఆకట్టుకొన్నాయి .

ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ సారా టాస్నీమ్ ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో 400 మందికి అన్నదానం

## ప్రారంభించిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) ఫిబ్రవరి 28'టైలర్స్ డే సందర్భంగా శుక్రవారం హుజూర్ నగర్ పట్టణంలోని రాఘవేంద్ర సూపర్ మార్కెట్ ఎదురుగా వాసవి క్లబ్ వాసవి వనితా క్లబ్ లెజెండ్ హుజూర్ నగర్ వారి ఆధ్వర్యంలో టైలర్స్ ని సన్మానించడం జరిగింది. అనంతరం తిప్పిరిశెట్టి ప్రభాకర్ ఉమాదేవి ల పెళ్లిరోజు సందర్భంగా వారిని సన్మానించి ఫ్రూట్ కటింగ్ చేయనైనది అమావాస్య సందర్భంగా 400 మందికి అన్న దానం కార్యక్రమం ఏర్పాటు చేయగా అట్టి కార్యక్రమాన్ని హుజూర్ నగర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలోవాసవి క్లబ్ ప్రెసిడెంట్ కరాలపాటి పాపారావు, సెక్రటరీ వీరవెల్లి కొండలు, వనితా క్లబ్ లెజెండ్ ప్రెసిడెంట్ పోలిశెట్టి ఝాన్సీ రాణి, సెక్రటరీ ప్రవల్లిక, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, ఓరుగంటి నాగేశ్వరరావు, మురళి, వీడియో మహేష్, సతీషు, గోపి, రామ్, నరేష్, వెంకటలక్ష్మి, నిత్యశ్రీ, ఈశ్వరమ్మ, పద్మ, వరలక్ష్మి, స్రవంతి, గీత, పావని, మణి తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెనెక్ట్ ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

కరీంనగర్, ఫిబ్రవరి 28(భారత శక్తి):భారతదేశంలో సైన్స్ శాస్త్రానికి సి.వి రామన్ చేసిన సేవలు చాలా చారిత్రాత్మకకమైనవి, మన దేశానికి అన్ని రంగాలలో గుర్తింపు తెచ్చే విధంగా కృషిచేసి ఎనలేని కీర్తిని భారతదేశానికి అందించారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా?వి. నరేందర్ రెడ్డి శుక్రవారం వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ జెన్ నెక్స్ లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడులకు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు.



ముందుగా ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి సి.వి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి చేసిన సేవలను స్మరించుకున్నారు.సి.వి రామన్ భారతదేశం గర్వించదగ్గ శాస్త్రవేత్త అని చిన్ననాటి నుండి సైన్స్ శాస్త్రంలో నిర్విరామంగా కృషిచేశారని, సైన్సో అనేక విషయాలను కనుగొన్నారు. అని గుర్తుచేశారు సైన్స్ శాస్త్రంలో మక్కువ పెంచుకొని అనేక అద్భుతాలను సృష్టించి ప్రపంచవ్యాప్తంగా ఒక ప్రత్యేక గుర్తింపు పొందాలని గుర్తుచేస్తూ వారిని అనుసరించి విద్యార్థులందరు ప్రత్యేకమైన ప్రణాళిక రూపొందించుకొని సైన్స్ లో పట్టుసాధించి నూతన ఆవిష్కరణకు సిద్ధం కావాలని సూచించారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి విద్యార్థి సైన్స్ లో నిష్ణాతులై అందులో కొత్త విషయాలు కనుగొని ప్రపంచ అభివృద్ధికి బాసటగా నిలవాలని పిలుపునిచ్చారు. సి.వి రామన్ రూపొందించినటువంటి రామన్ ఎఫెక్ట్ గుర్తింపబడినటువంటి రోజున మన భారతదేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా సైన్స్ దినోత్సవాన్ని చాలా వేడుకగా అట్టహాసంగా వివిధ రకాల కార్యక్రమాలతో ఘనంగా నిర్వహిస్తారని చెప్పారు. సర్ సి.వి రామన్ ప్రత్యేకమైనటువంటి పథకాల రూపొందించడమే కాకుండా వాటిని అమలు పరిచే విధానాలను చాలా చక్కగా తెలియపరుస్తూ విద్యార్థులందరూ సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కొత్త విషయాలు తెలుసుకొని సమాజాభివృద్ధికి బాసరగా నిలవాలని గుర్తు చేశారు. పలు నమూనాలు చాలా ఆలోచింప చేయడమే కాకుండా జ్ఞానాన్ని పెంపొందించాలని చెప్పారు ప్రత్యేకంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు హైడ్రొ ఎలక్ట్రిక్ ప్రాజెక్టు, ఆటోమేటిక్ వాటర్ ప్లాంట్స్ సాగు విధానాలు సోలార్ సిస్టం మైక్రోస్కోప్ రక్తనమూనా పరిశీలన హైగ్రాలిక్ లిఫ్ట్ తదితర అద్భుత ఆవిష్కరణ ప్రదర్శించి విద్యార్థులు వారి యొక్క మేథోసంపత్తిని చాటారు. కార్యక్రమంలో భాగంగా సుమారు 200 పైగా నమూనాలను ప్రదర్శించి విద్యార్థులు వారి యొక్క ఆసక్తిని కనబరుస్తూ సర్ సి.వి రామన్ గొప్ప నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు వేడుకలలో భాగంగా సైన్స్ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.




# బ్లాక్ ఫ్రైడే: భారీ నష్టాల్లో సూచీలు.. సెన్సెక్స్ 1400 పాయింట్లు పతనం

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు, బ్యాంకింగ్, ఐటీ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి కారణంగా సూచీలు భారీగా పతనమయ్యాయి. సెన్సెక్స్ 1400 పాయింట్ల మేర నష్టపోగా.. నిఫ్టీ 22,200 దిగువకు చేరింది. స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ షేర్లలోనూ అమ్మకాలు వెల్లువెత్తాయి. ఆసియా మార్కెట్లలో సియోల్, టోక్యో, షాంఘై, హాంకాంగ్ షేర్లు భారీ నష్టాల్లో ముగిశాయి. మదుపర్ల సంపద దాదాపు రూ.9 లక్షల కోట్లు ఆవిరైంది. బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.384 లక్షల కోట్లకు చేరింది.

సెన్సెక్స్ ఉదయం 74,201.77 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 74,612.43) నష్టాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 73,141.27 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 1414.33 పాయింట్ల నష్టంతో 73,198.10 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 420.35 పాయింట్ల నష్టంతో 22,124.70 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 33 పైసలు కోల్పోయి 87.51 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మినహా మిగిలిన అన్ని షేర్లు నష్టాల్లో ముగిశాయి. టెక్ మహీంద్రా, ఇండస్ ఇండ్ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, ఇన్ఫోసిస్ షేర్లు భారీగా నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 73 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2874 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

నష్టాలకు కారణాలు ఇవే..

అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నికైనప్పటినుంచి స్టాక్ మార్కెట్‌లో అనిశ్చితి కొనసాగుతోంది. ఎప్పటికప్పుడు ట్రంప్ చేస్తున్న టారిఫ్ ప్రకటనలు వాణిజ్య యుద్ధ భయాలు రేపుతున్నాయి. మెక్సికో, కెనడాపై విధించిన సుంకాలు మార్చి 4 నుంచి అమల్లోకి వస్తాయని ప్రకటించారు. తాజాగా చైనాపై అదనంగా మరో 10 శాతం సుంకం విధిస్తానని ట్రంప్ ప్రకటించడం గమనార్హం. చైనాపై సుంకాలూ అదేరోజు నుంచి అమలవుతాయని పేర్కొన్నారు. ఈయూపైనా 25 శాతం సుంకాలు వేస్తామని ప్రకటించారు. ఈ ప్రకటనలు మదుపర్లలో ఆందోళనకు కారణమని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

దేశీయ బ్యాంకుల నాలుగో త్రైమాసిక ఫలితాలు బలహీనంగా నమోదుకావొచ్చన్న అంచనాలు కూడా మార్కెట్ పతనానికి మరో కారణమని అనలిస్టులు చెబుతున్నారు. ఇప్పటికే క్యూ3 ఫలితాలు నిరాశపరిచిన నేపథ్యంలో క్యూ4కు సంబంధించిన తాజా అంచనాలు మరింత ఆందోళనలోకి నెట్టేశాయి.

ఈక్విటీ మార్కెట్‌లో విదేశీ సంస్థాగత మదుపర్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. ఇన్నాళ్లూ ఎఫ్ఐఐలు అమ్మకాలకు దిగినా.. డీఐఐలు మన మార్కెట్లను నిలబెట్టాయి. అయితే, ఎఫ్ఐఐల విక్రయాలు కొనసాగుతుండడంతో డీఐఐలు సైతం కొనుగోళ్ల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నారని విశ్లేషకులు చెబుతున్నారు.

చైనా ఈ మధ్య ప్రైవేటు వ్యాపారులకు అనుకూలంగా వ్యవహరిస్తుండడంతో ఎఫ్ఐఐలు చైనాకు తరలిపోతున్నాయని అనలిస్టులు అభిప్రాయపడుతున్నారు. చైనా స్టాక్స్ తక్కువ వాల్యుయేషన్స్‌లో లభిస్తుండడం, చైనా ఎకానమీ బలంగా పుంజుకొంటుందన్న అంచనాలు ఇందుకు కారణమని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# క్రిప్టో ర్యాలీకి బ్రేక్.. 80 వేల డాలర్ల స్థాయికి పడిపోయిన బిట్ కాయిన్

క్రిప్టోకరెన్సీ బిట్‌కాయిన్ విలువ భారీగా క్షీణించింది. శుక్రవారం నాటికి ఏకంగా 80 వేల డాలర్లకు పడిపోయింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల విధింపు చర్యల నేపథ్యంలో దీని విలువ మూడున్నర నెలల కనిష్ఠానికి చేరింది.

అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నిక తర్వాత బిట్‌కాయిన్ విలువ అనూహ్యంగా పుంజుకున్న సంగతి తెలిసిందే. క్రిప్టో కరెన్సీ విషయంలో నిబంధనలు సడలిస్తానని ఆయన సంకేతాలు ఇవ్వడంతో ఒక దశలో బిట్‌కాయిన్ ఏకంగా 1,00,000 డాలర్ల మార్కును దాటేసింది. అయితే, ఆ తర్వాత ట్రంప్ టారిఫ్ నిర్ణయాలు, వాణిజ్య యుద్ధభయాలతో ఈ క్రిప్టో కరెన్సీ ర్యాలీకి బ్రేక్ పడింది. అటు ఇథేరియమ్‌లో 1.5 బిలియన్ డాలర్ల హ్యాకింగ్ నేపథ్యంలో పెట్టుబడిదారుల్లో నెలకొన్న అనిశ్చితి కూడా బిట్‌కాయిన్ క్షీణించడానికి కారణమైంది.



ఇటీవల కొన్నిరోజుల పాటు 86 వేల డాలర్ల వద్ద స్థిరంగా ఉన్నట్లే కన్పించిన బిట్‌కాయిన్.. ఆ తర్వాత క్రమంగా నష్టాల్లో ట్రేడ్ అవుతూ వస్తోంది. గత సెషన్‌లో 4.2 శాతం కుంగి 80,792 డాలర్లకు పడిపోయిన దీని విలువ.. తాజాగా 80 వేల డాలర్లకు దిగొచ్చింది. దీంతో బిట్‌కాయిన్ మార్కెట్ విలువ 1.611 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. క్రిప్టోపై నెలకొన్న అనిశ్చితి నేపథ్యంలో ఇతర ప్రధాన కరెన్సీలు కూడా పతనమయ్యాయి. ఇథేరియమ్ 7 శాతం, ఎక్స్‌పీఆర్ 5 శాతం, బీఎన్‌బీ 4 శాతం, సొలానా 3.9 శాతం మేర కుంగాయి. అలాగే, డోజీకాయిన్, కార్డానో, చైనా లింక్, ట్రోన్, సుయి, అవలాంచె, స్టెల్లార్, లిట్‌కాయిన్, హెడారా వంటి ఇతర క్రిప్టోల విలువలు కూడా 2 నుంచి 8 శాతం మేర క్షీణించాయి.

# ఈపీఎఫ్ వడ్డీ ఈసారీ 8.25 శాతమే.. కనీస బీమా 50వేలు

దిల్లీ: ఉద్యోగుల భవిష్య నిధి( ఖాతాల్లో నిల్వలపై వడ్డీరేటు ఖరారైంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గానూ 8.25 శాతం వడ్డీరేటు నే కొనసాగించాలని ఈపీఎఫ్ఓ నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ నేతృత్వంలో శుక్రవారం జరిగిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ 237వ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. దీంతో పాటు ఈడీఎల్ఐకి సంబంధించిన పలు సవరణలకు కూడా బోర్డు ఆమోదం తెలిపింది.

2023-24 ఆర్థిక సంవత్సరానికి కూడా ఇదే వడ్డీని చెల్లించిన సంగతి తెలిసిందే. సీబీటీ నిర్ణయాన్ని కేంద్ర ఆర్థిక శాఖకు పంపనున్నారు. ప్రభుత్వం నుంచి ఆమోదం వచ్చిన తర్వాత వడ్డీ రేటును ఈపీఎఫ్ఓ అధికారికంగా నోటిఫై చేస్తుంది. ఆ తర్వాత వడ్డీ మొత్తాన్ని ఈపీఎఫ్ఓ 7 కోట్ల చందాదారుల ఖాతాల్లో జమ చేస్తుంది. సీబీటీ ప్రతిపాదనలపై కేంద్ర ఆర్థికశాఖ త్వరలోనే నిర్ణయం తీసుకోనుంది.

పదేళ్లలో వడ్డీ ఇలా..

2014-15: 8.75 శాతంబీ 2015-16 : 8.8 శాతంబీ 2016-17 : 8.65 శాతంబీ 2017-18 : 8.55 శాతంబీ 2018-19: 8.65 శాతంబీ 2019-20 : 8.5 శాతంబీ 2020-21 : 8.5 శాతంబీ 2021-22: 8.1 శాతంబీ 2022-23 : 8.15 శాతంబీ 2023-24: 8.25 శాతం

కనీస బీమా రూ.50 వేలు

ఈపీఎఫ్ సభ్యులు సర్వీసులో ఉండగా చనిపోతే బాధిత కుటుంబాలకు ఈడీఎల్ఐ కింద జీవిత బీమా సదుపాయాలు అందుతున్నాయి. సర్వీసు ఆధారంగా రూ.2.5 లక్షల నుంచి రూ.7 లక్షల వరకు బీమా సొమ్ము లభిస్తోంది. అయితే, చందాదారులు కనీసం ఏడాది సర్వీసు పూర్తిచేయకుండా మరణిస్తే బీమా సహాయం రూ.11 వేల నుంచి రూ.13వేలలోపు మాత్రమే ఉంటోంది. ఇక నుంచి ఏడాదిలోగా మరణిస్తే కనీస బీమా రూ.50వేలు చెల్లించాలని సమావేశంలో నిర్ణయించారు.

అనారోగ్యం, ప్రమాదం, ఇతర కారణాలతో ఈపీఎఫ్ చందా చెల్లించని రోజులు నెల కన్నా ఎక్కువగా ఉంటే ఈ పథకం వర్తించట్లేదు. ఇకపై అలా కాకుండా చివరి చందా చెల్లించిన ఆరునెలల్లోగా ఉద్యోగి మరణిస్తే బాధిత కుటుంబానికి ఈ పథకం కింద సర్వీసు కాలం ప్రకారం సొమ్ము లభిస్తుంది. దీనివల్ల ఏటా 14వేల కేసులకు ప్రయోజనం లభిస్తుంది.

ఉద్యోగి ఒక కంపెనీ నుంచి మరో కంపెనీకి మారినపుడు ఈపీఎఫ్ సర్వీసుకు ఒక్కరోజు విఘాతం కలిగినా ఈడీఎల్ఐ పథకం నుంచి బయటకు వచ్చినట్లు భావిస్తూ బీమా సదుపాయాన్ని ఇవ్వడం లేదు. ఇకపై రెండు నెలలు వ్యవధి వచ్చినా సర్వీసులో కొనసాగుతున్నట్లు భావించి.. కనీస బీమా రూ.2.5 లక్షలు అందించాలని ట్రస్టీల సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

# ఇదో రకం మడత ఫోన్.. మినీ ట్రై ఫోల్డబుల్ కాన్సెప్ట్ లాంచ్ చేసిన ఇన్‌ఫినిక్స్

టెక్ మార్కెట్లో ప్రస్తుతం ఫోల్డబుల్ ఫోన్స్ ట్రెండ్ నడుస్తోంది. పలు కంపెనీలు ఫ్లిప్, ఫోల్డబుల్ ఫోన్లు తీసుకొస్తున్న నేపథ్యంలో చైనాకు చెందిన హువావే కంపెనీ ట్రై ఫోల్డబుల్ (మూడు మడతలతో) ఫోన్‌ను తీసుకొచ్చింది. ఇటీవలే ఈ ఫోన్‌ను గ్లోబల్‌గానూ లాంచ్ చేసింది. ఇప్పుడు అదే చైనాకు చెందిన మరో మొబైల్ తయారీ సంస్థ ఇన్‌ఫినిక్స్ మరో ముందడుగు వేసింది. మినీ ట్రై ఫోల్డబుల్ కాన్సెప్ట్ ఫోన్‌ను ఆవిష్కరించింది. దీనికి సంబంధించిన వివరాలను సోషల్‌మీడియా వేదికగా పంచుకుంది.



త్వరలో మొబైల్ వరల్డ్ కాంగ్రెస్ 2025 2025) ఈవెంట్ జరగనున్న నేపథ్యంలో దీన్ని లుక్ రివీల్ చేసింది. అయితే, ఫీచర్ల వివరాలేవీ పంచుకోలేదు. అవుట్‌వర్డ్ ఫోల్డింగ్ డిజైన్‌తో దీన్ని తీసుకొస్తోంది. ప్రస్తుతం మార్కెట్లోకి తీసుకొచ్చిన హువావే ట్రిపుల్ ఫోల్డ్ స్మార్ట్‌ఫోన్ మేట్ ఎక్స్‌టీ కి కాస్త భిన్నంగా ఇది ఉంటుంది. హువావే మొబైల్‌ను అడ్డంగా మూడు మడతలు పెట్టొచ్చు. ఫోల్డ్ చేశాక అది సాధారణ మొబైల్ స్థితికి వస్తుంది. ఇక ఇన్‌ఫినిక్స్ తీసుకురానున్న మొబైల్ అయితే నిలువుగా మడతపెట్టొచ్చు. ఈ బుల్లి మొబైల్‌ను క్యారీ చేసేందుకు అనువుగా ఉంటుంది. హ్యాండ్స్‌ఫ్రీ డిస్‌ప్లేలా, కాంపాక్ట్ కెమెరాలా వాడొచ్చు. మొబైల్ వరల్డ్ కాంగ్రెస్‌లో దీని గురించి మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

# మెటాలో డేటా లీక్.. ఉద్యోగులపై వేటువేసిన సంస్థ

మార్క్ జుకర్‌బర్గ్ నేతృత్వంలోని టెక్ సంస్థ మెటా (కొందరు ఉద్యోగులపై వేటు వేసింది. ముఖ్యమైన సమాచారాన్ని మీడియాకు పంపించారనే కారణంతో కొంతమందిని సంస్థ నుంచి తొలగించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి ఓవైపు ఒత్తిడి ఎదుర్కొంటున్న సంస్థ ఇలా ఉద్యోగులను తొలగించడం చర్చనీయాంశమైంది.

మెటా తాజాగా నిర్వహించిన దర్యాప్తులో కంపెనీకి సంబంధించిన సమాచారాన్ని కొందరు బహిర్గతం చేసినట్లు తేలిందని సంస్థ తెలిపింది. ఈ కారణంతో దాదాపు 20 మందిని తొలగించిందని స్పష్టంచేసింది. ఇలా డేటా లీక్ చేసినవారిలో మరికొంతమంది ఉండే అవకాశం ఉందని పేర్కొంది. కంపెనీ పాలసీకి వ్యతిరేకంగా ప్రవర్తించినందుకు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది. ఇకపై లీక్‌లు జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది.

“ఎటువంటి ఉద్దేశంతోనైనా అంతర్గత సమాచారాన్ని లీక్ చేయడం అనేది కంపెనీ విధానాలకు విరుద్ధమని సంస్థలో చేరినప్పుడే ఉద్యోగులకు తెలియజేశాం. క్రమంగా ఈవిషయాన్ని గుర్తు చేస్తాం” అని మెటా ప్రతినిధి ఒకరు తెలిపారు.

# ప్రజలకు నిర్విరామంగా అందించిన సేవలకు ప్రత్యేక ధన్యవాదాలు:జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం బ్యూరో, భారత శక్తి, ఫిబ్రవరి 28:గత 25 నుంచి 30 సంవత్సరాలుగా ప్రభుత్వ ఉద్యోగులుగా పని చేస్తూ ప్రజలకు నిర్విరామంగా అందించిన సేవలకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శుక్రవారం పదవి విరమణ పొందుతున్న 15 మంది అధికారులు, సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న ఎస్. దశరథం, ఏన్కూర్ పీహెచ్సీలో సిహెచ్ఓ గా పని చేస్తున్న డి. శివరాజు, కల్లూరు ఆరోగ్య కేంద్రంలో పిహెచ్ఎన్ (ఎన్.టి)గా పని చేస్తున్న ఎం. స్వర్ణలత, ట్రైబల్ వెల్ఫేర్ శాఖ ఉసిరికాయలపల్లిలో ఎస్.జి.టి. గా పని చేస్తున్న బి. జగన్ నాయక్, తిరుమలాయపాలెం లో కామాటి గా పనిచేస్తున్న బి. బాల్య, పశు సంవర్ధక శాఖ, సదాశివునిపేటలో వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారిగా పనిచేస్తున్న టి. వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ విభాగంలో తల్లాడ ఎంపీడీవోగా పని చేస్తున్న ఎం. చంద్రమౌళి, జెడ్పీహెచ్.ఎస్, కొణిజెర్లలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న సిహెచ్. మంగమ్మ, రెవెన్యూ శాఖ బోనకల్ లో వాచ్ మెన్ గా పనిచేస్తున్న టి. పుల్లయ్య, కార్యాలయ సబార్డినేట్ గా పనిచేస్తున్న ఎం. ఆంటోని, పౌర సరఫరాల శాఖలో డిప్యూటీ తహసిల్దార్ గా పనిచేస్తున్న ఏ. సీతారామచంద్ర రావు, ఇంటర్మీడియట్ విద్యా శాఖలో నయాబజార్ కళాశాల ప్రిన్సిపాల్ గా పని చేస్తున్న కె. శ్రీరామారావు, జూనియర్ లెక్చరర్ బి. వెంకటేశ్వర్లు, ఎస్సీ సంక్షేమ శాఖలో హాస్టల్ వెల్ఫేర్ అధికారిగా పనిచేస్తున్న ఎం. ఝాన్సీ రాణి, కో ఆపరేటివ్ శాఖలో సీనియర్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న ఏ. శంకర్ ఫిబ్రవరి నెలలో పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.... క్షేత్ర స్థాయిలో కార్యాలయ సబార్డినేట్లు విధి నిర్వహణలో తమకు చాలా మద్దతు అందిస్తారని అన్నారు. పదవి విరమణ తర్వాత కుటుంబంతో అధిక సమయం గడపాలని కలెక్టర్ సూచించారు. పదవి విరమణ పొందుతున్న ప్రతి ఉద్యోగి గత 25 నుంచి 30 సంవత్సరాలుగా ప్రభుత్వానికి వివిధ



స్థాయిలలో సేవలు అందించారని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం ద్వారా ప్రజలకు సేవలు అందించేందుకు గత 30 సంవత్సరాలుగా నిర్విరామంగా పనిచేసిన ప్రతి ఒక్కరికి కలెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలలో ప్రభుత్వ ఉద్యోగ విధులలో భాగంగా కుటుంబ సభ్యులకు చాలా కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం ఉండదని, చాలాసార్లు పెళ్లి, పుట్టినరోజు వేడుకలను మిస్ అయి ఉంటారని తెలిపారు. పదవి విరమణ తర్వాత కుటుంబానికి అధిక సమయం కేటాయించాలని సూచించారు. వృద్ధాప్య మంటే మరో బాల్యం లాంటిదేనని, కొత్త విషయాలు నేర్చుకోవడం, క్రీడలు ఆడటం వంటి కార్యక్రమాలకు వీటిని వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వయస్సు రిత్యా నేడు పదవి విరమణ పొందుతున్నప్పటికీ తమ అనుభవాలను జూనియర్లతో పంచుకోవాలని కోరారు. గత 30 సంవత్సరాలుగా వివిధ ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలులో సేవలు అందించారని తెలిపారు. 60 సంవత్సరాల తర్వాత జీవితంలో మరో భాగం ప్రారంభమవుతుందని, దీనిని మీరంతా బాగా వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు పదవి విరమణ పొందిన వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. కళావతి బాయి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# దుబాయ్‌లో భారత్ మ్యాచ్‌లు.. 'అది అర్థం చేసుకోవడానికి రాకెట్ సైంటిస్ట్ కానక్కర్లేదు'

: ఛాంపియన్స్ ట్రోఫీ లో టీమ్‌ఇండియా వరుసగా రెండు మ్యాచ్‌ల్లో గెలిచి సెమీస్‌కు చేరింది. టోర్నీకి పాకిస్థాన్ ఆతిథ్యమిస్తుండగా.. భారత్ మ్యాచ్‌లు మాత్రం దుబాయ్‌లో నిర్వహిస్తున్నారు. రోహిత్ సేన ఆడే సెమీఫైనల్ మ్యాచ్ కూడా దుబాయ్‌లోనే జరగనుంది. ఒకవేళ భారత్ ఫైనల్‌కు చేరితే ఆ మ్యాచ్ కూడా యూఏఈలోనే నిర్వహించేలా షెడ్యూల్ రూపొందించారు. భద్రతా కారణాల వల్ల టీమ్‌ఇండియా (%ను పాకిస్థాన్‌కు పంపడానికి భారత్ నిరాకరించిన విషయం తెలిసిందే. అయితే, టీమ్‌ఇండియా ఒకే వేదికపై మ్యాచ్‌లు ఆడుతుండటం వల్ల భారీ ప్రయోజనం పొందుతోందని ఆసీస్ ప్లేయర్ ప్యాట్ కమిన్స్, ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్, పాక్ హెడ్ కోచ్ అకీబ్ జావేద్ వ్యాఖ్యానించారు. ఇంగ్లండ్ మాజీలు మైకేల్ అథర్టన్, నాజర్ హుస్సేన్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. తాజాగా ఈ జాబితాలో సౌతాఫ్రికా టాపార్డర్ బ్యాటర్ వాన్ డెర్ డస్సెన్ కూడా చేరాడు.

దుబాయ్‌లోనే మ్యాచ్‌లు ఆడటం వల్ల టీమ్‌ఇండియాకు లాభం చేకూరుతోందన్న విషయాన్ని అర్థం చేసుకోవడానికి రాకెట్ సైంటిస్ట్ కానక్కర్లేదని డస్సెన్ పేర్కొన్నాడు. 'ఇది కచ్చితంగా టీమ్‌ఇండియాకు ప్రయోజనం చేకూర్చుతుంది. ఒకేచోట, ఒకే హోటల్‌లో ఉంటూ అక్కడి మైదానంలోనే అవే పిచ్‌లపై ఆడితే కచ్చితంగా అడ్వాంటేజ్ ఉంటుంది. అది తెలుసుకోవాలంటే మీరు రాకెట్ సైంటిస్ట్ అయి ఉండక్కర్లేదు. ఆ ప్రయోజనాన్ని ఉపయోగించుకోవాల్సిన బాధ్యత వారిపై ఉంటుంది. సెమీ లేదా ఫైనల్‌లో ఎవరు ఆడతారో వారు అక్కడికి (దుబాయ్) వెళ్లాలి.

ఆ జట్టుకు అక్కడి పరిస్థితులు కొత్తగా ఉంటాయి. టీమ్‌ఇండియా మాత్రం ఆ వాతావరణానికి అలవాటుపడి ఉంటుంది. దీంతో కొత్తగా అక్కడ ఆడుతున్న జట్టుపై ఒత్తిడి ఉంటుంది' అని డస్సెన్ వివరించాడు. సౌతాఫ్రికా ప్రస్తుతం మూడు పాయింట్లతో గ్రూప్ బిలో అగ్రస్థానంలో ఉంది. ఒకవేళ ఆ జట్టు సెమీస్‌కు చేరితే దుబాయ్‌లో టీమ్‌ఇండియాతో (మార్చి 4) లేదా లాహోర్‌లో న్యూజిలాండ్‌తో (మార్చి 5) తలపడాల్సి ఉంటుంది. ఈ విషయంపై డస్సెన్ స్పందించాడు. తనవరకైతే దుబాయ్ కంటే లాహోర్‌లోనే ఆడటం సులభంగా ఉంటుందన్నాడు.

# న్యూజిలాండ్‌తో మ్యాచ్.. సచిన్ రికార్డులపై కన్నేసిన విరాట్ కోహ్లి



ఛాంపియన్స్ ట్రోఫీ (లో భాగంగా ఆదివారం (మార్చి 2) భారత్, న్యూజిలాండ్ ) మధ్య మ్యాచ్ జరగనుంది. ఇప్పటికే ఇరు జట్లు సెమీస్‌కు చేరగా.. ఈ మ్యాచ్‌లో గెలిచిన టీమ్ గ్రూప్-ఎలో అగ్రస్థానంలో నిలుస్తుంది. ఇక, పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో శతకం బాది ఫామ్‌లోకి వచ్చిన విరాట్ కోహ్లి ()కి కివీస్‌పై మంచి రికార్డు ఉంది. ఆదివారం జరిగే మ్యాచ్‌లోనూ విరాట్ రాణించాలని అభిమానులతోపాటు టీమ్ మేనేజ్‌మెంట్ ఆశిస్తోంది. న్యూజిలాండ్‌తో జరిగే పోరులో కోహ్లి అదరగొడితే సచిన్ ( పేరిట ఉన్న పలు రికార్డులను బ్రేక్ చేస్తాడు.

విరాట్ 106 పరుగులు చేస్తే సచిన్‌ను అధిగమించి కివీస్‌పై వన్డేల్లో అత్యధిక రన్స్ చేసిన భారత ఆటగాడిగా రికార్డు సృష్టిస్తాడు. ప్రస్తుతం సచిన్ తెందూల్కర్ (1750) ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు. కివీస్‌పై సచిన్ 42 వన్డేలు ఆడి ఐదు సెంచరీలు, ఎనిమిది హాఫ్ సెంచరీలు సాధించాడు. కోహ్లి 31 వన్డేల్లో (1645 రన్స్) 6 శతకాలు, 9 అర్ధ శతకాలు చేశాడు. ఓవరాల్‌గా రికీ పాంటింగ్ (1971 పరుగులు, 51 మ్యాచ్‌లు) టాప్‌లో ఉన్నాడు. కింగ్ కోహ్లి ఆదివారం మ్యాచ్‌లో 85 రన్స్ చేస్తే న్యూజిలాండ్‌పై 3 వేల పరుగులు పూర్తి చేసుకున్న ఐదో బ్యాటర్‌గా నిలుస్తాడు. భారత్ తరఫున సచిన్ (3,345) ఒక్కడే ఈ ఫీట్ సాధించాడు. రికీ పాంటింగ్ (3,145), జాక్వెస్ కలిస్ (3,071), జో రూట్ (3,068) తర్వాతి స్థానాల్లో ఉన్నారు.

న్యూజిలాండ్‌పై ఇప్పటివరకు అన్ని ఫార్మాట్లలో కలిపి 55 మ్యాచ్‌లు ఆడి 47.01 సగటుతో 2,915 రన్స్ చేశాడు. ఇందులో తొమ్మిది సెంచరీలు, 15 అర్ధ సెంచరీలున్నాయి. కివీస్‌పై కోహ్లి చివరి వన్డే 2023 ప్రపంచ కప్‌లో ఆడాడు. ఆ సెమీ ఫైనల్ మ్యాచ్‌లో 117 పరుగులు చేశాడు. లీగ్ దశలో ఇదే జట్టుపై కోహ్లి (95) త్రుటిలో శతకం చేజార్చుకున్నాడు.


# ఒక్క విజయమూ లేకుండానే..



రావల్పిండి: చాలా ఏళ్ల తర్వాత ఓ ఐసీసీ టోర్నమెంట్‌కు ఆతిథ్యమిస్తున్నందుకు ఎంతో సంతోషపడ్డ పాకిస్థాన్‌కు తీవ్ర ఆశాభంగం! ఆ జట్టు కనీసం ఒక్క మ్యాచైనా గెలవకుండానే ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి నిష్క్రమించింది. బంగ్లాదేశ్‌తో గురువారం పాక్ ఆడాల్సిన మ్యాచ్ (గ్రూప్-ఎ) వర్షం కారణంగా రద్దయింది. తమ తొలి రెండు మ్యాచ్‌ల్లో ఓడిన బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లు ఇప్పటికే సెమీఫైనల్ రేసు నుంచి నిష్క్రమించాయి. ఈ నామమాత్రమైన మ్యాచ్‌లోనైనా గెలిచి టోర్నీని ముగించాలనుకుంది పాకిస్థాన్. కానీ నిరాశ తప్పలేదు. భారీ వర్షంతో రావల్పిండి మైదానంలో భారీగా నీరు చేరింది. పరిస్థితి మెరుగుపడకపోవడంతో అధికారులు మ్యాచ్‌ను రద్దు చేశారు. కనీసం టాస్ కూడా వేయలేదు. రావల్పిండి క్రికెట్ స్టేడియంలో వర్షం కారణంగా రద్దయిన రెండో మ్యాచ్ ఇది. ఇంతకుముందు దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా మ్యాచ్ కూడా జరగలేదు. ఇక సొంతగడ్డపై పేలవ ప్రదర్శనతో పాకిస్థాన్ తీవ్ర విమర్శలకు గురవుతోంది. ఆ జట్టు న్యూజిలాండ్ చేతిలో 60 పరుగుల తేడాతో, భారత్ చేతిలో 6 వికెట్ల తేడాతో పరాజయం పాలైంది. గ్రూప్-ఎలో పాక్ అట్టడుగు స్థానంలో నిలిచింది. పాక్‌తో సమానంగా రెండు మ్యాచ్‌లు ఓడినప్పటికీ, రన్‌రేట్‌లో మెరుగ్గా ఉన్న బంగ్లాదేశ్‌కే గ్రూప్‌లో మూడో స్థానం దక్కింది. "స్వదేశంలో బాగా ఆడాలనుకున్నాం. మాపై అంచనాలు భారీగా ఉన్నాయి. కానీ బాగా ఆడలేకపోయినందుకు నిరాశగా ఉంది" అని పాకిస్థాన్ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ అన్నాడు. "గత కొన్ని మ్యాచ్‌ల్లో మేం తప్పులు చేశాం. తప్పుల నుంచి నేర్చుకుంటామని ఆశిస్తున్నా" అని చెప్పాడు. భారత్‌తో మ్యాచ్‌లో తమపై తాము చాలా ఒత్తిడి పెట్టుకున్నామని పాక్ సహాయ కోచ్ అజార్ మహమూద్ అన్నాడు. తాము మెరుగుపడాల్సివుందని, ఛాంపియన్స్ ట్రోఫీలో ఫలితాలు తమకు ఆశ్చర్యం కలిగించాయని చెప్పాడు.

నిరాశగా ఉంది... శాంటో: మ్యాచ్ రద్దు కావడం నిరాశ కలిగించిందని బంగ్లాదేశ్ కెప్టెన్ నజ్ముల్ శాంటో అన్నాడు. "చాలా నిరాశగా ఉంది. ఈ మ్యాచ్ ఆడాలని ఎంతగానో కోరుకున్నాం. కానీ వాతావరణం మన చేతుల్లో లేదు. ఈ టోర్నీల్లో తప్పుల నుంచి నేర్చుకుంటామని ఆశిస్తున్నా. ఇకపై మేం పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటాం. వాటిని అమలు చేస్తాం" అని చెప్పాడు.

# ఐపీఎల్ 2025.. మళ్లీ కలిసిన ధోనీ, అశ్విన్.. ప్రాక్టీస్ షురూ




ఐపీఎల్-2025 (%ఖూా%) సీజన్ ఆరంభానికి సమయం ఆసన్నమమవుతోంది. మార్చి 22 నుంచి మే 25 వరకు ఈ మెగా టోర్నీ జరగనుంది. మొత్తం 74 మ్యాచులు 65 రోజులపాటు జరుగుతాయి. ఈడెన్ గార్డెన్స్ వేదికగా తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్ - రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడతాయి. ఫైనల్ మ్యాచ్‌కు ఈడెన్ గార్డెన్స్ ఆతిథ్యమివ్వనుంది. సీజన్ ఆరంభానికి దాదాపు 20 రోజులే సమయం ఉండటంతో ఆయా ఫ్రాంఛైజీలు సాధన శిబిరాలు ఏర్పాటుచేసి తమ ఆటగాళ్లను రప్పిస్తున్నాయి. చెన్నై సూపర్ కింగ్స్ టీమ్ ప్రాక్టీస్ కూడా మొదలెట్టింది. మాజీ సారథి మహేంద్ర సింగ్ ధోనీ ), రవిచంద్రన్ అశ్విన్ కూడా శిబిరంలో చేరారు. అశ్విన్, ధోనీ కలిసి సాధన చేస్తున్న వీడియోను సీఎస్కే సామాజిక మాధ్యమాల్లో పంచుకుంది. సీఎస్కేతోనే ఐపీఎల్ కెరీర్‌ను మొదలుపెట్టిన అశ్విన్ చాలాకాలంపాటు జట్టులో కీలకంగా ఉన్నాడు. తర్వాత వివిధ కారణాలతో చెన్నై సూపర్ కింగ్స్‌ని వీడాడు. కెరీర్ ముగింపు దశలో మళ్లీ సొంత గూటికి చేరుకున్నాడు.

ధోనీ, అశ్విన్ మళ్లీ కలిసి ఆడుతుండటంతో చెన్నై అభిమానులు ఖుషీ అవుతున్నారు. యాష్ రాకతో సీఎస్కే స్పిన్ విభాగం మరింత పటిష్టంగా మారింది. ధోనీ, అశ్విన్‌ల మధ్య మంచి ఫ్రెండ్‌షిప్ ఉన్న విషయం తెలిసిందే. వికెట్ల వెనక ఉండే మహీ ఎలాంటి బంతులేసి బ్యాటర్లను బోల్తా కొట్టించాలో యాష్‌కు చెప్పేవాడు. వచ్చే సీజన్‌లోనూ వీరి మ్యాజిక్ పనిచేయాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ఐపీఎల్-2025లో చెన్నై సూపర్ కింగ్స్ తొలి మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్‌తో తలపడనుంది. మార్చి 23న చెపాక్‌లో ఈ మేటి జట్ల పోరు జరగనుంది.

# నేను సమస్యా, పరిష్కారమా అన్నది ఆలోచించాలి



లాహోర్: ఛాంపియన్స్ ట్రోఫీలో అఫ్గానిస్తాన్ చేతిలో ఓటమి నేపథ్యంలో తన సారథ్య భవిష్యత్తుపై భావద్వేగ నిర్ణయం తీసుకోబోనని ఇంగ్లాండ్ కెప్టెన్ జోస్ బట్లర్ తెలిపాడు. తాను సమస్యలో భాగమా? లేదా పరిష్కారంలోనా? అన్నది విశ్లేషించుకుంటానని చెప్పాడు. "ఛాంపియన్స్ ట్రోఫీలో ఫలితాలు మేం కోరుకున్నట్లుగా రాలేదు. వ్యక్తిగతంగా అన్ని అంశాల్ని నేను పరిగణలోకి తీసుకోవాలి. పరిమిత ఓవర్ల క్రికెట్లో ఇంగ్లాండ్ ఉండాల్సిన చోటుకి జట్టుగా తిరిగి తీసుకురావాలి. ఇప్పటికిప్పుడు భావోద్వేగపూరిత నిర్ణయాలు తీసుకోవడం లేదు. ఆలోచించడానికి కొద్దిగా సమయం కావాలి. నేను సమస్యలో భాగమా? లేదా పరిష్కారంలోనా? అన్నది వ్యక్తిగతంగా విశ్లేషించుకోవాలి" అని బట్లర్ పేర్కొన్నాడు.

# కివీస్‌తో మ్యాచ్‌లో రోహిత్‌కు విశ్రాంతి?




దుబాయ్: ఛాంపియన్స్ ట్రోఫీలో జైత్రయాత్ర కొనసాగిస్తున్న భారత్.. ఆదివారం న్యూజిలాండ్‌తో జరిగే మ్యాచ్‌లో కెప్టెన్ రోహిత్‌శర్మ లేకుండా ఆడనున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. తొడ కండరాల నొప్పితో బాధపడుతున్న రోహిత్‌కు ఈ మ్యాచ్‌లో విశ్రాంతినిచ్చే అవకాశముంది. రోహిత్ స్థానంలో రిషబ్ పంత్ లేదా వాషింగ్టన్ సుందర్‌ను తుది జట్టులోకి తీసుకోనున్నట్లు తెలుస్తోంది. పాకిస్థాన్‌తో మ్యాచ్‌లో రోహిత్ తొడ కండరాల నొప్పితో ఇబ్బందిపడ్డాడు. ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు బంతిని ఆపేందుకు బౌండరీ వరకు పరుగెత్తిన అనంతరం రోహిత్ అసౌకర్యంగా కనిపించాడు. కొద్దిసేపు అతను మైదానాన్ని వీడటంతో శుభ్‌మన్ గిల్ సారథ్యం వహించాడు. ఆ తర్వాత మైదానంలో అడుగుపెట్టిన రోహిత్ కెప్టెన్సీ కొనసాగించాడు. పాక్ మ్యాచ్ అనంతరం రెండు రోజులు విశ్రాంతి తీసుకున్న జట్టు.. బుధవారం సాధన చేయగా, రోహిత్ నెట్స్‌కు రాలేదు. స్ట్రెంథ్, కండిషనింగ్ కోచ్, ఫిజియోథెరపిస్ట్‌లతో కలిసి రోహిత్ కనిపించాడు.

# అతడు పరిణతి సాధించాడు



దుబాయ్: కెప్టెన్‌గా రోహిత్‌శర్మ గత కొన్నేళ్లుగా పరిణతి సాధించాడని... జట్టు సభ్యులతో అనుబంధాన్ని పెంచుకున్నాడని భారత క్రికెట్ జట్టు మాజీ ఓపెనర్ శిఖర్ ధావన్ అన్నాడు. "సారథిగా రోహిత్ ఎంతో పరిణతి సాధించాడు. ఎప్పుడు సౌమ్యంగా ఉండాలో, ఎప్పుడు సహచరులను మందలించాలో అతడికి తెలుసు. వారితో అతడికి బంధం ఏర్పడింది" అని ధావన్ పేర్కొన్నాడు. 2013 ఛాంపియన్స్ ట్రోఫీతోనే తనకు, రోహిత్‌కు తొలిసారి ఓపెనింగ్ జోడీ కుదిరిందని శిఖర్ గుర్తు చేసుకున్నాడు. "నాతో పాటు రోహిత్‌ను ఓపెనింగ్‌కు దించాలన్నది ధోని ఆలోచనే. 2013 ఛాంపియన్స్ ట్రోఫీ ఆడేటప్పుడు మొదటిసారి రోహిత్‌తో కలిసి కొత్త బంతిని ఎదుర్కొన్నా. ఇద్దరం సుదీర్ఘ కాలం ఓపెనర్లుగా ఆస్వాదించాం. తొలి మ్యాచ్‌లోనే వందకుపైగా భాగస్వామ్యాన్ని అందించాం. అప్పటికే ఒకరిపై ఒకరికి నమ్మకముంది. రోహిత్‌తో జూనియర్ స్థాయిలోనూ కలిసి ఆడాను. అప్పటి నుంచి మంచి స్నేహితులం" అని ధావన్ తెలిపాడు. రోహిత్ తోడుగా ధావన్ తొమ్మిదేళ్ల ఓపెనర్‌గా టీమ్‌ఇండియాకు సేవలందించాడు.

# వ్యాయామం వేళ ఏదిపడితే అది తినకూడదు.. ఎందుకంటే..!

ఈ మధ్య కాలంలో ఆరోగ్యంపై అందరికీ అవగాహన పెరిగింది. ముఖ్యంగా కూర్చుని ఉద్యోగాలు చేసేవారు అనారోగ్యాలకు గురికాకుండా ముందు జాగ్రత్తతో వ్యాయామాలు చేస్తున్నారు. అయితే కేవలం వ్యాయామం చేయగానే సరిపోదని, వ్యాయామానికి ముందు, తర్వాత తీసుకోవాల్సిన ఆహార నియమాలను కూడా పాటిస్తేనే మంచి ఫలితం ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఏది పడితే అది తిని వ్యాయాయం చేస్తే ప్రమాదకరమని హెచ్చరిస్తున్నారు. కాబట్టి వ్యాయామానికి ముందు, తర్వాత పాటించాల్సిన ఆహార నియామాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాల్సిన అసవరం ఉంది. మరి ఆ నియమాలేంటో తెలుసుకుందాం..



ఇవి పాటించండి..

1. వ్యాయామం చేయడానికి ముందు ప్రొటీన్‌లు ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవాలి. అయితే ఏదైనా ఆహారంగా తీసుకున్న తర్వాత వ్యాయామం మొదలుపెట్టడానికి కనీసం గంటసేపైనా విరామం ఇవ్వాలి. లేదంటే అనవసర సమస్యలు వస్తాయి. వ్యాయామానికి ముందు తీసుకునే ఆహారం కొవ్వులు, పిండి పదార్థాల మిశ్రమంగా ఉండాలి. అరటిపండు, ఉడికించిన గుడ్లు తీసుకుంటే మంచిది.

2. అదేవిధంగా వ్యాయామం తర్వాత కూడా శరీరానికి శక్తి కావాలి. అందుకే వ్యాయామం అయిన తర్వాత గంటలోపు మీకిష్టమైన పోషకాలున్న ఆహారాన్ని తీసుకోవాలి. వ్యాయమం తర్వాత శరీరం అలసిపోతుంది కాబట్టి శక్తి ఎంతో అవసరం. కసరత్తుల వల్ల ఖర్చైపోయిన ఎనర్జీని పొందడానికి వోట్ మీల్, క్వినోవా, గుడ్లు, గ్రీక్ కర్డ్, చికెన్, చేపలు, గింజలు, మొలకెత్తిన విత్తనాల వంటివి తీసుకోవాలి.

3. వ్యాయామానికి ముందు, తర్వాత కూడా మంచి నీళ్లు తాగొచ్చు. అంతేకాదు రోజులో ప్రతి అరగంటకు ఒకసారి ఒక గ్లాసు నీళ్లు తాగితే ఆరోగ్యానికి ఎంతో ఉపయోగం.

4. బరువులు లేపడం లాంటి ఎక్కువ కేలరీలు ఖర్చయ్యే వ్యాయామాలు చేసినప్పుడు తక్కువ కొవ్వు ఉన్న పెరుగు, ఎండు ద్రాక్ష, అరటిపండు లాంటివి తీసుకోవాలి.

5. ఇక వ్యాయామానికి ముందుగానీ, తర్వాతగానీ కొవ్వు ఎక్కువగా ఉండే పదార్థాలను ఆహారంగా తీసుకోకూడదు. నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను అస్సలు తినకూడదు. ఎందుకంటే అవి జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది.

# ఇమ్యూనిటీ ఆరోగ్యానికి రక్షరేకు

ప్రతి మనిషిలో రోగ నిరోధక శక్తి (ఇమ్యూనిటీ) అనేది ప్రకృతి సిద్ధంగానే సమకూరి ఉంటుంది. మన రక్తంలోని తెల్ల రక్తకణాలు శరీరానికి సైనికుల్లా పనిచేస్తాయి. ఇవి బయటి పరిసరాల నుంచి దాడిచేసే ఇన్ఫెక్షన్లు, బ్యాక్టీరియాను శరీరంలోకి చొరబడకుండా రక్షిస్తాయి. ఒకవేళ కొవిడ్ 19 లాంటి వైరస్‌లు శరీరంలోకి ప్రవేశిస్తే, వాటితో తెల్ల రక్తకణాలు పోరాడతాయి. ఈ విధంగా పోరాడే తెల్ల రక్తకణాల సంఖ్యను లేదా శక్తినే రోగ నిరోధక శక్తి అని పేర్కొంటారు. ఇది మనం తీసుకునే రోజువారీ ఆహారం, శారీరక శ్రమతోనే లభిస్తుంది. అలా సమకూరని వారికి మాత్రం ఔషధాల రూపంలో ఇవ్వాల్సి వస్తుంది.

ఈ కాలాల్లో అత్యవసరం

రోగ నిరోధక శక్తి అనేది వర్షకాలం, శీతకాలంలో అత్యవసరం. ఎందుకంటే వానాకాలం, చలికాలంలో డెంగీ, మలేరియా, ఫ్లూ



వంటి సీజనల్ వ్యాధులు ఎక్కువగా ప్రబలుతుంటాయి. వీటిని సమర్థంగా ఎదుర్కోవడానికి మన శరీరంలో తగినంత రోగ నిరోధక శక్తి ఉండాలి. ఈ పవర్ లేకపోతే వచ్చిన వ్యాధులు త్వరగా తగ్గకపోవడమే కాకుండా రోగి తీవ్ర అనారోగ్యానికి గురవుతాడు. తరచూ వ్యాధుల బారినపడాల్సిన పరిస్థితి దాపురిస్తుంది. ప్రధానంగా వేసవి నుంచి వర్షకాలానికి మారుతున్న సంధి దశలో శరీరానికి ఇమ్యూనిటీ ఎంతో అవసరం. వానాకాలంలో సాధారణంగా డెంగీ, చికున్‌గున్యా, మలేరియా, టైఫాయిడ్ వంటి విషజ్వరాలు వస్తుంటాయి. రోగ నిరోధక శక్తి బాగా ఉన్నవారిలో బయటినుంచి యాంటి బయాటిక్స్ అవసరం లేకుండానే ఇలాంటి జ్వరాలను శరీరం తట్టుకుంటుంది. ఇక మనలో ఇమ్యూనిటీ పవర్ పెరగడానికి కొన్ని ప్రాథమిక జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుంది. రోజువారి జీవనశైలి, ఆహారపు అలవాట్లలో స్వల్ప మార్పులు చేసుకోవడం వల్ల దీర్ఘకాలికంగా మంచి ఫలితాలు ఒనగూరుతాయి.

ఇమ్యూనిటీకి బాటలు

వ్యక్తిగత పరిశుభ్రత పట్ల శ్రద్ధ చూపాలి. బయటికి వెళ్లి వచ్చిన వెంటనే, భోజనానికి ముందు, మల, మూత్ర విసర్జన తర్వాత కాళ్లు, చేతులను శుభ్రంగా కడుక్కోవాలి.

రోగ నిరోధక శక్తి పెరగడానికి ఆహారపు అలవాట్లతోపాటు వ్యాయామం, తగినంత నిద్ర కూడా చాలా అవసరం.

రోజుకు కనీసం 40 నిమిషాల చొప్పున వారంలో 5 రోజులు వ్యాయామం చేయడం మంచిది.

నడకకు వెళ్లే వాళ్లు రోజుకు కనీసం ఏడు వేల నుంచి ఎనిమిది వేల అడుగులు వేయాలి.

డెస్క్ ఉద్యోగాల్లో ఉన్నవాళ్లు గంటకు ఒక్కసారైనా కూర్చున్న చోటు నుంచి లేచి, కొంచెం దూరం నడవాలి.

స్కిప్పింగ్ వల్ల కాళ్ల కండరాలు, రక్త ప్రసరణ మెరుగుపడుతుంది.

60 ఏళ్లు దాటినవాళ్లు స్కిప్పింగ్ చేయలేని పరిస్థితుల్లో సైక్లింగ్ చేయవచ్చు.

వయసులో ఉన్నవాళ్లయితే జాగింగ్, రన్నింగ్, స్విమ్మింగ్ చేయడం ఉత్తమం. లేదంటే శారీరక, మానసిక ఉల్లాసాన్ని ఇచ్చే ఏవైనా క్రీడలు ఆడాలి.

యోగా చేస్తే శరీరం ఫ్లెక్సిబిలిటీ పెరుగుతుంది. ప్రాణాయామం వల్ల మెదడు, ఇతర అవయవాలకు తగినంత ఆక్సిజన్ అందుతుంది.

ఆహారంతో రోగ నిరోధకత

రోగ నిరోధక శక్తిని పెంచుకోవాలంటే విటమిన్-సి, విటమిన్-ఇ ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలి. వీటిలో యాంటిఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తి పెరగడంలో ఎంతో దోహదపడతాయి. పల్లీలు, పిస్తాపప్పు, ఎండుద్రాక్ష, కుంకుమపువ్వులో సరిపడా యాంటి ఆక్సిడెంట్స్ ఉంటాయి.

వసుపు, తులసి, అల్లం, వెల్లుల్లిలో యాంటి ఆక్సిడెంట్లతోపాటు యాంటిబ్యాక్టీరియల్ గుణాలు కూడా ఉంటాయి. ప్రతిరోజూ చాయ్‌లో అల్లం లేదా తులసి, పాలల్లో అయితే పసుపు వేసుకుని తాగడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దానిమ్మ, స్ట్రాబెర్రీ, కర్బూజ, తర్బూజ పళ్లు తింటే శరీరానికి తగినన్ని విటమిన్లు, యాంటి ఆక్సిడెంట్స్ పుష్కలంగా దొరుకుతాయి. ఇవి కూడా రోగ నిరోధక శక్తి పెరగడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి. సమతుల ఆహారానికి పెద్దపీట వేస్తూనే, ధూమపానం, మద్యపానం లాంటి దుర్వ్యసనాలను వదిలించుకోవాలి.

విటమిన్-సి ఉన్న పదార్థాలు

నారింజ

బత్తాయిజి

నిమ్మ మొదలైన సిట్రస్ జాతి పళ్లు

విటమిన్-ఇ ఉన్న పదార్థాలు

అవకాడో

కివీజి

బాదం

పాలకూరజి

బొప్పడి పండు

ఆహారంతోపాటు హైడ్రేషన్..

వర్షకాలం, చలికాలంలో రోజుకు 2 నుంచి 3 లీటర్ల నీరు, వేసవిలో అయితే 4 లీటర్ల నీరు తప్పనిసరిగా తాగాలి. వానాకాలంలో కూరగాయలు, ఆకుకూరలు శుభ్రంగా కడిగాకే వాడుకోవాలి. వర్షకాలంలో టైఫాయిడ్ సహా వివిధ వ్యాధులు రావడానికి కలుషితమైన నీరే ప్రధాన కారణం. కాబట్టి వర్ష రుతువులో బయటి ఆహార పదార్థాలను సాధ్యమైనంత వరకు దూరం పెట్టడమే ఉత్తమం. ఇక మాంసాహారులు మాంసాన్ని చక్కగా శుభ్రం చేసి బాగా ఉడికించి తినాలి. చేపల్లో విటమిన్- ఇ, ఒమేగా- 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండెకు మేలుచేస్తాయి.

మంచి నిద్ర ఎంతో మంచిది

మనిషికి ఆహారం, వ్యాయామం ఎంత ముఖ్యమో నాణ్యమైన నిద్ర అంతే ప్రధానం. ప్రతిరోజూ వయసుతో నిమిత్తం లేకుండా కనీసం ఆరు నుంచి ఎనిమిది గంటల నాణ్యమైన నిద్ర అవసరం. రాత్రివేళ త్వరగా పడుకుని పొద్దునే తొందరగా లేచి చేసే వ్యాయామం మంచి ఫలితాలను ఇస్తుందని వివిధ అధ్యయనాలు వెల్లడించాయి. సరైన నిద్ర వల్ల శరీరంలో హార్మోన్ల సమతుల్యత ఏర్పడుతుంది. త్వరగా లేచి వ్యాయామం చేయడం వల్ల ఒత్తిడి కూడా తగ్గుతుంది. మన రోగ నిరోధక శక్తి తగ్గడంలో ఒత్తిడికీ పాత్ర ఉంటుంది. కాబట్టి మానసిక ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ వహించాలి.

జాగ్రత్తలే కీలకం

ఫ్లూ వంటి విషజ్వరాలు వ్యాపించకుండా ఉండాలంటే బయటికి వెళ్లినప్పుడు మాస్క్ ధరించాలి.

ప్రతి సంవత్సరం ఫ్లూ లాంటి విషజ్వరాలకు టీకాలు వేయించుకుంటే ఇన్ఫెక్షన్ల వల్ల తలెత్తే ఇబ్బందులు చాలావరకు తగ్గుతాయి.

పెంపుడు జంతువులకు టీకాలు వేయించాలి.

జంతువుల ద్వారా సోకే ఇన్ఫెక్షన్ల గురించి అవగాహన పెంచుకోవాలి. తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

రోజూ పొద్దునే ఓ ఇరవై నిమిషాలపాటు ఎండలో గడిపితే శరీరంలో విటమిన్ డి తగినంతగా ఉత్పత్తి అవుతుంది. రోగ నిరోధక శక్తి నిర్వహణలో విటమిన్- డి కూడా కీలకపాత్ర పోషిస్తుంది.

విటమిన్- డి తక్కువ ఉన్నవాళ్లు డాక్టర్ల సూచన మేరకు సప్లిమెంట్స్ తీసుకోవాలి.

జ్వరం, దగ్గు, జలుబు, ర్యాషెస్ వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి.

రోగ నిరోధక శక్తి పెరగడానికి వ్యాయామం, ఆహారం మాత్రమే కాకుండా ఇతర జాగ్రత్తలు కూడా

తీసుకోవాలి. ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాలి.

# శనగలకు శాస్త్రీయత ఏమిటి?

హలో మేడం. మొలకెత్తిన శనగలను శ్రావణ మాసంలో వాయనంగా ఇస్తారు. వర్షాకాలం, వేడుకలు నోములు ఎక్కువగా ఉండే ఈ సమయంలో వీటిని పంచడం, తినడం వెనుక ఏమైనా శాస్త్రీయత ఉందంటారా! ఈ సమయంలో ఇలా శనగలు తినడం ఆరోగ్యాన్ని ఏ విధంగా ప్రభావితం చేస్తుంది.



వానకాలంలో వ్యాధులు త్వరగా వ్యాపిస్తాయి. అపరిశుభ్ర వాతావరణం వల్ల ఆహారం త్వరగా కలుషితం అవుతుంది. ముఖ్యంగా మాంసాహారంతో ఈ సమస్య ఎక్కువ. బహుశా అందుకే ఈ పూజల కాలంలో దీన్ని దూరం పెట్టమని పెద్దలు చెప్పి ఉంటారు. చాతుర్మాస్య దీక్షల్లో భాగంగా ఒక నెల ఆకుకూరలు, ఒక నెల పాల పదార్థాలు%ొ% ఇలా కొన్నిటిని నిషేధించడంలోనూ ఇదే మూలంగా చెప్పొచ్చు. ఎందుకంటే వానకాలం ఆకుకూరలు కూడా బాగా కలుషితం అవుతాయి. నేలకు తక్కువ ఎత్తులో ఉండే వీటి ఆకులు ఎక్కడెక్కడి నుంచో కొట్టుకొచ్చే వాన నీళ్లలో మునుగుతుంటాయి. ఇది ప్రమాదం కలిగించే విషయం. ఇక, సాధారణంగా వానకాలంలో జీర్ణశక్తి మందగిస్తుంది. మాంసం తినం కాబట్టి, ఆ స్థానంలో శరీరానికి శాకాహార ప్రొటీన్ అందించాలి. దానికి శనగలు చక్కని పరిష్కారం.

ఇందులో మాంసకృత్తులతో పాటు, పీచు ఎక్కువగా ఉంటుంది. ఐరన్, కాల్షియం, జింక్, మెగ్నీషియంలాంటి సూక్ష్మపోషకాలూ అందుతాయి. నానబెట్టడం వల్ల ఇందులోని ఫైటిక్ యాసిడ్ స్థాయులు తగ్గిపోతాయి. మాంసకృత్తుల్ని శరీరం శోషించుకోవడాన్ని ఈ యాసిడ్ తగ్గిస్తుంది. నానబెట్టి, ఉడికించి తింటే గ్యాస్ కూడా రాదు. ముఖ్యంగా శనగలు మొలకెత్తడం వల్ల అందులోని పోషక విలువలు అధికమవుతాయి. ఇక, శ్రావణ మాసంలో పూజలు, వేడుకలు అధికంగా ఉంటాయి. ఉపవాసాలు, వేళకు తినలేకపోవడాలు కూడా ఎక్కువే కాబట్టి.. శాకాహారులకు మరింత బలాన్ని చేకూర్చేందుకు శనగలను ఆహారంలో భాగం చేశారని చెప్పొచ్చు.

ఇక ఈ శనగల్ని ఎలా తిన్నా మేలే. కాస్త ఉడికించి కీర, క్యారెట్ ముక్కలు జతచేసి సలాడ్‌లాగా తినొచ్చు. లేదంటే పసుపు, జీలకర్ర, ఆవాలు, ఇంగువ, అల్లం ముద్దతో తాలింపు వేసి%ొ% గుగ్గిళ్లు చేసుకోవచ్చు. ఈ సమయంలో అల్లం, జీలకర్ర, ఇంగువలాంటివి జీర్ణాశయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. అలాగే హంగ్‌కర్డ్‌లో%ొ% ఉడకబెట్టిన శనగలు, క్యారెట్ తురుము, బీట్‌రూట్ తురుము, జీలకర్ర పొడి, ఇంగువ, ఉప్పు, మిరియాల పొడి కలుపుకొని తిన్నా రుచిగా ఉంటుంది. ఇలా రోజుకు ఒక చిన్నకప్పు తినొచ్చు. శనగలు పొట్ట నిండిన భావనను కలిగించి, బరువు తగ్గేందుకూ సాయపడతాయి.

# జలుబు, దగ్గు.. అపోహలు రోగ నిరోధక శక్తి

వానాకాలం మధ్యలోకి వచ్చేశాం. ముసుర్లు, ఓ మోస్తరు వానల్లో తడవాల్సిన పరిస్థితి ఉంటుంది. ఇలాంటి వాతావరణంలో పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా జలుబు, దగ్గు లాంటి సమస్యలు పట్టి పీడిస్తుంటాయి. అయితే, దగ్గు, జలుబులు మామూలు వ్యాధులే అయినా, వీటి చుట్టూ మనలో ఎన్నో అపోహలు ఉంటాయి. వాటిని నివృత్తి చేసుకుంటే మంచిది.

బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లకే యాంటిబయాటిక్స్ అవసరమవుతాయి. దగ్గు, జలుబులేవెూ వైరస్‌ల వల్ల వస్తాయి. కాబట్టి,



యాంటిబయాటిక్స్ తరచుగా, క్రమరహితంగా తీసుకుంటే మన ఆరోగ్యానికి మంచి కంటే చెడే ఎక్కువ.

పెరుగు, ఇతర పాల ఉత్పత్తులతో జలుబు వస్తుందా?

ఇన్ఫెక్షన్ కలిగించే బ్యాక్టీరియా, వైరస్‌ల కారణంగా రోగాలు వస్తాయి. సాధారణంగా, జలుబు కారణంగా మ్యూకస్ (శ్లేష్మం) ఉత్పత్తి అవుతుంది. ఇక పెరుగులో ప్రొబయాటిక్స్ ఉంటాయి. ఇందులో ఉండే బ్యాక్టీరియా నిజానికి మనిషి ఆరోగ్యానికి మేలుచేస్తుంది.

ఓవర్ ద కౌంటర్ టానిక్‌లు ఇన్ఫెక్షన్‌ను తొందరగా నయం చేస్తాయా?

డాక్టర్ సూచన లేకుండా మందుల దుకాణాల్లో కొనే టానిక్‌లు హానికరమైనవి. వీటి వాడకంతో సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయి. ముఖ్యంగా చిన్నపిల్లల విషయంలో. అవి కేవలం రోగ లక్షణాలను మరుగునపరుస్తాయి. అలా రోగం నుంచి ఉపశమనం కలగజేస్తాయి.

ఇవి పిల్లల్లో బలహీన రోగ నిరోధక శక్తికి సంకేతాలా?

పిల్లల్లో దగ్గు, జలుబు తరచుగా వస్తుంటే%ొ% అది అలర్జీకి సంకేతం. అంతేతప్ప బలహీనమైన రోగ నిరోధక శక్తికి సూచన కాదు.

జలుబులాగే అన్ని రకాల దగ్గులూ ఇతరులకు వ్యాపిస్తాయా?

బ్యాక్టీరియా లేదా వైరస్ ఇన్ఫెక్షన్ ద్వారా వచ్చిన దగ్గు ఇతరులకు వ్యాపిస్తుంది. అదే అలర్జీ, ఆస్తమా, శ్వాసనాళంలో మంట కారణంగా అయితే మాత్రం చాలావరకు ఇతరులకు వ్యాపించవు.

ఫ్లూ వ్యాక్సిన్ల వల్ల మళ్లీ ఫ్లూ దాడిచేస్తుందా?

ఏడాదికోసారి డాక్టర్లు సూచించే ఫ్లూ వ్యాక్సిన్లలో క్రియాశీలం కాని వైరస్‌లు ఉంటాయి. ఇవి మళ్లీ ఇన్ఫెక్షన్లకు ఎంతమాత్రం కారణం కాదు. కాబట్టి, ప్రతి ఏటా పిల్లలకు ఫ్లూ టీకాలు వేయించవచ్చు.

# పసుపు.. పద్నాలుగు రోజులు

పసుపు భారతీయుల వంటల్లోనే కాకుండా, వివాహాది వేడుకల్లోనూ ప్రాముఖ్యం కలిగిన దినుసు. అయితే, ఆర్థరైటిస్, టెండనైటిస్, బర్సయిటిస్ లాంటి రోగ నిరోధక శక్తికి సంబంధించిన ఆటో ఇమ్యూన్ వ్యాధుల నివారణలో, కిడ్నీల పనితీరు



మెరుగుపర్చడంలో, పాదాల వాపును తగ్గించడంలోనూ పసుపు ఎంతో దోహదపడుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. పద్నాలుగు రోజులపాటు పసుపును ఆహారంలో, పాలు, మజ్జిగలో తగిన మోతాదులో భాగం చేసుకుంటే సానుకూల ఫలితాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.

పసుపులో యాంటి ఇన్‌ఫ్లమేటరీ, యాంటి ఆక్సిడెంట్, క్యాన్సర్ నిరోధక గుణాలు ఉంటాయి. గాయాల చికిత్సలో, ఇన్ఫెక్షన్లను నియంత్రణలో ఇవెంతో సహకరిస్తాయని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు రుమటాయిడ్ ఆర్థరైటిస్ విషయంలో కూడా పసుపు ప్రయోజనకారిగా ఉంటుందట. ఇంకా జీర్ణ వ్యవస్థలో రసాల ఊటను పెంచడం, కడుపులో మంట తగ్గించడం, రక్తంలో చక్కెర స్థాయులు ఆరోగ్యకరంగా ఉండటానికి, ఊబకాయం ముప్పు తగ్గడానికీ పసుపు సహకరిస్తుందట.

ఇందులో ఉండే కర్కుమిన్ శరీరంలో ఫంగస్, బ్యాక్టీరియా పెరుగుదలను అడ్డుకుంటుందట. అయితే, మంచిది కదా అని పసుపును ఎక్కువగా తీసుకుంటే మాత్రం అలర్జీలు, డయేరియా లాంటి సమస్యలకు దారితీస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. పైగా పసుపులో కాల్షియం ఆగ్జలేట్ ఉంటుంది కాబట్టి, కిడ్నీల్లో రాళ్లు ఏర్పడే ప్రమాదం కూడా పొంచి ఉంటుందని పేర్కొంటున్నారు.

# టికెట్ ఇస్తామన్నారు కానీ..: రాజకీయాల్లోకి ఎంట్రీపై ప్రీతి జింటా

సినీ రంగంలో ప్రతిభ చూపిన ఎంతోమంది రాజకీయాల్లోకి ప్రవేశించి ప్రజాసేవలో మునిగిపోతున్నారు. తాజాగా నటి ప్రీతి జింటా తన రాజకీయరంగ ప్రవేశం గురించి ప్రస్తావించారు. సోషల్ మీడియా వేదికగా అభిమానులతో ముచ్చటించిన ప్రీతి ఈ విషయంపై మాట్లాడారు. గతంలో కొన్ని రాజకీయ పార్టీలు టికెట్ కూడా ఆఫర్ చేశాయన్నారు.

'జవాన్ల కుటుంబంలో పుట్టావు కాబట్టి నువ్వు కూడా నా దృష్టిలో జవానువే. నీ ప్రతిభకు హ్యాట్సాఫ్. రాజకీయాల్లో చేరాలనే ప్రణాళికలు ఉన్నాయా? ఈ విషయం తెలుసుకోవడం కోసం ఎంతోమంది ఆసక్తిగా ఉన్నారు' అని ఓ అభిమాని అడగ్గా.. ప్రీతి స్పందించారు. "నాకు అలాంటి ఉద్దేశం లేదు. గతంలో నాకు కొన్ని రాజకీయ పార్టీలు టికెట్, రాజ్యసభ సీటు ఆఫర్ చేశాయి. నేను మార్యాదపూర్వకంగా వాటిని తిరస్కరించాను. ఎందుకంటే నాకు ఆ రంగంపై ఆసక్తి లేదు. నన్ను సోల్జర్ అని పిలవడం తప్పు కాదు.. నేను సైనికుడి కుమార్తెను, సైనికుడి సోదరిని కూడా. మేము ఉత్తర భారతీయులం, దక్షిణ భారతీయులం, బెంగాలీలవో కాదు.. మేము భారతీయులం. దేశభక్తి, జాతీయగర్వం మా రక్తంలోనే ఉంది" అని అన్నారు.



మీరు ఎదుర్కొన్న కొన్ని విషయాల కారణంగా రాజకీయాల గురించి ఈ అభిప్రాయం తీసుకున్నారా? అని మరో అభిమాని అడగ్గా.. సోషల్ మీడియా విషపూరితంగా మారిందని ప్రీతి అభిప్రాయపడ్డారు. "సోషల్ మీడియా ఎంత విషపూరితంగా మారిందో.. చేసే ప్రతి కామెంట్‌ను రాజకీయాలతో ముడిపెడుతున్నారు. నేను రాజకీయ నాయకురాలిని కాదు. నాకు వాటిపై ఆసక్తి లేదు. సున్నితమైన భావాలు కలిగిన సాధారణ మహిళని" అన్నారు.

మణిరత్నం దర్శకత్వంలో వచ్చిన 'దిల్ సే'తో వెండితెరకు పరిచయమయ్యారు నటి ప్రీతి జింటా. ఆ చిత్రంలో షారుక్‌తో కలిసి ఆమె సందడి చేశారు. తొలి చిత్రంతోనే గుర్తింపుతెచ్చుకున్నారు. 'ప్రేమంటే ఇదేరా'తో తెలుగువారిని పలకరించారు. అనంతరం వరుస బాలీవుడ్ సినిమాలతో స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు.

# 'డకాయిట్'తో టాలీవుడ్‌ను పలకరించనున్న బాలీవుడ్ దర్శకుడు

అడివిశేష్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతోన్న చిత్రం 'డకాయిట్' షానీల్ డియో దర్శకత్వం వహిస్తున్నారు. వైవిధ్యమైన కథతో రూపొందుతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ కీలకపాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రంతో ఆయన టాలీవుడ్‌కు ఎంట్రీ ఇస్తుండడం విశేషం.

హిందీ, తెలుగు భాషల్లో ఏకకాలంలో చిత్రీకరిస్తున్న ఈ చిత్రంలో అనురాగ్ కశ్యప్ ) పోలీసు ఆఫీసర్ స్వామి పాత్రలో కనిపించనున్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ అడివి శేష్ పోస్ట్ పెట్టారు. 'దీక్షలో ఉన్న పోలీసు నన్ను పట్టుకుంటారట. నన్ను పట్టుకోవాలంటే దేవుడే దిగి రావాలేమో' అని రాసుకొచ్చారు. డకాయిట్‌తో తెలుగు పరిశ్రమకు పరిచయం కావడం ఎంతో ఆనందంగా ఉందని అనురాగ్ కశ్యప్ పోస్ట్ పెట్టారు. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోందన్నారు. 'డకాయిట్... ఒక ప్రేమకథ' పేరుతో ఇది రానుంది. ఇందులో అడివి శేష్ సరసన





మృణాల్ ఠాకూర్ నటిస్తున్నారు.

ప్రస్తుతం అడివి శేష్ 'డకాయిట్'తో పాటు 'జీ2'తోనూ బిజీగా ఉన్నారు. 'గూఢచారి' (%+శీశీ఑ఖిఎష్ట్రఖితీఱ%) సినిమాకి సీక్వెల్‌గా రూపొందుతోంది. 'గూఢచారి' సినిమా షూటింగ్ మొత్తం భారతదేశంలోనే జరగ్గా, 'జీ2' చిత్రీకరణ కథాస్థాయికి ఏమాత్రం తగ్గకుండా, సాధ్యమైనంత ఉన్నతంగా తెరకెక్కించాలనుకుంటోంది టీమ్. అందుకే ఈ సినిమాకి సంబంధించిన యాక్షన్ సన్నివేశాలను ఫ్రాన్స్, స్విట్జర్లాండ్, పోలండ్, ఇటలీ వంటి దేశాల్లో షూట్ చేస్తున్నారు. రూ.100 కోట్ల బడ్జెట్‌తో ఇది రూపొందుతుంది.

# గుడ్ న్యూస్ చెప్పిన కియారా అడ్వాణీ దంపతులు

ముంబయి: నటి కియారా అడ్వాణీ ( నటుడు సిద్ధార్థ్ మల్హోత్ర దంపతులు శుక్రవారం గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలోనే తాము తల్లిదండ్రులు కాబోతున్నట్లు పరోక్షంగా వెల్లడించారు. బేబీ సాక్స్‌ను చేతుల్లో పట్టుకున్న ఫొటోను ఇన్‌స్టా వేదికగా షేర్ చేశారు. "మా జీవితానికి సంబంధించిన అద్భుతమైన బహుమతి త్వరలో రానుంది" అని పేర్కొన్నారు. బేబీ ఎమోజీని జత చేశారు. దీనిపై పలువురు నెటిజన్లు స్పందిస్తూ స్టార్ కపుల్‌కు అభినందనలు తెలుపుతున్నారు.

2021లో విడుదలైన 'షేర్షా' సినిమా కోసం తొలిసారి స్క్రీన్ షేర్ చేసుకున్నారు సిద్ధార్థ్ - కియారా. ఆ సినిమా చిత్రీకరణ సమయంలోనే వీరిద్దరి మధ్య స్నేహం ఏర్పడింది. కొంతకాలానికే అది ప్రేమగా మారడంతో కుటుంబసభ్యుల సమక్షంలో 2023 ఫిబ్రవరి 7న పెళ్లి చేసుకున్నారు.



వివాహం తర్వాత కూడా వీరిద్దరూ సినిమాల్లో యాక్ట్ చేస్తున్నారు. కియారా అడ్వాణీ నటించిన 'గేమ్ ఛేంజర్' ఇటీవల విడుదలైంది.

# బాబీ దేవోల్ పాత్ర అలా క్రియేట్ చేయడానికి కారణమదే: సందీప్ రెడ్డి వంగా

'యానిమల్'తో బాక్సాఫీస్ వద్ద విజయాన్ని అందుకున్నారు దర్శకుడు సందీప్ రెడ్డి వంగా. యాక్షన్ డ్రామా ఫిల్మ్‌గా రూపొందిన ఈ సినిమా విడుదలైనప్పుడు ప్రతి నాయకుడి పాత్ర గురించే అందరూ మాట్లాడుకున్నారు. విలన్‌ను బధిరుడిగా చూపించడాన్ని సినీ ప్రముఖులు సైతం మెచ్చుకున్నారు. సినిమాలో ఎంతో కీలకమైన ఆ పాత్రను ఆవిధంగా చూపించడం వెనకున్న ఆంతర్యం గురించి తాజా ఇంటర్వ్యూలో సందీప్‌రెడ్డి వంగా స్పందించారు.

"యానిమల్'లో అబ్రార్ పాత్రలో కనిపించి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నారు బాబీ దేవోల్. స్క్రీన్‌పై కనిపించేది కొంత సమయమే అయినప్పటికీ తన ప్రదర్శనతో ఆయన అందరి దృష్టిని ఆకర్షించారు. ఇందులో ఆయన పాత్రను బధిరుడిగా ఎందుకు చూపించారంటూ చాలామంది నన్ను అడిగారు. నా ఉద్దేశం ఒక్కటే.. సాధారణంగా మన సినిమాల్లో విలన్ అంటేనే ఇలాగే ఉంటాడు అనే ముద్ర పడిపోయింది. హీరో, విలన్ తిట్టుకోవడం, సినిమా చివరి వరకూ వారిద్దరి మధ్య మాటల యుద్ధాలు ఉంటుంటాయి. ఈ క్రమంలోనే మా సినిమాలో ప్రతి నాయకుడి పాత్రను విభిన్నంగా చూపించాలనుకున్నా. అందుకే ఆ పాత్రను అలా సృష్టించా. ఆ ఆలోచన నాకెంతో కొత్తగా అనిపించింది" అని సందీప్ రెడ్డి వంగా తెలిపారు.


2023లో విడుదలైన ఈ సినిమా అంతటా విజయాన్ని అందుకుంది. ఈ



సినిమా తర్వాత బాబీదేవోల్‌కు బాలీవుడ్‌లోనే కాకుండా తెలుగులోనూ అవకాశాలు సొంతం చేసుకున్నారు. ఇందులో నటించడంపై బాబీదేవోల్ సైతం గతంలో స్పందించారు. ఈ సినిమాతో తన కెరీర్ తిరిగి మొదలైందని అన్నారు. తన పాత్రకు వచ్చిన స్పందనపై ఆనందం వ్యక్తంచేశారు. ప్రస్తుతం ఆయన చేతిలో 'జన నాయగన్', 'హరిహర వీరమల్లు', 'అల్ఫా' చిత్రాలు ఉన్నాయి.

# కన్నప్ప సినిమానే కాదు... జీవిత ప్రయాణం

"నాకు 'కన్నప్ప' ( ) కేవలం సినిమానే కాదు... నా జీవితంలో అతి ముఖ్యమైన ప్రయాణం. అచంచలమైన విశ్వాసం, త్యాగానికి సంబంధించిన ఈ కథతో నాకు ఆధ్యాత్మిక బంధం ఏర్పడింది. ఈ ప్రయాణంలో ఎంతోమంది దిగ్గజ నటులు మాతో కలవడం గర్వంగా ఉంది" అన్నారు విష్ణు మంచు ఆయన ప్రధాన పాత్రధారిగా తెరకెక్కిన చిత్రం 'కన్నప్ప'. ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. మోహన్‌బాబు నిర్మాత. ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్‌లాల్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఏప్రిల్ 25న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ముంబయిలో టీజర్ ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. కథానాయకుడు అక్షయ్‌కుమార్ మాట్లాడుతూ "చాలా శక్తిమంతమైన కథ ఇది. ఈ అవకాశం నా దగ్గరికి వచ్చినప్పుడు రెండుసార్లు తిరస్కరించాను. కానీ శివుడిగా నేను బాగుంటానని విష్ణు నాపై పెట్టుకున్న నమ్మకమే ఈ సినిమాని నేను ఒప్పుకునేలా చేసింది'' అన్నారు. విష్ణు మంచు మాట్లాడుతూ "భక్తి, దైవిక శక్తితో నిండిన ఈ కథ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులకు చేరుతుందని నమ్ముతున్నా. మార్చి 1న టీజర్‌ని విడుదల చేస్తున్నాం" అన్నారు.



# మరణించిన భర్తను తిరిగి తీసుకొచ్చేందుకు భార్య ప్రయత్నం

ముంబయిలో జరిగే వెంచ్ ఫిలిం ఫెస్టివల్‌కి ఓ ప్రత్యేకత ఉంది. భారతీయ తొలి హారర్ ఫిలిం ఫెస్టివల్‌గా ఇది గుర్తింపుని సొంతం చేసుకుంది. ఐదవ పర్యాయం చిత్రోత్సవాలు గురువారం మొదలయ్యాయి. గత నాలుగేళ్లలాగే ఈసారి కూడా హారర్, సైన్స్, ఫిక్షన్, ఫాంటసీ చిత్రాల్ని ప్రదర్శిస్తున్నారు. శ్రుతిహాసన్ నటించిన 'ది ఐ' ప్రదర్శనతో మొదలైన ఈ చిత్రోత్సవాలు, మార్చి 2 వరకూ జరుగుతాయి. డాఫ్నే ష్మోన్ దర్శకత్వం వహించిన చిత్రమిది. శ్రుతిహాసన్ , మార్క్ రౌలీ జోడీగా నటించారు. గ్రీస్, ఏథెన్స్ తదితర లొకేషన్లలో చిత్రీకరణ చేసుకున్న ఈ సినిమా ఇప్పటికే లండన్ ఇండిపెండెంట్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో, గ్రీక్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శితమైంది. వెంచ్ చిత్రోత్సవాలతో ఈ సినిమా అంతర్జాతీయ ప్రేక్షకుల దృష్టిని మరింతగా ఆకర్షిస్తుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. దయానా అనే యువతి తన భర్త కోసం చేసే ప్రయాణమే ఈ చిత్రం.


**STATEMENT OF OWNERSHIP AND OTHER PARTICULARS PERTAINING TO**

**BHARATHASAKTI**

**(FORM IV RULE 8)**

**UNDER THE PRESS AND REGISTATION OF BOOKS ACT, 1867 STATEMENT ABOUT OWNERSHIP AND OTHER PARTICULARS ABOUT NEWSPAPER BHARATHASAKTI**

1. Place of publication : **HYDERABAD**
2. Periodicity of its publication : Daily
3. RNI Registration No. : APTEL/2006/17880
4. Printer's Name : Kesaram Penta Reddy
   Nationality : Indian
   (a) Whether a citizen of India? : Yes
   (b) If a foreigner, the country of origin Address : Plot No.43, Flat No.210 Raja Rajeswari APTS, HUDA Complex, Saroornagar, Ranga Reddy (dist),Hyd-35, Telangana.
5. Publisher's Name : Kesaram Penta Reddy
   Nationality : Indian
   (a) Whether a citizen of India? : Yes
   (b) If a foreigner, the country :
   of origin Address : Plot No.43, Flat No.210 Raja Rajeswari APTS, HUDA Complex, Saroornagar, Ranga Reddy (dist),Hyd-35, Telangana.
6. Editor's Name : Kesaram Penta Reddy
   Nationality : Indian
   (a) Whether a citizen of India? : Yes
   (b) If a foreigner, the country :
   of origin Address : Plot No.43, Flat No.210 Raja Rajeswari APTS, HUDA Complex, Saroornagar, Ranga Reddy (dist),Hyd-35, Telangana.
7. Name and addresses of individuals who Own the newspaper and partner or Shareholdrs holding more than one Percent of the total capital. : Sri Muktheswara Publications., D.No.10-1-70/A, Lingojiguda, Opp. H.P.Gas Agency Karimanghat, Saroornagar, Ranga Reddy (dist) Hyd-35, Telangana .

I Kesaram Penta Reddy, hereby declare that particulars given a bove are true to the best of my knowledge and belief.

**Date:28.02.2025**
**Place: Hyderabad**

**Sd/-**
**Kesaram Penta Reddy**
**Publisher**


**Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy**